ninadam.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, మార్చి 17, 2026 | సంపుటి - 22 | సంచిక 169 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్

- ఆస్కార్‌లు పండించిన మూవీ
- ఏకంగా ఆరు ఆస్కార్‌లు ప్రదానం

కథలో బలం, పాత్రల మధ్య సంఘర్షణ ఉండాలే గానీ.. బాక్సాఫీసు లెక్కలతో పని లేకున్నా పురస్కారాల పంట పండుతుందని వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ సినిమా నిరూపించింది. సినీ రంగం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీ అవార్డుల్లో ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా ఆరు 'ఆస్కార్ లు అందుకుంది.

ఆస్కార్ ఉత్తమ నటుడు.. మైఖేల్ బి జోర్డాన్ (సిన్నర్స్ మూవీ)

12 ఐపేరాలు

సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే

అన్ని సమస్యలపై అవగాహనతో సిద్ధం కావాలి

ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలతో సిద్ధంగా ఉండాలి

- సిఎల్పీ సమావేశానికి కొందురు డుమ్మాపై సీరియస్
- గవర్నర్ ప్రసంగం మనకు రోడ్ మ్యాప్ లాంటిది
- కెసిఆర్ హయాంలో విపక్షానికి మాట్లాడే సమయం ఇవ్వలేదు
- సిఎల్పి సమావేశంలో సిఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

2

శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

6

- లాంఛనంగా ప్రారంభించిన గవర్నర్ శుక్లా
- పుష్పాంజలి ఘటించిన గవర్నర్, సిఎం, మంత్రులు

హైదరాబాద్, నినాదం: శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన మండలి భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

మార్చి 31 వరకు అసెంబ్లీ

20న సభల బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు

బిఎసి సమావేశంలో నిర్ణయం

2

ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

ఆమేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన

2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు

3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది

- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి
- గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల పెట్టుబడులు
- హిల్డ్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు
- రాష్ట్రంలోని ఏదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- మూసీనది ప్రక్షాళనకు పథకాల రచన చేపట్టాం
- ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరిక
- తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన గవర్నర్ శుక్లా

ప్రతిపౌరుడు అభిఅభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు.

హైదరాబాద్,మార్చి16(నినాదం): తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయ సభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని అన్నారు.

▸▸తరువాయి2లో..

నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

- కరోనా కష్టాలపై రాసిన అనిమేషకు గాను అవార్డు ప్రకటన
- సిధారెడ్డికి అవార్డుపై సాహితీవేత్తలు, ప్రముఖుల హర్షం

6

హైదరాబాద్, నినాదం: తెలంగాణ కవి, రచయిత నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడవి అవార్డు 2025 లభించింది. ఆయన కవితా సంపుటి 'అనిమేష' లో కరోనా కాలంలో ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాలను, మానవ సంబంధాల విచ్ఛిన్నతలను హృద్యంగా చిత్రీకరించారు. తెలంగాణ సాహిత్య అకాడవి తొలి ఛైర్మన్‌గా, మంజీరా రచయితల సంఘం ద్వారా తెలుగు సాహిత్యానికి కొత్త ఊపునిచ్చి, తెలంగాణ ఉద్యమానికి తన కవిత్వం ద్వారా గొప్ప సహకారానిచ్చిన ఆయన తెలంగాణ సాహిత్యానికి గర్వకారణం.

ప్రాణాలు తీసిన చేపల వేట

మూసీలో మునిగి ముగ్గురు యువకులు మృతి

హైదరాబాద్, నినాదం: చేపల వేటకు వెళ్లి.. ముగ్గురు యువకులు మృతి చెందిన సంఘటన గండిపేట జలాశయం దిగువున ఉన్న మూసి నది పరివాహక ప్రాంతంలో చోటు చేసుకుంది. పోలీసులు, రెస్క్యూ టీం నదిలో గాలించి వారి మృతదేహాలను సోమవారం ఉదయం ఒడ్డుకు తీసుకువచ్చారు.

2

సిద్దిపేట జిల్లాలో వడగళ్ల వాన

పలు గ్రామాల్లో పంటలకు తీవ్ర నష్టం

నాలుగు రోజులు తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో సోమవారం వడగళ్ల వర్షం కురిసింది. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని పలు గ్రామాలను వడగళ్ల వాన వణికించింది. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది.

2 ఐపేరాలు

గవర్నర్ ప్రసంగం డొల్ల.. చిత్తు కాగితంతో సమానం

- కొత్త గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించిన కాంగ్రెస్
- ఆరు గ్యారెంటీల ప్రస్తావన లేకుండా చేశారు
- మహిళలకు ఇస్తామన్న 2500 హామీ ఏమయ్యింది
- గవర్నర్ ప్రసంగంపై బిఆర్ఎస్ నేతల విమర్శలు

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో తొలిరోజు నూతన గవర్నర్ ప్రసంగం లో అబద్ధాలు పలికించారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు.

క్యూర్ పరిధిలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు

అర్హులకే ఇళ్లు, అక్రమార్కులకు చెక్

- నివాసంలో లేని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు నోటీసులు
- ఏప్రిల్ 30వరకు గడువు • అనర్హుల స్థానంలో అర్హులకు కేటాయిస్తాం
- క్యూర్ పరిధిలో హౌసింగ్‌పై మంత్రులు శ్రీధర్‌బాబు, అజారుద్దీన్, పొన్నంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్,రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

హైదరాబాద్,మార్చి16(నినాదం): హైదరాబాద్‌లో నివసించే పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా స్థలాలను గుర్తించాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని దీనికి తగ్గట్టుగా అధికారులు పని చేయాలని ఆదేశించా రు. సోమవారం తన కార్యాలయంలో సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి క్యూర్ ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూం ఇళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

డబుల్ బెడ్ రూం ఇళ్లు పొంది వాటిలో నివసించకుండా అద్దెకు ఇస్తున్నవారికి, ఏళ్ల తరబడి తాళాలు వేసి ఖాళీగా ఉంచుతున్న వారికి నోటీసులు జారీ చేయాలని, నోటీసులకు స్పందించని వారి ఇళ్లను రద్దు చేసి అర్హులైన పేదలకు కేటాయించాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు.

2

ప్రజలకిచ్చిన హామీలపై స్పష్టత ఏదీ

ఉద్యోగుల బకాయిలపై ప్రస్తావన లేదే

గవర్నర్ ప్రసంగంపై బిజెపి పెదవి విరుపు

2

నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం..హత్య

హైదరాబాద్ నార్సింగ్‌లో దారుణం

హైదరాబాద్ నగరంలోని నార్సింగిలో దారుణం చోటుచేసుకుంది. ఓ కామాంధుడు.. ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేశాడు. చాక్లెట్ ఇప్పిస్తానంటూ బాలికను నమ్మించి అత్యాచారం చేసి ప్రాణాలు తీశాడు. సీసీటీవీ ఫుటేజ్‌లో బాలికను కామాంధుడు తీసుకెళ్తున్న చిత్రాలను గుర్తించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

రాజేంద్రనగర్,(నినాదం):

2

హర్మూజ్ రక్షణపై చైనా మెలిక

- సైనిక చర్య నిలిపివేస్తే కలసి వస్తాం
- అమెరికాకు స్పష్టం చేసిన డ్రాగన్ దేశం
- హర్మూజ్ జలసంధి వద్దకు యుద్ధనౌకలు
- ట్రంప్ అభ్యర్థనను తిరస్కరించిన ఆస్ట్రేలియా
- సంయమనం పాటించాలన్న జపాన్
- గల్ఫ్ యుద్ధం వేళ చైనా దూకుడు
- తైవాన్ దిశగా యుద్ధనౌకలు, విమానాల మొహరింపు
- ఇరాన్ డ్రోన్ దాడులు తీవ్రం
- దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో దాడి
- ఇంధన ట్యాంకర్ వద్ద చెలరేగిన మంటలు

ముంద్రా పోర్టుకు చేరుకున్న శివాలిక్

- ఖతార్ నుంచి గ్యాస్‌తో వచ్చిన నౌక
- భారత్‌కు దక్కనున్న భారీ ఊరట

ముంద్రా,ఫిబ్రవరి 16(నినాదం): మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ భారత్‌కు ఊరటనిచ్చే వార్త అందింది. ఖతార్ నుండి లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్‌తో బయలుదేరిన భారీ ట్యాంకర్ 'శివాలిక', సురక్షితంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు చేరుకుంది. హోర్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు పతాక స్థాయిలో ఉన్న సమయంలో ఈ నౌక రాక ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరాన్, అమెరికా మధ్య ఘర్షణల కారణంగా

2

నిందితుడిని తీసుకెళ్తున్న పోలీసులు

నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం, గొంతుకోసి హత్య

రాజేంద్రనగర్, మార్చి 16 (నినాదం):

నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని లేబర్ క్యాంపులో నివసించే ఒక వలస కూలీ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆడుకుంటూ కనిపించకుండా పోయిన నాలుగేళ్ల చిన్నారిని ఓ కామాంధుడు పొట్టనబెట్టుకున్నాడు. బాలికపై లైంగిక దాడికి పాల్పడటమే కాకుండా, అత్యంత క్రూరంగా గొంతుకోసి హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. నార్సింగి పరిధిలోని వివిధ నిర్మాణ రంగ పనుల కోసం ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కార్మికులు ఇక్కడి లేబర్ క్యాంపుల్లో నివసిస్తున్నారు. తమ పిల్లలను క్యాంపుల్లో వదిలి తల్లిదండ్రులు పనులకు వెళ్తుంటారు. ఈ క్రమంలోనే మార్చి 15వ తేదీన ఒక కూలీ కుటుంబానికి చెందిన నాలుగేళ్ల బాలిక కనిపించకుండా పోయింది. కంగారుపడిన తండ్రి అదే రోజు రాత్రి 12:30 గంటల సమయంలో నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

సిసిటివి ఆధారాలతో నిందితుడి గుర్తింపు:

దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఘటనా స్థలంలోని ఆధారాలు, సీసీటీవీ విజువల్స్ పరిశీలించి నిందితుడిని గుర్తించారు. నిందితుడు పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, మాల్దా జిల్లాకు చెందిన విశ్వాస్ హోరా (20) గా గుర్తించారు. ఇతను ఉప్పలగూడలోని వెస్ట్రన్ కన్స్ట్రక్షన్ లేబర్ కాలనీలో నివాసం ఉంటూ పనులు చేసుకుంటున్నాడు.పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, ఒళ్ళు గగుర్పొడిచే నిజాలు బయట పడ్డాయి. ఒంటరిగా ఉన్న బాలికను అపహరించి, నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఆమెపై లైంగిక దాడికి పాల్పడినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. తన నేరం బయటపడుతుందనే భయంతో బాలిక మెడను గొంతుకోసి చంపేసినట్లు విచారణలో వెల్లడించాడు. నిందితుడు చూపిన సమాచారం మేరకు సమీపంలోని పొదల మధ్య పడి ఉన్న బాలిక మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు నిందితుడిపై హత్య, అత్యాచారంతో పాటు పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసామని తెలియజేశారు.

ప్రాణాలు తీసిన చేపల వేట

హైదరాబాద్, నినాదం:

చేపల వేటకు వెళ్లి.. ముగ్గురు యువకులు మృతి చెందిన సంఘటన గండిపేట జలాశయం దిగువున ఉన్న మూసి నది పరివాహక ప్రాంతంలో చోటు చేసుకుంది. పోలీసులు, రెస్క్యూ టీం నదిలో గాలించి వారి మృతదేహాలను సోమవారం ఉదయం ఒడ్డుకు తీసుకువచ్చారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని ఇబ్రహీం బాగ్‌కు చెందిన కార్తీక్ (25), గోవర్ధన్ (23), వెంకటేష్ (25)లు ఆదివారం మూసి నది పరివాహక ప్రాంతంలో చేపల వేటకు వెళ్లారు. లోతు ఎక్కువగా ఉండడంతో.. వారు నదిలో మునిగిపోయారు. ఈ విషయాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అలాగే రెస్క్యూ టీమ్‌ను సైతం అక్కడికి రప్పించారు. సాయంత్రం నుంచి వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం వారి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ముగ్గురు ఒకే కాలనీ వాసులు కావడంతోపాటు స్నేహితులని మృతుల బంధువులు తెలిపారు.

గవర్నర్ ప్రసంగం డొల్ల.. చిత్తు కాగితంతో సమానం

హైదరాబాద్, నినాదం:

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో తొలిరోజు నూతన గవర్నర్ ప్రసంగం లో అబద్దాలు పలికించారని మాజీ మంత్రి, బిఆరఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం మొత్తం డొల్ల అని, చిత్తు కాగితంతో సమానమని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన గవర్నర్ తో ఈ ప్రభుత్వం పచ్చి అబద్దాలు చెప్పించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన స్కీంల గురించి గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని,ఉన్నదల్లా కాంగ్రెస్ స్కాముల గురించే ఉందని అన్నారు. గవర్నర్ ప్రసంగంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, 6 గ్యారంటీలు, 420 హామీల పై గవర్నర్ ప్రసంగంలో లేదని పేర్కొన్నారు.మహిళలకు ఇస్తామని చెప్పిన రూ. 2,500 గురించి ప్రస్తావనే తేలేదని ,రెండేళ్ల నుంచి మహిళలను మోసం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు వ□ద్ధులు , వితంతువులు , వికలాంగుల గురించి ప్రస్తావనే తేలేదని పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన రైతు బంధు కూడా సక్కగా రావడం లేదని రైతులు నిలదీస్తు న్నారని వివరించారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి మేము ఇచ్చామని చెప్పుకుంటున్నారు. 12 వేల ఉద్యోగాలు ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని గవర్నర్ తో అబద్ధం చెప్పించారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు అయ్యేంత వరకు పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలని బీఆరఎస్ ఎమ్మెల్యే సంజయ్ డిమాండ్ చేశారు.

ప్రజలకిచ్చిన హామీలపై స్పష్టత ఏదీ

హైదరాబాద్ : గవర్నర్ ప్రసంగంలో ప్రజలకు ఇచ్చిన హావి ల గురించి ఎలాంటి ప్రస్తావన లేదని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రైతుల ఇబ్బందులు, ఉద్యోగాల భర్తీ గురించి లేదని, ఉద్యోగుల సమస్యలపై ప్రస్తావించలేదని తెలిపారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీ వి డియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ... విశ్రాంత ఉద్యోగులు గోస పడుతున్నారని... ఎన్నేళ్లు అయినా వారికి బెనిఫిట్స్ అందడం లేదని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన చట్టాలు ఉన్నప్పటికీ వారికి అందాల్సిన సౌకర్యాలు అందడం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. బీసీలను పూర్తిగా మోసం చేస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. సబ్ ప్లాన్ ముచ్చటే లేదన్నారు. ప్రభుత్వ అప్పులపై స్పష్టత లేదని తెలిపారు. గవర్నర్‌తో ప్రభుత్వం ఏదైనా మాట్లాడించేటప్పుడు ఆలోచించాలని.. అన్నీ అవాస్తవాలు, గందరగోళమైన మాటలు మాట్లాడించారని బీజేపీ ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రభుత్వం విస్మరించినంత మాత్రాన తాము విడిచి పెట్టమని... తెలంగాణ ప్రజల గొంతుకగా బీజేపీ నిలబడి పనిచేస్తుందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు.

సిద్దిపేట జిల్లాలో వడగళ్ల వాన

హైదరాబాద్, నినాదం:

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో సోమవారం వడగళ్ల వర్షం కురిసింది. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని పలు గ్రామాలను వడగళ్ల వాన వణికించింది. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసింది. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేసిన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో వడగళ్ల వర్షం కురిసింది. పట్టణంతో పాటు డివిజన్ వ్యాప్తంగా జరాసంఘం, కోహిర్, న్యాల్కల్, రాయికోడ్ మండలాల్లో వర్షపు జల్లులు పడ్డాయి. ఇదిలావుంటే తెలుగు రాష్ట□లకు భారత వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. మహారాష్ట్ర నుంచి కర్ణాటక వి□దుగా తమిళనాడు వరకు ద్రోణి కొనసాగుతుందని వివరించింది. అందువల్ల భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. సోమవారం నుంచి వచ్చే నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణలో ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్, హైదరాబాద్, నల్గొండ, నిజామాబాద్ జిల్లాల్లో సోమ, మంగళ, బుధవారాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఈ క్రమంలోనే సోమవారం కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ మండలం హంగర్గ గ్రామంలో వడగండ్ల వాన కురవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. మరోవైపు హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. రాత్రి సమయంలో నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇదిలా ఉంటే.. ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రెండు రోజుల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది.

ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించామని, హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివ□ద్ధి చేపడతామని ఆయన చెప్పారు. మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ఆరటబిలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆరఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయబోతున్నా మని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆరఆర్ అవతలకు తరలించాలని నిర్ణయించామని గవర్నర్ తెలిపారు. ఆరఆరఆర్ చుట్టూ ఎమఎసఎమఈ పార్క్‌లు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆరఆరఆర్, ఓఆరఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నా యని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోందని గవర్నర్ వెల్లడించారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరాయన్నారు. వ్యవసాయరంగ అభివ□ద్ధికి రేర్ నమూనా రూపొందించామని తెలిపారు. ప్రజాపాలన`ప్రగతి ప్రణాళిక అమలుకు 99 రోజుల కార్యాచరణ రూపొందించి నట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 64,697 పిటిషన్లలో 47,670 పరిష్కరించామని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతి పౌరుడు అభివ□ద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందనిశుక్లా అన్నారు. ప్రతి వర్గానికీ అభివ□ద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనీ చెప్పారు. శ్రమించేతత్వం గల తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు. ప్రజా కేంద్రీక□త పాలన ప్రభుత్వ విధానం. విజన్`2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మ్యాప్ రూపొందించాం. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలకు చేరింది. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివ□ద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. పట్టణాభివ□ద్ధికి క్యూర్ మోడల్ అనుసరిస్తున్నాం. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుతుందని అంచనా. జీహెచఎంసీని ఇటీవలే 3 కార్పొరేషన్లుగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించాం. హైడ్రా ద్వారా రూ.60వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం.23వ బయో ఆసియా సదస్సు ద్వారా రూ.1700 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. జీసీసీలలో 20 శాతం ఆతిథ్యం ఇస్తూ హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్‌గా మారింది. ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ కొనసాగుతోంది. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39లక్షల ఉద్యోగాలు కల్పిస్తోందని అన్నారు. గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేశాం. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ ప్రత్యేక బ□ందం ద్వారా డ్రగ్స్‌సమస్యను నిర్మూలించేందుకు క□షి చేస్తున్నాం. టీజీపీఎస్సీ, ఇతర నియామక బోర్డులను సంస్కరించాం. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశాం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం‘ అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. తొలుత గవర్నర్ అసెంబ్లీకి చేరుకోగానే సిఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లు స్వాగతం పలికారు. అయితే శాసన సభలో బీఆరఎస్ సభ్యులు నిరసనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హావి□, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభలో నిలబడి బీఆరఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు . బీఆరఎస్ సభ్యుల ఆందోళన మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే

హైదరాబాద్, : శాసనసభ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని, వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం ఇచ్చేందుకు పూర్తి సమాచారం దగ్గర ఉంచుకోవాలన్నారు. ఏదో ఒక సాకుతో సభ్యులు సభకు గైర్హాజరు కావొద్దన్నారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై సీఎం సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని ప్రశ్నించారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు. ప్రజా ప్రభుత్వంలో మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రాధాన్యం, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన ప్రసంగంలో వివరించారని తెలిపారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని అన్నారు. ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే విషయంపై ద□ష్టి సారించాలని సూచించారు. సభలో మాట్లాడే అంశాలపై ప్రభుత్వ విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వ□థా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ హయాంలో.. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడటానికి తమకు సమయం ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని ఆగ్రహించారు. సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు తనను సభకు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని హుకుం జారీ చేశారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని మార్గనిర్దేశర చేశారు. సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఇది మన ప్రభుత్వం.. ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్‌నే వచ్చే ఎన్నికలకు అజెండా అవుతుందని అన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన`ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట□ల్లో పర్యటించి పలు సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదని.. అది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తోందని అన్నారు. వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు.

మార్చి 31 వరకు తెలంగాణ అసెంబ్లీ

20న సభల బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు

బిఎసి సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం ఉదయం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను మంగళవారం వాయిదా వేశారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించారు. మార్చి 17, 18న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. ఈనెల 20న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెను ప్రవేశపెట్టనుంది. ఆపై 23 నుంచి 26 వరకు బడ్జెట్‌పై చర్చలు జరపనున్నారు. మార్చి 31న ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరగనుంది. అలాగే ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి అసెంబ్లీకి సెలవులు ప్రకటించనున్నారు. బీఏసీ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆరఎస్ నుంచి హరీశ్ రావు, కేపీ వివేక్ హాజరవగా.. బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివ రావు సమావేశంలో పాల్గొన్నారు.

క్యూర్ పరిధిలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు, అలాగే డబుల్ బెడ్ రూం ఇళ్లకు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉండాలని ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు తలొగ్గవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, ఎంతమంది స్పందించారు అక్కడ నివాసం ఉండకపోవడానికి వారు చెప్పిన కారణాలపై ఆరా తీశారు. 2 బిహెచ్‌కే, జెఎన్ ఆర్.ఎమ్ తదితర పథకాల్లో ఇళ్లు పొంది నివాసం ఉండని ఇళ్లను మే 1వ తేదీ నుంచి పరిశీలించాలని అటువంటి వారికి నోటీసులు ఇచ్చి, స్పందించని పక్షంలో కేటాయింపులను రద్దు చేయాలని స్పష్టం చేశారు. నోటీసులపై స్పందించిన లబ్ధిదారుల నుంచి బాండు పేపరుపై తాము ఇక్కడే నివాసం ఉంటామని లేదంటే రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి అప్పగిస్తూ వారి నుంచి హామీ పొందాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు ఆమోదం తెలిపేలా అండర్ టేకింగ్ తీసుకోవాలని సూచించారు. నాలుగు జిల్లాల పరిధిలోగల కాలనీల్లో ముఖ్యంగా విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజ్ వంటి కనీస వసతులను తప్పని సరిగా కల్పించాలని, ఈ విషయంలో జిహెచ్ ఎంసీ సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 22వేల ఇళ్లకు విద్యుత్ మీటర్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం టవర్లు మొత్తం పూర్తయ్యేవరకూ ఆగకుండా పూర్తయిన వాటిని ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు కేటాయించాలన్నారు. అదేవిధంగా వివిధ కాలనీల్లో ఉన్న వాణిజ్య సముదాయాలను అ ప్రాతిపదకన గాకుండా వేలం పద్ధతిలో వాటిని విక్రయించాలని ఆ విధంగా వచ్చిన డబ్బును అక్కడి సొసైటీ, ప్రభుత్వం పేరిట జాయింట్ అకౌంట్ పేరిట వేయాలన్నారు. అంతేగాక ప్రజా ప్రయోజన కార్యాలయాల కోసం కూడా కొన్నింటిని కేటాయించాలని తెలిపారు. ఈ విషయంలో సహకార శాఖ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో గ్రుహ నిర్మాణ శాఖ కార్యదర్శి, ఎండీ, వీపీ గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముంద్రా పోర్టుకు చేరుకున్న శివాలిక్

ప్రపంచ ఇంధన రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి మూసివేత ముప్పు పొంచి ఉంది. ఇరాన్ ఈ మార్గాన్ని అడ్డుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో, గల్ఫ్ దేశాల నుండి భారత్‌కు చమురు, గ్యాస్ సరఫరా నిలిచిపోతుందేమోనన్న ఆందోళన నెలకొంది. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో 'శివాలిక' నౌక సురక్షితంగా ప్రయాణించి లక్ష్యాన్ని చేరుకోవడం భారత ఇంధన భద్రతకు సానుకూల సంకేతంగా నిపుణులు భావిస్తున్నారు. శివాలిక్ ఎల్‌పిజి ట్యాంకర్ ఖతార్‌లోని రాస్ లఫ్ఫాన్ నుండి వేల టన్నుల ఎల్‌పీజీని మోసుకొచ్చింది. ఉద్రిక్తతల ద□ష్ట్యా భారత నావికాదళం గల్ఫ్ ప్రాంతంలో నిఘాను పెంచిన సంగతి తెలిసిందే. భారతీయ నౌకల ప్రయాణాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ భద్రతా పరమైన భరోసా కల్పిస్తోంది. గుజరాత్‌లోని అదానీ ముంద్రా పోర్టులో ఈ గ్యాస్ అన్`లోడింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఇది దేశీయ గ్యాస్ అవసరాలకు ఎంతో కీలకం.

హర్మ్యూజ్ రక్షణపై చైనా మెలిక

వాషింగ్టన్,మార్చి16(నినాదం):

హోర్ముజ్ జలసంధిని రక్షించుకునేందుకు, ఇంధన రవాణాను క్రమబద్ధీకరించేందుకు ముందుకు రావాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన పిలుపునకు చైనా స్పందించింది. హోర్ముజ్ రక్షణ కోసం ముందుకు వస్తామని, అయితే ముందుగా పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని చైనా షరతు పెట్టింది. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ ఓ ప్రకటన విడుదల చేశారు. పశ్చిమాసియాలో ఘర్షణల వల్ల అంతర్జాతీయ ఇంధన ప్రవాహం, ప్రాంతీయ శాంతి, స్థిరత్వం దెబ్బతింటున్నాయని లిన్ జియాన్ అన్నారు. ఉద్రిక్తతలు పెరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అమెరికాకు ఆయన సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ఘర్షణలు ఆగితేనే ప్రాంతీయ స్థిరత్వం సాధ్యమవుతుందని అన్నారు. అందుకోసం అన్ని దేశాలు కలిసి ముందుకు రావాలని సూచించారు. మార్చి నెల చివర్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించాల్సి ఉంది. ప్రస్తుతం ట్రంప్ బీజింగ్ పర్యటన గురించి అమెరికాతో చర్చలు జరుగుతున్నాయని లిన్ జియాన్ అన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు మెరుగుపరుచుకోవడంలో ట్రంప్ పర్యటన కీలకం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చైనా పర్యటన గురించి ట్రంప్ తాజాగా మాట్లాడుతూ.. హోర్ముజ్ జలసంధి రక్షణ విషయంలో చైనా సమాధానాన్ని బట్టి తన పర్యటన షెడ్యూల్ ప్రకారం ఉంటుందా.. వాయిదా పడుతుందా అనే విషయంలో నిర్ణయం తీసుకుంటానన్నారు.

హర్మ్యూజ్ జలసంధి వద్దకు యుద్ధనౌకలు

న్యూఢిల్లీ, :

హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన అభ్యర్థనను మిత్ర దేశాలు తిరస్కరించాయి. ప్రస్తుతానికి తమకు ఆ ఆలోచన లేదని తేల్చి చెప్పాయి. ట్రంప్ అభ్యర్థనను ఆస్ట్రేలియా తోసి పుచ్చింది. తాము యుద్ధ నౌకలను పంపబోమని స్పష్టం చేసింది. 'ఆ జలసంధి ఎంత కీలకమో మాకు తెలుసు. కానీ అక్కడకు మేము యుద్ధ నౌకలను పంపబోము. అసలు యుద్ధ నౌకల కోసం మమ్మల్ని ఎవరూ సంప్రదించలేదు. మేము ఈ విషయంలో జోక్యం చేసుకోలేదు' అని ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ చెప్పారు. ట్రంప్ అభ్యర్థనపై జపాన్ ఆచితూచి స్పందించింది. ఈ విషయంలో సంయమనం అవసరమని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో తాము మారిటైమ్ చర్యల గురించి ఆలోచించట్లేదని పేర్కొంది. ఇతర ప్రత్యామ్నాయాలపై ద□ష్టి సారించినట్టు తెలిపింది. అమెరికాతో మరిన్ని చర్చల తరువాత ఈ విషయంలో ఒక నిర్ణయానికి వస్తామని దక్షిణ కొరియా పేర్కొంది. సమగ్ర సవి□క్ష తరువాత ఈ విషయంలో ముందడుగు వేస్తామని వెల్లడించింది. బ్రిటన్ కూడా ఈ విషయమై ఆచితూచి స్పందించింది. యుద్ధ నౌకలను పంపించే విషయంలో ట్రంప్‌తో చర్చిస్తున్నామని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ పేర్కొన్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీతో కూడా చర్చించినట్లు తెలిపారు. సోమవారం జరగనున్న సమావేశంలో మరోసారి ఈ విషయమై చర్చిస్తామని అన్నారు.హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపించాలని పలు దేశాలను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం అభ్యర్థించిన విషయం తెలిసిందే. తమ పరిధిలోని ప్రాంతాన్ని ఆయా దేశాలు రక్షించుకోవాలని అన్నారు. ఇంధన అవసరాల కోసం హోర్ముజ్ జలసంధిపై అమెరికా అంతగా ఆధారపడలేదని అన్నారు. ఇతర దేశాలకే ఆ అవసరం ఎక్కువని కామెంట్ చేశారు. ఈ సందర్భంగా చైనా గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. చైనా దిగుమతుల్లో అధిక శాతం హోర్ముజ్ వి దుగానే వెళుతున్నాయని అన్నారు. అయితే, హోర్ముజ్ జలసంధిని తెరిపించే ప్రయత్నాల్లో చైనా భాగం అవుతుందా? లేదా? అనే విషయంపై ఆయన స్పందించేందుకు నిరాకరించారు.

గల్ఫ్ యుద్ధం వేళ చైనా దూకుడు

తైపీ :

గల్ఫ్ యుద్ధంతో అంతా అటువైపు ద□ష్టి పెట్టగా చైనా మరోమారు తైవాన్‌పై ద□ష్టి సారించింది. గత రెండు వారాలుగా కొంత నిశ్శబ్దంగా ఉన్న చైనా సైన్యం.. మళ్ళీ తైవాన్ సరిహద్దుల్లో తన ప్రాబల్యాన్ని చాటుకోవడం మొదలుపెట్టింది. తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, గత 24 గంటల్లో భారీ సంఖ్యలో , నౌకలు చైనా యుద్ధ విమానాలు తైవాన్ గగనతలంలోకి ప్రవేశించాయి. కాగా, ఫిబ్రవరి 27 నుండి మార్చి 13 వరకు తైవాన్ సరిహద్దుల్లోకి చైనా యుద్ధ విమానాల రాక గణనీయంగా తగ్గింది. సాధారణంగా ప్రతిరోజూ పదుల సంఖ్యలో విమానాలను పంపే చైనా, ఈ 16 రోజుల కాలంలో కేవలం 7 విమానాలను మాత్రమే పంపింది. అయితే, ఈ ఆకస్మిక విరామానికి కారణమేంటో రక్షణ నిపుణులకు సైతం అంతుచిక్కలేదు. కానీ, ఆదివారంనుండి చైనా మళ్ళీ తన దూకుడును పెంచింది. తైవాన్ చుట్టూ సుమారు 26 చైనా సైనిక విమానాలను గుర్తించారు. వీటిలో 16 విమానాలు తైవాన్ నైరుతి ఎయిర్ డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్‌లోకి ప్రవేశించాయి. విమానాలతో పాటు 7 చైనా యుద్ధ నౌకలు కూడా తైవాన్ సముద్ర తీరానికి సవి□-పంలో చక్కర్లు కొడుతున్నాయి. ఫిబ్రవరి 25న 30 విమానాలు వచ్చిన తర్వాత, మళ్ళీ ఈ స్థాయిలో విమానాలు రావడం ఇదే తొలిసారి. ఇలాఉండగా, మార్చి 31న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించనున్నారు. ఇక, చైనా విమానాలు లేని సమయంలో కూడా వారి యుద్ధ నౌకలు సముద్రంలోనే ఉన్నాయని తైవాన్ రక్షణ మంత్రి వెల్లింగ్టన్ కూ స్పష్టం చేశారు. చైనా నుండి ముప్పు ఏమాత్రం తగ్గలేదని.. తాము నిరంతరం అప్రమత్తంగానే ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

ఇరాన్ డ్రోన్ దాడులు తీవ్రం

టెహ్రాన్ :

ఇరాన్ తో ఇజ్రాయెల్, అమెరికా యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్, అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్.. డ్రోన్ దాడులను తీవ్రతరం చేసింది. తన పొరుగుదేశాల్లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. సోమవారం తెల్లవారుజామున దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం సవి పంలో డ్రోన్ దాడులు చేసింది. ఈ సందర్భంగా ఒక డ్రోన్ ఇంధన ట్యాంక్‌ను ఢీకొట్టడంతో భారీగా మంటలు చెలరేగాయి. దాంతో విమానాశ్రయంలోని అన్ని విమానాలను తాత్కాలికంగా నిలిపివేశారు. విమానాశ్రయాన్ని మూసివేసినట్లు దుబాయ్ సివిల్ ఏవియేషన్ అథారిటీ అధికారులు ప్రకటించారు. ప్రయాణికులు, ఎయిర్‌పోర్టు సిబ్బందికి సేఫ్టీ నోటీస్ జారీచేశారు. విమానాల స్టేటస్ తెలుసుకునేందుకు విమానయాన సంస్థలను సంప్రదించాలని ప్రయాణికులకు సూచనచేశారు. అంతేగాక పలు విమానాలను అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించినట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపారు. ఇంధన ట్యాంక్‌కు అంటుకున్న మంటలను ఆర్పేందుకు దుబాయ్ సివిల్ డిఫెన్స్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. సమీ పంలోని ప్రజలు ఇళ్లల్లోనే ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇంధన ట్యాంక్‌పై దాడి నేపథ్యంలో ఈ ప్రాంతంలోని కీలకమైన ఇతర మౌలిక సదుపాయాల వద్ద భద్రత పెంచినట్లు అధికారులు పేర్కొన్నారు.

LOSS OF PASSPORT

I, Mr. Anush Karreddula, S/o Chandra Karreddula, hereby inform that my Indian Passport bearing Passport No: N0192553, Date of Birth: 20/01/1985, Date of Issue: 11/06/2015, Place of Issue: Chennai, has been lost/ misplaced.If anyone finds the above passport, please inform or return to the below address. Permanent Address: C.11/156, 2nd Floor, Kendrayam Har Poonamallee Road, Avadi Paruthipattu, Chennai Sub Urban, PIN: 600071, Tamil Nadu.Postal Address:Anush K., C/o Chandra K., H.No:6-6/347, Silent Avenue, Road No.2, Dammaiguda, Medchal–Malkajgiri District, Telangana – 500083.

MOBILE:7013726135

రావుల శేషగిరికి ఘనంగా అభినందన సభ

హ్యాట్రిక్ కార్పోరేటర్‌కు పలువురు ప్రశంసల వర్షం

కుత్బుల్లాపూర్, మార్చి 16 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ డివిజన్ న్యూ లాల్ బహదూర్ నగర్ నివాసి హ్యాట్రిక్ కార్పొరేటర్ రావుల శేషగిరి కి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కో- కన్వీనర్ గా తెలంగాణ రాష్ట్ర బిజెపి శాఖ నియమించారు. ఈ సందర్భంగా న్యూ లాల్ బహుదూర్ నగర్ అన్ని పార్టీలకు చెందిన స్థానిక నేతలు రావుల శేషగిరి కి ఘనంగా అభినందన సభ ఏర్పాటు చేసి సన్మానించి అభినందనల వర్షం కురిపించారు. అందులో భాగంగా సోమవారం ఎన్ఎల్బీ నగర్ కమిటీ హాల్ వద్ద నుండి రావుల శేషగిరి ని సాంప్రదాయం ఉట్టిపడేలా సన్నాయి, మేళ తాళాలతో ఘనంగా భారీ ర్యాలీగా హనుమాన్ టెంపుల్ వరకు గౌరవంగా తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా కాలనీ వాసులం దరూ రావుల శేషగిరిపై ఉన్న వ్యక్తిగత అభిమానంతో పార్టీలను జెండాలను పక్కనపెట్టి గౌరవంగా పాల్గొనడం అభినందనీయం. ఈ సందర్భంగా హనుమాన్ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులందరూ రావుల శేషగిరిపై ఉన్న ఆత్మీ యతను నెమరు వేసుకున్నారు. ఇటువంటి ఆత్మీయతను నెమరు వేసుకోవడం పార్టీలకు అతీతంగా నాయకులందరూ పాల్గొని రావుల శేషగిరి ని ఘనంగా సన్మానించడం ఒక అద్భుత సన్నివేశం. 1982వ సంవత్సరం నుండి ఎన్ ఎల్బీ నగర్ వాసులతో రావుల శేషగిరికి వ్యక్తిగ తంగా ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేస్తూ ఉంటే ఆ సన్నివేశాన్ని వింటున్న పెద్దలు ఆనందానికి లోనయ్యారు. ఈ సమావేశంలో రావుల శేషగిరి పార్టీలకతీతంగా అందర్నీ కలుపుకుపోయే వ్యక్తిగా, కాలనీలో జరిగే ప్రతి మంచి, చెడు కార్యక్రమా లకు హాజరై కాలనీవాసులకు చేదోడు, వాదోడుగా ఉంటూ తనకు చేతనైన సహాయం అందించడంలో రావుల శేషగిరి కి సాటి లేరని పలువురు ప్రశంసించారు. కాలనీ పట్ల తనకున్న అంకిత భావాన్ని అనేక సందర్భాల్లో చూస్తూ ఉన్నామని పెద్దలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కర్త, కర్మ, క్రియగా వ్యవహరించిన జగన్ గౌడ్ మాట్లాడుతూ రావుల శేషగిరి తో తనకున్న అనుబంధం విడదీయ రానిదని వాపోయారు. సేవకుడే నాయకుడు అనే పదానికి సరియైన నిర్వచనం మాజీ కార్పొరేటర్ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కో కన్వీనర్ గా బిజెపి చే నియమించబడిన రావుల శేషగిరి సరైన నిదర్శనమని కొనియాడారు. కాలనీ అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ గుప్తా మాట్లాడుతూ ఎన్ ఎల్ బి నగర్ నుండి రావుల శేషగిరి వద్దకు వెళ్లి ఏ విషయంపై పిలిచినా తప్పకుండా హాజరై మంచి విషయాలకు ఆశీర్వచనాలు అందిస్తూ ప్రోత్సహిస్తూ, చెడు సంఘటనల పట్ల విచారం వ్యక్తం చేస్తూ, మనోధైర్యాన్ని కలిగిస్తారని తెలిపారు. ఇలా ఒక్కొక్కరు తమ తమ అభిప్రాయాలను వ్యక్తపరిచి కార్యక్రమం ఆసాంతం ఆత్మీయతతో కూడిన అనుబంధం వ్యక్తమవడం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే అంశంగా పలువురు చెప్పుకున్నారు. చివరగా రావుల శేషగిరి మాట్లాడుతూ లీడర్ అనే వాడు అవకాశాలని అందిపుచ్చుకొని ఎదుగుతూ ఇతరులను ప్రోత్సహిస్తూ, అందరితో సఖ్యతగా, ఐకమత్యంగా ఉంటేనే ఆ లీడర్ కి తగిన గౌరవం లభిస్తుందన్నారు. మొదటి నుండి రాజకీయ ఆరంభానికి శ్రీకారం చుట్టిన న్యూ లాల్ బహదూర్ నగర్, వివేకానంద నగర్ తదితర కాలనీలకు ఆజన్మాంతం రుణపడి ఉంటానని ఈరోజు ఈ స్థాయిలో ఉండడానికి ప్రధాన కారణం ఈ కాలనీవాసులేనని పేర్కొన్నారు. ఎవరికి ఏ సమస్య ఉన్న నిర్భయంగా తన దృష్టికి తీసుకురావచ్చని నేను ఒక పార్టీకి చెందిన మనిషినే అయినా వ్యక్తిగతంగా అందరికీ కావలసిన ఆత్మీయుడునని తనకున్న వ్యక్తిగత పరిచయాలే నన్ను ఇంతవరకు తీసుకువచ్చాయని వివరించారు. ప్రతి నిమిషం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ నా దృష్టిలో ఉన్న, నా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ఈ అభినందన సభ ఏర్పాటు చేసిన వారందరికీ ప్రేమ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యూ లాల్ బహదూర్ నగర్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజేష్ చారి, కంటెస్టెడ్ కార్పొరేటర్ సదానందం, గరిగే శేఖర్ ముదిరాజ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రజిత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జేమ్స్, గారు యువ నాయకులు రావుల పృథ్వి గడ్డమీది భరత్ కుమార్, సత్యనారాయణ, బస్తీ ప్రముఖ్ తులసీరామ్, ప్రకాష్, బ్రహ్మం, ఆంజనేయులు, మహేశ్వర్ రెడ్డి, వెంకటేష్, అనిల్ షిండే, ప్రభు లింగం, గురువప్ప, అంజయ్య, రమేష్, కులకర్ణి, తులసి రామ్, బీరెల్లి వేణుగోపాల్ గుప్తా, లక్ష్మణ్, జగదీష్ గుప్తా, మురళీకృష్ణ, ఉప్పలయ్య, బాలరాజు, టాగూర్, గుండా బాలరాజు, మంజు నాథ్, న్యూ లాల్ బహదూర్‌నగర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా కార్యక్రమానికి ఆహ్వానించకపోవడం అవమానం

కౌన్సిలర్ ఆర్.వాణిశ్రీ మధుసూదన్ యాదవ్

కొడంగల్,మార్చి 16(నినాదం): ముస్లింల పవిత్రమైన పండుగ రంజాన్ కి అందిస్తున్న రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమానికి తమకు ఆహ్వానం అందించకుండా అవమానించారని కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ ఆర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ ఆరోపించారు.సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం పార్టీలకతీతంగా మున్సిపల్ కౌన్సిలర్ లను అందరినీ ఆహ్వానించాలని, తాను బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గా రెండో వార్డు కౌన్సిలర్ గా గెలిచి ప్రాతినిధ్యం వహిస్తున్న తనకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఇలాంటి విషయాల్లో ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని, అన్ని పార్టీల అభ్యర్థులను కలుపుకు పోవాలని హితవు పలికారు.తమకు జరిగిన అవమానానికి గాను పై అధికారులను కలిసి మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నిస్తామన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్ యాదవ్, రవీంద్ర చారి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని వినతి

మల్కాజిగిరి, మార్చి 16(నినాదం): కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేస్తున్న తీరును ఎండగట్టేందుకు సోమవారం ఆరు గ్యారెంటీలకు ఇచ్చిన మాట ప్రకారం చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మల్కాజిగిరి మండల తహసీల్దార్ కు నేరేడ్ మెట్ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో వినతీ పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే తొలి6 క్యాబినెట్ సమావేశంలోనే 6 గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆ హామీని, ఆ మాటను మరిచిపోయిందని, ఆరు గ్యారెంటీల ద్వారా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పి, ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ఈ వినతి పత్రం ద్వారా తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేరేడ్ మెట్ డివిజన్ అధ్యక్షులు ఆదిత్య, సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, గీత మూర్తి, సత్యనారాయణ, బాబు, ధనలక్ష్మి, పరస్మల్ జైన్, శ్యామసుందర్, రాజిరెడ్డి, సాయి, బీర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు

పటాన్చెరు, మార్చి 16 (నినాదం): తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేం నరేందర్ రెడ్డిని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి కి రాజ్యసభ సీటు దక్కడం నమ్మకానికి దక్కిన గౌరవం అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని మరోసారి నిరూపితమైందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మాజీ కౌన్సిలర్ గుండ్ల మహేందర్ రెడ్డి, ఇస్నాపూర్ కౌన్సిలర్ సంగనగారి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే

ప్రమాదాలు అరికట్టవచ్చు

భాగ్యరతి డిగ్రీ కళాశాల విద్యార్థుల అవగాహన సదస్సులో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరసింహారావు

కుత్బుల్లాపూర్, మార్చి 16 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ భాగ్యరథి డిగ్రీ కళాశాల విద్యార్థులకు రహదారులు ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించడం వలన కలిగే ప్రయోజనాలపై కళాశాల యాజమాన్యం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వి నరసింహారావు ముఖ్యఅతిథిగా హాజరై ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు, రహదారిపై పాటించాల్సిన జాగ్రత్తలు, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్‌లో మెసేజ్‌లు టైప్ చేస్తూ నడవడం, డ్రైవింగ్ చేయడం, రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించకపోవడం వలన కలిగే ప్రమాదాలు, మరణాలపై వీడియోలు చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ సి)లోని సెక్షన్ 105 గురించి వివరించి, చట్టాలను ఉల్లంఘించినట్లయితే ఎదురయ్యే శిక్షల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలి, అలా చేస్తేనే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. డిగ్రీ చదువుతున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ట్రాఫిక్ భద్రతపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో రహదారి భద్రతపై బాధ్యతా భావాన్ని పెంపొందించేందుకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

అల్వాల్, మార్చి 16 (నినాదం): ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అల్వాల్ మండల కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం అల్వాల్‌లోని హెచ్ఎంటీ బతుకమ్మ పార్క్ (హై టెన్షన్ రోడ్) లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. తెలంగాణ ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ ప్రత్యేక అతిథి,గా, ఆత్మీయ అతిథులుగా స్వర్ణమాల జ్యువెలర్స్ అధినేత బొగ్గారపు శరత్ చంద్ర, మహాలక్ష్మి జ్యువెలర్స్ (ఈసీఐఎల్) యాజమాన్యం దాచా శ్రీనివాస్, దాచా ప్రసాద్, ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న హాజరవుతారు. ప్రత్యేక అతిథిగా తుర్కపల్లి కిరణ్మయి, ఎస్ఎల్ఎన్ గ్రూప్ చైర్మన్, గౌరవ అతిథులుగా అల్వాల్ మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ హాజరయ్యారు. అనంతరం భోజన ఏర్పాట్లు కూడా చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ అల్వాల్ మండల అధ్యక్షుడు బచ్చు చంద్రశేఖర్, రమాదేవి, ప్రధాన కార్యదర్శి పాలకుర్తి నరేష్ రజిని, వైస్ ప్రెసిడెంట్ గుమ్మడివెల్లి శ్రీనివాస్ శ్రీదేవి, రత్న సత్యనారాయణ, శ్రీనివాస్ రాధా, బిక్కినెల్లి నర్సింలు, కార్యవర్గ సభ్యులు, స్థానిక మహిళలు, కుటుంబ సభ్యులు, వైశ్య సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రేయస్ కన్స్ట్రక్షన్‌పై చర్యలు తీసుకోవాలి

జోనల్ కమిషనర్ పింకేష్ లలిత్ కుమార్‌కు ఫిర్యాదు

ఆకుల సతీష్, నల్ల జయశంకర్ గౌడ్

కుత్బుల్లాపూర్, మార్చి 16 (నినాదం): మేడ్చల్ గ్రామంలోని పెద్ద చెరువు పరిధిలో శ్రేయస్ కన్స్ట్రక్షన్ సంస్థ ఎఫ్‌టిఎల్ (ఎఫ్ టి ఎల్) / బఫర్ జోన్‌ను ఆక్రమించి కాంపౌండ్ వాల్, షెడ్లు, కొన్ని విల్లాల నిర్మాణం చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపించారు. ఈ విషయంపై ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయగా, నవంబర్ నెలలో జాయింట్ సర్వే నిర్వహించారు. ఆ సర్వే అనంతరం డిసెంబర్ నెలలో ఇరిగేషన్ శాఖ అధికారులు తమ నివేదికను సమర్పించినప్పటికీ నేటికీ కన్స్ట్రక్షన్ సంస్థ పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ లలిత్ కుమార్ ను కలిసి శ్రేయస్ లైఫ్ ఫేసెస్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని ఒక ప్రతినిధి బృందం వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ, మేడ్చల్ జిల్లాకు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేల సహకారంతో అక్రమ అనుమతులు పొందుతూ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో జరుగుతున్న ఆక్రమణలను వెంటనే తొలగించి, చెరువు పరిరక్షణకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పులి బాలరాం, కృష్ణా రెడ్డి, మనీష్, తేజా తదితరులు పాల్గొన్నారు.

భారత్ గ్యాస్, హెచ్‌పి సిలిండర్ల కొరతలేదు

వినియోగదారులకు విజ్ఞప్తి

భారత్ గ్యాస్ ఏజెన్సీ యజమాని అరుణ్

చేగుంట, మార్చి 16 (నినాదం): చేగుంట మండల కేంద్రంలో ఉన్న భారత్ గ్యాస్ ఏజెన్సీ యజమాని అరుణ్ నినాదం దినపత్రికతో ఈ సందర్భంగా మాట్లాడుతూ సోషల్ మీడియాలో అబద్ధపు మాటలు చూపుతో రానురాను సిలిండర్లు దొరకవు అని అబద్ధపు అసత్య ప్రచారాలు ప్రకటనలు చేస్తున్నారని లోతట్టు గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న పట్టణాలలో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు మా భారత్ గ్యాస్ వినియోగదారులకు ఏడు ఆటోలను నడుపుతున్నాము. ఇలాంటి సందర్భంలో తప్పుడు, అసత్య, ప్రచారాలు, చరవాణిలో మాట్లాడుతున్నారు. అనంతరం గత రెండు మూడు రోజుల క్రితం కలెక్టర్ కార్యాల యంలో కలెక్టర్ ప్రతిమా సింగ్ మాతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సమావేశంలో భారత్ గ్యాస్, ఎల్పీజీ గ్యాస్, వినియోగదారులకు ఎలాంటి కొరత లేదు అని కలెక్టర్‌తో విన్నవించుకున్నాము అని భారత్ గ్యాస్ ఏజెన్సీ యజమాని అరుణ్ అన్నారు అదేవిధంగా తప్పుడు ప్రచారాలు, చేయడం వల్ల, మా వినియోగ దారులలో మా మీద నమ్మకం పోతుంది అని హోటల్స్ లో దాబాలపై పారిశ్రమిక కంపెనీలలో రైడ్ చేయాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేశాం. అని కూడా తెలిపారు. అనంతరం గ్యాస్ వినియోగదారులు బ్లాక్ లో 1000, రూపాయల నుండి 1500 రూపాయల వరకు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారికి అమ్ముకుంటున్నారు ఇప్పటికైనా మా భారత గ్యాస్ వినియోగ దారులకు ఎలాంటి కొరత లేదని మీ గ్రామాలకు మేము ఏడు ఆటోలో ఇంటికి వచ్చి అందిస్తాం అని చేగుంట భారత్ గ్యాస్ యజమాని అరుణ్ పేర్కొన్నారు.

అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం నశించాలి

• సిపిఐ నియోజకవర్గ నాయకులు సురేష్ కుమార్

కొడంగల్,మార్చి 16 (నినాదం): అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం నశించాలని దేశవ్యాప్తంగా పెరిగిన ఎల్ పిజి గ్యాస్ సిలిండర్ దరలు తగించాలని,తగ్గిన గ్యాస్ సరఫరాతో ప్రజలు సతమవుతున్నారని సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్ అన్నారు, సోమవారం కోడంగల్ లోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ అనితకు మెమోరండం అందించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అంతకంతకు తీవ్రమవుతున్నాయని, గంటగంటకూ పరిస్థితి మారిపోతుందన్నారు, యుద్ధోన్మాదంతో చెలరేగుతున్న అమెరికా, ఇజ్రాయిల్‌ను నియంత్రించేందుకు ఇరాన్ ప్రతిఘటన దాడులు చేస్తోందన్నారు, యుద్ధం ప్రారంభంతో ప్రజలపై పెను భారం పడుతుందని ,ఒకవైపు గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటడమే కాక, పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడికి భారంగా మారుతున్నాయన్నారు, ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు, ఒకవైపు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి సామాన్యుడికి పెనుభారంగ మారుతున్నయన్నారు, గ్యాస్ కొరతతో ఇండ్లల్లో మరియు హోటళ్లలో కట్టెలతో వంటలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు, మన దేశంలో పెట్రోల్, గ్యాస్ ధరలకు కొరత లేదంటూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇస్తున్న ప్రకటనలు అబద్ధమని అన్నారు, ప్రధాని నరేంద్ర మోడీ అమెరికాకు లొంగిపోవడమే కారణమని గతంలో మనకు రష్యా నుంచి సబ్సిడీ ధరకు చౌకగా లభిస్తున్న చమురును అమెరికాతో వాణిజ్య ఒప్పందం కోసం కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు, రష్యా మాదిరిగానే డాలర్లు కాకుండా ఇరుదేశాల కరెన్సీ తో మనకు చమురును అమ్ముతున్న ఇరానును, సైతం అమెరికా, ఇజ్రాయిల్ ఒత్తిడితో వదులుకున్నామన్నారు, ఇరాన్ పై యుద్ధం విషయంలో అమెరికా, ఇజ్రాయిల్ దేశాలకు పరోక్షంగా మద్దతు తెలుపుతుందన్నారు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడానికి కారణం బిజెపి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో బడంపల్లి బాబు,శంకర్ నాయక్, బాబా,పాండ్యా నాయక్, రెడ్యా నాయక్, చందు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించండి

• జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాలతి ఆదేశం

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 16 (నినాదం): ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాలతి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల (125) దరఖాస్తులను డిప్యూటీ కలెక్టర్ మాలతితో కలిసి జిల్లా అధికారుల స్వీకరించారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సుజాత, ఎఫ్ ఢ జి సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్, ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ రమణమూర్తి, డిఆర్డిఎ సాంబ శివ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కిట్లు పంపిణీ

కుత్బుల్లాపూర్, మార్చి 16 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పెద్దమ్మ నగర్ లో నివసిస్తున్న ముస్లిం మైనార్టీ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన రంజాన్ తోఫా సెట్లు రంజాన్ కిట్లు ఫాక్స్ డైరెక్టర్ బి.ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరుష శ్రీనివాస్ యాదవ్, ఆధ్వర్యంలో, సీనియర్ నాయకులు ఇబ్రహీం డి. నవీన్, నవీన్, రాజు తదితర నాయకులు మెట్టుకనుగూడ లో రంజాన్ తోఫాను మైనారిటీ సోదరులకు పంపిణీ చేశారు. అనంతరం పరుష శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని, సమన్వయంతో ఉంటూ అభివృద్ధిని సాధించాలని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పర్యావరణాన్ని పరిరక్షించడానికి నిరంతరం కృషి

• ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మార్చి 16(నినాదం): మల్కాజిగిరి నియోజకవర్గంలోని చెరువులు, పర్యావరణాన్ని పరిరక్షించడానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం లోని బండచెరువును పరిరక్షిస్తూ ఆధునికరించాలని కోరుతూ సోమవారం బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, ఐపీఎస్ ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బండచెరువు సమస్యలపై వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువులో ప్రస్తుతం పేరుకుపోయిన గుర్రపు డెక్క కారణంగా చెరువు పర్యావరణం దెబ్బతింటోందని, దీనివల్ల స్థానిక ప్రజలకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని, చెరువులను పరిరక్షిస్తూ, ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని కోరారు. తాను అందజేశిన వినతిపత్రంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

భవిత కేంద్రాలు, విద్యా భవనాలు త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ అనుదీప్.. కొణిజర్లలో భవిత కేంద్రం, పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి, మార్చి 16 (నినాదం)

ప్రత్యేక అవసరాలు కలిగిన (దివ్యాంగ) పిల్లలకు సమాన అవకాశాలు కల్పించి వారిని సమాజంలో నిలబెట్టడం భవిత కేంద్రాల ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల మండలంలో ఆయన పర్యటించి భవిత కేంద్రం, పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

కొణిజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, వినికిడి పరికరాలు వంటి ఆధునిక సదుపాయాలతో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు శిక్షణ అందిస్తున్న విధానాన్ని తెలుసుకున్నారు. కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించి నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కొణిజర్ల మండలం చిన్న మునగాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న ఎఫ్ఎల్ చైల్డ్ రీడ్స్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలిం చారు. రెండో, మూడో తరగతి విద్యార్థులతో ఇంగ్లీషు అక్షరాలు, పదాలు చదివించి వారి చదివే నైపుణ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, చదివినది అర్థం చేసుకునే సామర్థ్యం పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.అదే ప్రాంగణం లోని అంగన్వాడీ కేంద్రాన్ని కూడా సందర్శించి పిల్లలు, గర్భిణీ మహిళలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం, కోడిగుడ్లు అందించాలని సిబ్బందికి సూచించారు. జిల్లాలో అంగన్వాడీ, పాఠశాల భవనాలు, కిచెన్ షెడ్లు, శౌచాలయాల నిర్మాణాలను వేగవంతం చేయాలని, శిథిలావస్థలో ఉన్న భవనాల స్థానంలో కొత్త భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సిఎంఓ ప్రవీణ్ కుమార్, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, కొణిజర్ల మండల విద్యాధికారి అబ్రహం, హెడ్మాస్టర్ నాగమల్లేశ్వరరావు, ఏఈ సురేష్, సర్పంచ్ పూనాటి బాబురావు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని కాపాడేందుకు సమగ్ర మద్దతు ధర చట్టం తీసుకురావాలి

మొక్కజొన్నకు క్వింటాల్‌కు ₹2400 మద్దతు ధరతో కొనుగోలు చేయాలి: రైతు సంఘం డిమాండ్

ఖమ్మం ప్రతినిధి , మార్చి 16 (నినాదం)

రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధర లభించేలా సమగ్ర మద్దతు ధర చట్టాన్ని తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అలాగే రైతుల పంట రుణాలను ప్రభుత్వం తీర్చడంతో పాటు రైతు భరోసా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు. శనివారం రాత్రి కొణిజర్లలో తండు సోమయ్య అధ్యక్షతన నిర్వహిం చిన రైతు సంఘ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రైతులు పండించిన మొక్కజొన్న పంటను మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను దళారుల బారిన పడకుండా కాపాడాలని అన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చే విధానాలు అమలు చేస్తున్నదని ఆమె ఆరోపించారు. విదేశీ పంటలకు దిగుమతులకు అనుమతులు ఇస్తూ దేశీయ రైతుల పంటలకు సరైన మద్దతు ఇవ్వడంలో విఫలమవుతున్నదని విమర్శిం చారు.రైతులు ఎకరాకు భారీ పెట్టుబడి పెట్టి మొక్కజొన్న పంట పండించినప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం బాధాకరమని తెలిపారు. రైతు భరోసా పెట్టుబడి సాయం కూడా ప్రచారాలకే పరిమితమైందని విమర్శించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన ఉద్యమాలు బలంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలపై కేంద్ర ప్రభుత్వం సంతకం చేయవద్దని కోరుతూ రాష్ట్రపతికి పంపే మెమోరాండంపై రైతులు పెద్ద ఎత్తున సంతకాలు సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, మండల కార్యదర్శి తండు సోమయ్య, నాయకులు తోటపల్లి సీతారాములు, కొమ్మినేని నరసింహారావు, అడపా వెంకటేశ్వర్లు, దొండపాటి కిషన్‌రావు, అడపా భాస్కరరావు, తుప్పతి వెంకటేశ్వర్లు, సూరంపల్లి రమేష్, దొండపాటి సూర్యకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ సభ్యత్వాన్ని పశ్య పద్మకు అందజేశారు.

కుదుటపడుతున్న తమ్మినేని ఆరోగ్యం

ఆందోళన వద్దు... పార్టీ శ్రేణులకు సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా సూచన

ఖమ్మం, మార్చి16(నినాదం):

సీపీఐ (ఎం) కేంద్రకమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆరోగ్య స్థితిగతులు మెరుగువుతున్నాయి. రెండు రోజుల క్రితం ఆయన ఆరోగ్య పరిస్థితులు క్షీణించడంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్న వైద్యులు సోమవారం ఆయన్ను కాజువాలిటిలోకి మార్చారు. ఊపిరితిత్తుల సమస్య , మూత్రపిండాల్లో క్రియాటిన్ లెవెల్స్ పెరగడం, రెండుసార్లు గుండెపోటుకు గురికావడం తదితర అనారోగ్య కారణాలతో ఆయన్ను కుటుంబ సభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య చికిత్సల అనంతరం ఆయన కోలుకుంటున్నారు. కావున పార్టీ శ్రేణులు ఆందోళన చెందవద్దని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సూచించారు. ఆక్సిజన్ తీసుకోవడం మెరుగయ్యాక మరో రెండు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసే అవకాశం ఉందని తెలిపారు. తమ్మినేని వీరభద్రాన్ని .నున్నా నాగేశ్వరరావు తో పాటు సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, అన్నవరపు కనకయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి, నాయకులు వీరబాబు తదితరులు పరామర్శించారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

జిల్లా ఉపాధి కల్పనాధికారి (ఇన్చార్జి) లక్ష్మి

గద్వాల ప్రతినిధి మార్చి 16 (నినాదం)

జోగులాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి లక్ష్మి (ఇంచార్జి) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా ఈ నెల 17వ తేదీన ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఐడిఓసి కాంప్లెక్స్, F-30/1 వద్ద నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా వివిధ కంపెనీలలో సుమారు 200 ఉద్యోగాల భర్తీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. యువత వయస్సు 18 నుండి 35 సంవత్సరాల ఉండాలని 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ,ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంబీఏ విద్యార్హతలు ఉన్నవారు అర్హులని అన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ కార్డు సమోదు చేసుకొని,నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని

సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం 8374347445 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

ఇళ్ల స్థలాలకై ఖమ్మం జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు

యూనియన్లకు అతీతంగా హాజరై మద్దతు తెలిపిన సీనియర్ జర్నలిస్టులు

ఖమ్మం, మార్చి 16 (నినాదం):

జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఖమ్మం జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై ఖమ్మం ప్రెస్ క్లబ్లో సోమవారం రిలే నిరాహార దీక్షలు ఉదయం 10 గంటలకు ప్రారంభించి సాయంత్రం 5గంటకు ముగించారు. తిరిగి మంగళవారం ఉదయం 10 గంటలకు రిలే నిరాహారదీక్ష ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు మాట్లాడుతూ.. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించబడిన 23.02 ఎకరాల భూమిని సొసైటీలో సభ్యత్వం కలిగిన 320 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రజా

సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి పాటుపడే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల చేత లబ్ధి చేకూరే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జర్నలిస్టులకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాల కోసం భూదాన్ భూమి, వెలుగుమట్ల పేద ప్రజలు సాధించిన పోరాటంను జర్నలిస్టులు ఆదర్శంగా తీసుకొని పోరాటం చేయాలని కోరారు.

సంఘీభావం తెలిపిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ, పూలే అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దామాల సత్యనారాయణ, ఉద్యమ కారుల ఆకాంక్ష వేదిక బట్టు రాజేందర్ నాయక్, డెస్క్ జర్నలిస్ట్ నాయకులు కేతిరెడ్డి అచ్చిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కట్టెకోల చిన్న నర్సయ్య, పసుపులేటి సత్యనారాయణ, అమరవరపు కోటేశ్వరరావు, ఉపేందర్, భద్రయ్య, ఉత్కంఠం శ్రీనివాస్, బండి కుమార్, సామ్రాట్ గుప్త, పులి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, కూరపాటి నరేష్, కిరా9 రమేష్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ చిన్ని, మంద వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు, నవాజీవన ప్రియా, బిక్షం, పాస్ట్ న్యూస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం రోడ్లు వేస్తున్నారు

ప్రజావాణి కార్యక్రమంలో రామాపురం గ్రామ ప్రజల ఫిర్యాదు

నాగర్ కర్నూల్ మార్చి 16 (నినాదం)

కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామ ప్రజలు నాసిరకం రోడ్లు వేస్తున్నారని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మట్టితో వచ్చి ఫిర్యాదు చేశారు. రామాపురం గ్రామంలో కొందరు అధికార పార్టీకి చెందిన నాయకులు పక్కనే ఉన్న పశువుల వాగు లో మట్టి నీ తవ్వి దంపు చేసి ఉంచారని అదే మట్టితో సిసి రోడ్లు వేస్తున్నారని ఇదే విషయాన్ని ఏ ఈ కి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చామని అయినా ఇదే మట్టితో నాసిరకం రోడ్లు వేయడానికి నాయకుల సిద్ధమవుతున్నారని మంత్రి క్యాంపు కార్యాలయానికి కూతవేటు దూరంలోనే నాసిరకం రోడ్లు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాసిరకం రోడ్లు వేసి ప్రజాదానం దుర్వినియోగం కాకుండా నాణ్యమైన రోడ్లు వేయాలని ప్రజావాణిలో రామాపురం గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారు. పశువుల వాగులో తొవ్వుతున్న మట్టి దంపు మట్టితో ప్రజావాణికి వచ్చిన రామాపురం గ్రామస్తులు మట్టితో వచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న రామాపురం గ్రామస్తులు.

అక్రమ మద్యం షాపులపై చర్యలు తీసుకోండి

అక్షర మహిళా మండలి డిమాండ్

మణుగూరు మార్చి 16 (నినాదం):

భద్రాది కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో అక్రమ మద్యం వ్యాపారులు, ఇసుక ర్యాంపులు, వడ్డీ వ్యాపారులు, క్రసర్లు, అక్రమంగా నిర్వహించే చిట్టి వ్యాపారులపై కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలని లేదంటే ఆమర నిరాహార దీక్ష కూడా వెనకాడబోమని రేణుక అక్షర మహిళా మండలి జిల్లా ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం అక్షర మహిళా మండలి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ..... మణుగూరు ప్రాంతంలో కొందరు వ్యక్తులు గిరిజనులను అడ్డం పెట్టుకొని అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్నారని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూణెం సరోజ ఆరోపించారు. మణుగూరు పట్టణంలో అక్రమంగా బెల్ట్ షాపులు మద్యం వ్యాపారుల దందాలు పెరిగిపోయాయి అని ఆమె ఆరోపించారు. బెల్ట్ షాపుల ద్వారా సామాన్యుడి రక్తం పీల్చి పిప్పి

చేస్తున్నారని వారి ఆరోపించారు. ప్రభుత్వం నియమించిన ధరల కంటే బెల్టు షాపుల్లో అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలను దారుణంగా మోసం చేస్తున్నట్లు వారు ఆరోపించారు. అలాగే గిరిజనుల పేరుతో ఇసుక ర్యాంపులు అక్రమ క్రషర్ వ్యాపారులు వడ్డీ వ్యాపారులు, చిట్టీలు పేరుతో ప్రజలను దోసుకుంటున్నట్లు ఆరోపించారు. ఇంత బహిరంగంగా దారుణంగా ప్రజలను దోచుకుంటుంటే ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. భూముల వ్యవహారాలు పెద్ద ఎత్తుల అక్రమాలు జరుగుతున్నట్లు వారి ఆరోపించారు. బినామీ వ్యక్తుల పేర్లతో కోట్ల రూపాయలు అక్రమ మార్గంలో దోచుకుంటూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని చీటీలు వడ్డీ వ్యాపారులు ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారని వారి ఆరోపించారు. మణుగూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో అక్రమ తవ్వకాలు క్రషర్లు ద్వారా సహజ వనరులు నష్టపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా ఈ అంశాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించారని వారి పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తులో అక్రమ వ్యాపారాలను నిర్వహిస్తున్న వారిపై చట్ట ప్రకారం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కన్నాపురం వసంత, దేరంగుల సుజాత, రెడ్డి బోయిన రేణుక, కన్నాపురం శైలజ, సౌజన్య దాకూరి తదితరులు పాల్గొన్నారు.

మధిరలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలు

మధిర, మార్చి 16 (నినాదం):

మధిర శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సోమవారం రోజున అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కళ్యాణ మండపం అధ్యక్షుడు కురివెళ్ల కృష్ణ ఆధ్వర్యంలోపొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలను వేసి జయంతి కార్యక్రమమును ఘనంగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణ మండపం అధ్యక్షులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గారి జీవితంలో కొన్ని సంఘటనలను వివరించడం జరిగింది. ఆయన ఆశయాలను మన మందరం పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాస రావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు దాచేపల్లి ముత్యాలరావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, చారు గుండ్ల నరసింహమూర్తి, కుంచం కృష్ణారావు, మిరియాల

రమణ, పుల్ల ఖండం చంద్రశేఖర్, కపిలవాయి జగన్ మోహన్ రావు, చెడే రామ కోటేశ్వరరావు, పల్లబోతు ప్రసాదరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, కొత్త మా సు వెంకటేశ్వరరావు, గార్లపాటి సత్యనారాయణ, వాసవి క్లబ్ సభ్యులు దొడ్డ శ్రీనివాసరావు, నరసింహారావు, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ డిమాండ్

ఖమ్మం ప్రతినిధి, మార్చి 16 (నినాదం)

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ నెల 20న అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వి.రాజు, జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ ప్రభుత్వాన్ని కోరారు.విద్య అనేది సమాజ అభివృద్ధికి, దేశ భవిష్య త్తుకు మూలస్తంభం అయినప్పటికీ ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం లోని పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. అనేక విద్యా సంస్థల్లో భవనాలు, తరగతి గదులు,

ప్రయోగశాలలు, లైబ్రరీలు, హాస్టళ్లు సరిపడా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఉపాధ్యాయుల పోస్టులు భారీగా ఖాళీగా ఉండటం తో విద్యా ప్రమాణాలు దెబ్బతింటు న్నాయని తెలిపారు. ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థు లకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు సుమారు రూ.8,500 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ బకాయిల కారణంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబా ల విద్యార్థులు చదువులు కొనసాగించడంలో తీవ్ర ఇబ్బం దు లు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం విద్యను వ్యయంగా కాకుండా పెట్టుబడిగా భావించి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయిం చాలని కోరారు.ప్రభుత్వ పాఠశా లలు, కాలేజీలు, యూనివర్సి టీలను బలోపేతం చేసి అందరికీ నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీల్లో టీచింగ్ పోస్టులు భారీగా ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయాలని కోరారు రాబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సంఘటితం చేసి ఉద్యమాలు చేపడతామని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ హెచ్చరించింది.

నేలకొండపల్లి సెంటర్లో పొట్టి శ్రీరాములు 125వ జయంతోత్సవం..!

పాలేరు మార్చి 16(నినాదం)

నేలకొండపల్లి పట్టణ మరియు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించి పులిహోర పంపిణీ చేయడం జరిగినది పట్టణ అధ్యక్షులు రేగూరి హనుమంతరావు మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే వారి కోసం తెలుగు రాష్ట్రాలు వేరు చేయాలని దృఢ సంకల్పంతో ఆమరణ దీక్ష చేసి 58వ రోజు తుది శ్వాస విడిచారు తెలుగు ప్రజల కోసం వారు చేసిన త్యాగం మరువలేనిది వారి త్యాగానికి గుర్తుగా ఈరోజు జయంతోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, ఆర్యవైశ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగు బండి శ్రీనివాస రావు,నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకట లక్ష్మి, ఉప సర్పంచ్ మద్దినేని మహేష్, వాసవి భవన్ అధ్యక్షులు మాటూరి సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి అచ్యుతరామయ్య, బో నగిరి రామసేసయ్య, కోశాధికారి ఎర్ర నాగేశ్వరరావు, గెల్లా జగన్మోహన్రావు, ఎండురి బ్రహ్మం, వార్డ్ మెంబర్స్ రాయపూడి రోహిత్, ఎలమంద నేలకొండపల్లి గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.

పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం

మధిర, మార్చి 16(నినాదం):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కానుక ప్రకటించడం జరిగింది. సోమవారం రోజు మధిర పట్టణంలో 21 వ డివిజన్ నందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్త, 21వ డివిజన్ కౌన్సిలర్ రంగా రూప-శ్రీనివాస్ పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తుఫాను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తిశద్ధలతో పాటిస్తారని, వారికి అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ అధ్యక్షుడు కోటా నాగరాజు, ముస్లిం మత పెద్దలు షేక్ బాబు, షేక్ నాగుల్ మీరా, బడే మియా, జానీ మియా, బేగం, జాన్ బి, తారాబి, మున్ని, షేక్ బాషా, కాంగ్రెస్ నాయకులు చల్లా శ్రీనివాసరెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్, ఐలపోగు నాగేశ్వరరావు, కట్టరపు జాన్ పుల్లయ్య, చార్లెస్, కమతం ప్రవీణ్, ఎన్ ఎస్ ఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం

-అమరజీవి పొట్టి శ్రీరాములు నివాళి అర్పించిన డిప్యూటి సిఎం పవన్

అమరావతి,మార్చి16(నినాదం): తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సిలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయన గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళిగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పొట్టి శ్రీరాములు మన గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనుభావుడని అన్నారు. స్వాతంత్ర్య సమర కాలంలో మహాత్మా గాంధీ 'నా వెంట 11 మంది ఉంటే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను' అన్న మాటలను గుర్తుచేశారు. అలాంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం

అహింసా మార్గంలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి

58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం

అమరావతిలో ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

అమరావతి,మార్చి16(నినాదం): అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఒక చరిత్ర అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం చేశామని చెప్పారు. అహింసా మార్గంలో ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాముల త్యాగం ఈ తరం వాళ్లు తెలుసుకోవాలన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో అమరజీవి పొట్టి శ్రీరాముల 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, టీజీ భరత్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తుళ్లూరు సమీపంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పొట్టి శ్రీరాములు అందరివాడని భావించి.. ప్రతి ఒక్కరూ ఈ విగ్రహావిష్కరణ కోసం కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి పూర్తయితే ఈ విగ్రహం మరింత అద్భుతంగా కనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. స్ఫూర్తికి మారు పేరు ఆర్యవైశ్య సంఘమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో పొట్టి శ్రీరాములు పనిచేశారని తెలిపారు. అలాగే అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారని చెప్పారు. ఇక రాజధాని అమరావతి నిర్మాణంలో ఎంతోమంది రైతుల త్యాగం ఉందన్నారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాల భూమి ఇచ్చారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారీ ల్యాండ్ పూలింగ్‌కు సహకరించారని వివరించారు. రాజధాని లేని రాష్ట్రంలో వైసీపీ.. మూడు ముక్కలాట ఆడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని గత పాలకులు స్మశానం అని అవహేళన చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. 6 నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారని వివరించారు. రెండో దశ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ వినియోగించారని సీఎం చంద్రబాబు చెప్పారు.గత ప్రభుత్వం పాలనతో బ్రాండ్ దెబ్బతిన్నదని.. తెలుగు జాతి ఇబ్బంది పడిందని గుర్తించి తాను, పవన్ కళ్యాణ్ ఇద్దరం కలసి నిలబడి.. బీజేపీతో కలిసి కూటమిగా జత కట్టామని వివరించారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అమరావతిని మూడు ఏళ్లలో ఒక స్థాయికి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో ఖర్చు ప్రభుత్వం డబ్బు కాదని.. ఇది ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్ అని ఏపీ సీఎం వివరించారు. అమరావతి వల్ల సంక్షేమం సక్రమంగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మొన్నటి వరకూ ఆర్య వైశ్యులు వ్యాపారాలు చేసుకోవాలన్నా భయపడుతూ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. రూ. 10 సంపాదిస్తే అందులో రూ.2 దానం చేసేది ఆర్య వైశ్య కులమని తెలిపారు. ఆర్య వైశ్యులను అనేక విధాలుగా పిలుస్తారని.. అందరిని అదే పేరుతో పిలచేలా త్వరలోనే జీవో జారీ చేస్తామని ప్రకటించారు. పొట్టి శ్రీరాములకు నిజమైన నివాళి ఇవ్వడమంటే.. ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమేనని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

అమరావతి,ఫిబ్రవరి 16(నినాదం): ఎపిలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం నాడు ప్రారంభం అయ్యాయి. గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని విద్యా శాఖ అధికారులు సూచించడంతో గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను వారి తల్లి తండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు వెంట వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకొచ్చారు. బస్సులో, ఆటోల్లో, బైక్ లు మీద తల్లి తండ్రులు, ప్రైవేటు స్కూళ్లు యాజమాన్యాలు విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు హాల్ టికెట్స్ నెంబర్ ఆధారంగా రూం కేటాయింపు చూసుకున్నారు. అనంతరం ఆరగంట ముందు విద్యార్థులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించారు. విద్యార్థులు దగ్గర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయా అనేది చెక్ చేసి పరిశీలించి లోపలికి పంపించారు. బాలురకు పురుషులు, బాలికలకు స్త్రీ సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ 1వ తేదీతో ఈ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. విద్యార్థుల హాల్ టికెట్ చూపించి, ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు ఉచితంగా చేరుకోవచ్చు. ఈ ఏడాది మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు.

శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు... యాగప్రవేశంతో ప్రారంభం

నంద్యాల,మార్చి16(నినాదం): ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఉగాది మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం ఆలయ యాగశాలలో అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశంతో ఉగాది మహోత్సవాలకు ఆలయ ఈవో శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. నేటి సాయంత్రం స్వామి, అమ్మవారికి భృంగి వాహన సేవ ఘనంగా నిర్వహించనున్నారు. తర్వాత పురవీధుల్లో శ్రీస్వామి అమ్మవార్లకు గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఉగాది మహోత్సవాల సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీ కారణంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. స్పర్శ దర్శనం, సాధారణ దర్శనంపై పరిమితులు విధించారు. ఆలయ క్యూలైన్లు కన్నడ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నల్లమల అడవి మార్గాల ద్వారా పాదయాత్రగా వచ్చిన లక్షలాది కన్నడ భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. స్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పడుతోంది. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో 16 నుంచి 20 వరకు ఐదు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ దొంగలను పట్టుకున్న పోలీసులు

నిర్మల్ ప్రతినిధి,(భైంసా) మార్చి 16.(నినాదం): భైంసా పట్టణంలో మహిళ మెడలోని బంగారు గొలుసును అపహరించేందుకు ప్రయత్నించిన అంతర్రాష్ట్ర దొంగలను భైంసా టౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. కేవలం 24 గంటల వ్యవధిలోనే నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడం ద్వారా పోలీసులు తమ సమర్థతను చాటుకున్నారు.ఘటన వివరాల్లోకి వెళ్తే:ఈ నెల 13వ తేదీన ఉదయం సుమారు 08:30 గంటల సమయంలో, భైంసా పట్టణంలోని ఖుద్దా హోటల్ సమీపంలో ఒక మహిళ ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తుండగా, బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమెను వెంబడించారు. అదును చూసి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కోవడానికి ప్రయత్నించగా, సదరు మహిళ అప్రమత్తమై గట్టిగా కేకలు వేసింది. దీంతో భయాందోళనకు గురైన నిందితులు అక్కడి నుండి పరారయ్యారు.

పోలీసుల సత్వర దర్యాప్తు: ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే భైంసా టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి శర్మిల మార్గదర్శకత్వంలో, నిర్మల్ ఏఎస్పీ సాయికిరణ్ (ఐపీఎస్) పర్యవేక్షణలో భైంసా టౌన్ సీఐ సాయికుమార్ మరియు పోలీస్ సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడ్డారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించిన పోలీసులు నిందితులను గుర్తించారు. దర్యాప్తులో నిందితులు మహారాష్ట్రలోని బేంద్రి గ్రామానికి చెందిన వారుగా తేలింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని, వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

అప్రమత్తంగా ఉండాలి - సీఐ సాయికుమార్: ఈ సందర్భంగా భైంసా టౌన్ సీఐ సాయికుమార్ మాట్లాడుతూ.. ప్రజలు ముఖ్యంగా మహిళలు ఒంటరిగా వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నేరస్తుల ఆటకట్టించేందుకు పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు.

యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ముట్టడి..

చెన్నూర్ మార్చి 16(నినాదం): తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ మార్గదర్శకత్వంలో పార్లమెంట్ ముట్ట డించిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియా జుద్దీన్ దేశ ప్రయోజనాలకు విరుద్ధం గా ఉన్న ఇండో యుఎస్ ట్రేడ్ డీల్ ను వెంటనే రోల్ బ్యాక్ చేయాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలి పారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ జి. వివేక్ వెంకట స్వామి మరియు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ మార్గదర్శకత్వంలో, అదేవిధంగా యూత్ కాంగ్రెస్ నేషనల్ ఇంచార్జ్ మనీష్ ఠాకర్ మరియు అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ పిలుపు మేరకు, అలాగే తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సయ్యద్ ఖాలిద్ అహ్మద్ మరియు అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల విరోధి, కార్మికుల విరోధి, యువత భవిష్యత్తు విరోధిగా మారిందని విమర్శించారు. 2014లో అధికా రంలోకి వచ్చినప్పుడు ప్రతి సంవ త్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని ఇప్పటికీ అమలు చేయలేదని, ఇప్పటికీ బిజెపి ప్రభుత్వం 14 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉందని తెలిపారు. దాంతో దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతోందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి, తెలంగాణ రాష్ట్రానికి రావలసిన ఫ్యాక్టరీలు రాకుండా బిజెపి ప్రభుత్వం అడ్డుపడుతోందని పేర్కొన్నారు. ఫ్యాక్టరీలు స్థాపించకపోవడం వల్ల ఈ ప్రాంత యువతకు రావలసిన ఉద్యోగ అవకాశాలు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ యువత, రైతులు, కార్మికుల హక్కుల కోసం యూత్ కాంగ్రెస్ పోరాటం కొనసాగు తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కొర్సి హరికృష్ణ యాదవ్, ఆమెర్ సోహెల్, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు దేశ నలుమూలల నుండి వచ్చిన నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

దేశాభివృద్ధికి జనగణన అత్యంత కీలకం

-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ ప్రతినిధి, మార్చి 16. (నినాదం): భారత జనాభా గణన - 2027 కి సంబంధించి, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో జనగణన ప్రక్రియ కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. అధికారులు చేపట్టే జనగణన ఆధారంగానే ప్రభుత్వం ప్రజలకు అవసరమయ్యే పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన, ఇతర ప్రజా ప్రయోజనాల రూపకల్పనలో జనగణన ప్రక్రియ ఆధారం అని అన్నారు. దేశాభివృద్ధికి దిక్సూచిలా నిలిచే జనాభా గణన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికా రులను ఆదేశించారు. జనగణన ప్రక్రియకు సంబంధించి, గృహాల గుర్తింపు, జనగణన వివరాల నమోదులో తప్పులకు తావు ఉండకూడదని పేర్కొన్నారు. మాస్టర్ ట్రైనర్లు అందించే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని వివరించారు. ఎటువంటి సందేహాలు ఉన్నా మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. జనగణన ప్రక్రియను బాధ్యతగా నిర్వర్తించి, విజయవంతం చేయాలన్నారు. మాస్టర్ ట్రైనర్లు అధికా రులకు జనగణనకు సంబంధించి అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.

భూమి కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

వలిగొండ, మార్చి 16 (నినాదం): గౌరెల్లి, ఛత్రీస్ ఫుడ్ పైవే రోడ్డు నిర్మాణానికి భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయమైన నష్ట పరిహారం అందజేయాలని మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో రోడ్డు నిర్మాణం భూ నిర్వాసులతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ దాసిరెడ్డిగూడెం, మల్లేపల్లి, ప్రొద్దుటూరు, ఎద్దులగూడెం, రెడ్లరేపాక, లోతుకుంట, వర్కట్ పల్లి, సంగెం గ్రామాల్లో కోల్పోతున్న రైతులకు మార్కెట్ విలువకు మూడింతలు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని, రైతులకు అన్యాయం చేసే చర్యలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకొని భూములు కోల్పోతున్న రైతుల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు పనుమటి మమత నరేందర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, పల్సం రమేష్, రాపోలు గోపి, రైతులు మల్ల రవీందర్, భీమిడి మల్లారెడ్డి, మల్ల సత్యనారాయణ, నారి రమేష్, కోనపురి శ్రీశైలం, దేవరపల్లి భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

మంచిర్యాల, మార్చి 16 (నినాదం): ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతంలో గల ఆదర్శ పాఠశాలలు సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఆహారం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. బాలికల వసతి గృహంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయా లని అధికారులకు సూచించారు. అనంతరం హాజీపూర్ మండలం గుడిపేట లోని చందనాపూర్ లో గల పట్టణ ఆవాస పాఠశాలను సందర్శించి పాఠశాలలో చేపట్టిన అదనపు గదులు, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వంటశాలను సందర్శించి విద్యార్థుల ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
KALYANDURG
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
19.06.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground Floor, Survey No.433-2, Mudigallu Road, Kalyandurgam, Anantapur District, Andhra Pradesh State, Pin - 515761.
Phone No - 08497220350, 09188903076, 08138912131.
Email id : mgkal2617@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
KURNOOL - PULA BAZAR
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
19.06.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground Floor, D.No.18/152, Nehru Road, Pula Bazar Street, Kurnool, Kurnool District, Andhra Pradesh State, Pin - 518001.
Phone No - 08518245552, 09188903098, 08138912394.
Email id : mgpul3717@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
KURNOOL - PARK ROAD
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
19.06.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Elevated Ground Floor, D.No.40/381, Vidya Nagar, Park Road, Kurnool, Kurnool District, Andhra Pradesh State, Pin - 518001.
Phone No - 08518225220, 09188903086, 08138912186.
Email id : mgpar3160@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
NANDIKOTKUR
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
18.06.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground Floor, Sy. No.380,381, D.No.11/806, Housing Board Colony, MIG No.1, Nandyal Road, Nandikotkur, Kurnool District, Andhra Pradesh State, Pin – 518401.
Phone No - 08513280334, 09188903078, 08138912140.
Email id : mgnan2619@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

చరిత్రలో తొలిసారి.. ఎన్నికల కమిషనర్‌పై

'అవిశ్వాస' అస్త్రం!

193 మంది ఎంపీల ఉమ్మడి సంతకం!

(లోక్‌సభ 130.. రాజ్యసభ 63: జ్ఞానేష్ కుమార్‌కు 193 మంది ఎంపీల 'బహిష్కరణ' నోటీసు! వ్యవస్థల పతనంపై పార్లమెంటరీ అస్త్రం: సీఈసీ తొలగింపు నోటీసు వెనుక అసలు కథ ఇదేనా?)

ఎడిటోరియల్

భారత రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు అత్యున్నత స్థాయి రక్షణలు కల్పించబడ్డాయి. ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తిని ఏ విధంగా అయితే పదవి నుండి తొలగిస్తారో, అదే తరహా అత్యంత కఠిన మైన ప్రక్రియను ఇక్కడ కూడా అనుసరించాల్సి ఉంటుంది. రాజ్యాంగంలోని నిబంధనల మేరకు ఇటువంటి తొలగింపు నోటీసును పార్లమెంటులో ప్రవేశపెట్టాలంటే లోక్‌సభలో కనీసం 100 మంది సభ్యుల మద్దతు లేదా రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యుల సంతకాలు తప్పనిసరిగా ఉండాలి. అయితే ప్రస్తుతం ప్రతిపక్షాలు ఆ కనీస సంఖ్యను భారీ మెజారిటీతో అధిగమించాయి. లోక్‌సభ నుండి 130 మంది మరియు రాజ్యసభ నుండి 63 మంది సభ్యులతో కలిపి మొత్తం 193 మంది సంతకాలతో ఈ నోటీసును సిద్ధం చేయడం వెనుక విపక్షాల మధ్య ఉన్న బలమైన ఏకాభిప్రాయం స్పష్టమవుతోంది. ఇది కేవలం ఒక సాంకేతిక ప్రక్రియ మాత్రమే కాకుండా, దేశ ఎన్నికల నిర్వహణ తీరుపై మరియు రాజ్యాంగబద్ధ సంస్థల స్వయం ప్రతిపత్తిపై ప్రతిపక్షాలకు ఉన్న తీవ్ర అసంతృప్తికి పరాకాష్టగా మనం భావించవచ్చు.

ప్రజాస్వామ్య సౌధానికి పునాది వంటి ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత లోపించిందన్న అనుమానాలు బలపడటమే ఈ అసాధారణ చర్యకు ప్రధాన కారణం.

ఈ వివాదానికి దారితీసిన నేపథ్యాన్ని పరిశీలిస్తే, గత కొంతకాలంగా ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులు ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. గతంలో నియామక కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యుడిగా ఉండేవారు, ఇది వ్యవస్థపై ప్రజలకు ఒక రకమైన నమ్మకాన్ని కలిగించేది. కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం ప్రకారం ప్రధాన న్యాయమూర్తి స్థానంలో ఒక కేంద్ర మంత్రిని చేర్చారు. దీనివల్ల నియామక ప్రక్రియలో ప్రభుత్వానిదే పైచేయి అవుతుందని, తద్వారా ఎన్నికల సంఘం తన స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోయి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించే ప్రమాదం ఉందని విపక్షాలు మొదటి నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జ్ఞానేష్ కుమార్ నియామకం కూడా ఇటువంటి ఉత్కంఠ భరితమైన మరియు వివాదాస్పదమైన పరిస్థితుల మధ్యే జరిగింది. ఈ నియామక విధానం వల్ల ఎన్నికల కమిషన్ పనితీరుపై ఉండాల్సిన నిష్పక్షపాత వైఖరి సన్నగిల్లుతోందని ప్రతిపక్ష ఎంపీలు తమ వాదనను బలంగా వినిపిస్తున్నారు. ప్రభుత్వ కనుసన్నల్లో పనిచేసే వ్యక్తులు రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉంటే, దేశంలో ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని వారు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా గత కొన్ని ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరుపై అనేక విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్నికల షెడ్యూల్ రూపకల్పన నుంచి మొదలుకొని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు వరకు కమిషన్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అధికార పార్టీ నేతలు వివాదాస్పద ప్రసంగాలు చేసినప్పుడు లేదా నిబంధనలను ఉల్లంఘించినప్పుడు నోటీసులు ఇవ్వడంలో జాప్యం చేస్తూ, అదే సమయంలో విపక్ష నేతలపై కఠినంగా వ్యవహరిస్తున్నారనేది ప్రధాన విమర్శ. దీనికి తోడు ఈవీఎంల విశ్వసనీయత మరియు వీవీప్యాట్ స్లిప్పుల పూర్తి స్థాయి లెక్కింపుపై విపక్షాలు లేవనెత్తిన సాంకేతిక సందేహాలను నివృత్తి చేయడంలో కమిషన్ విఫలమైందని వారు భావిస్తున్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా లోపాలు వంటి అంశాలను కూడా ఈ నోటీసులో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ అంశాలన్నీ క్రమంగా పోగుపడి నేడు ఏకంగా ప్రధాన ఎన్నికల కమిషనర్‌పైనే అవిశ్వాసం ప్రకటించే స్థాయికి చేరుకున్నాయి. దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే ఎన్నికల సంఘంపై ప్రజలకు సంపూర్ణ నమ్మకం ఉండాలి, కానీ నేడు ఆ నమ్మకం సడలుతుండటం ఆందోళనకరమైన పరిణామం.

రాజ్యాంగంలోని అధికరణ 124(4) ప్రకారం, నిరూపితమైన దుష్ప్రవర్తన లేదా అసమర్థత ఆధారంగానే ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను పదవి నుండి తొలగించడం సాధ్యమవుతుంది. ఈ నోటీసును ఇప్పుడు పార్లమెంటు స్పీకర్ లేదా రాజ్యసభ ఛైర్మన్ నిశితంగా పరిశీలించాల్సి ఉంటుంది. ఒకవేళ వారు ఈ నోటీసును ఆమోదిస్తే, ముగ్గురు సభ్యులతో కూడిన ఒక ఉన్నత స్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఆ కమిటీ జరిపే విచారణలో ఆరోపణలు నిజమని తేలితేనే పార్లమెంటులో దీనిపై చర్చకు మరియు ఓటింగ్ కు అవకాశం ఉంటుంది. అక్కడ కూడా ఉభయ సభల్లో విడివిడిగా హాజరై ఓటు వేసిన సభ్యులలో మూడింట రెండొంతుల మెజారిటీతో తీర్మానం నెగ్గాల్సి ఉంటుంది. ప్రస్తుత పార్లమెంటులోని సంఖ్యాబలాన్ని బట్టి చూస్తే ప్రతిపక్షాలకు ఈ స్థాయి మెజారిటీ సాధించడం కష్టమైన పనే అయినప్పటికీ, 193 మంది ఎంపీల సంతకం అనేది ప్రభుత్వానికి మరియు ఎన్నికల సంఘానికి ఒక బలమైన నైతిక మరియు రాజకీయ హెచ్చరికగా నిలుస్తుంది. ఇది కేవలం ఒక వ్యక్తిని పదవి నుండి తొలగించే ప్రయత్నం మాత్రమే కాదు, దేశంలోని ప్రతి వ్యవస్థలో పారదర్శకతను మరియు జవాబుదారీతనాన్ని డిమాండ్ చేసే ఒక చారిత్రక ఉద్యమంగా రాజనీతిజ్ఞులు దీనిని విశ్లేషిస్తున్నారు. ఈ పరిణామం భారత రాజకీయాల్లో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికింది. రాజ్యాంగబద్ధ సంస్థల నియామకాల్లో పారదర్శకత ఉండాలని, అవి ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాయకూడదని ఈ ఉదంతం మరోసారి దేశానికి గుర్తు చేస్తోంది. ఒక వ్యక్తిని పదవి నుండి తొలగించడం కంటే, ఆ వ్యవస్థపై ప్రజలకు మళ్లీ నమ్మకం కలిగించడం ఇప్పుడు ప్రధాన సవాలుగా మారింది. ఎన్నికల కమిషన్ వంటి సంస్థలు కేవలం చట్టబద్ధంగా ఉంటే సరిపోదు, అవి నైతికంగా కూడా అత్యున్నత ప్రమాణాలను పాటించాలి. ప్రతిపక్షాల ఈ అసాధారణ చర్య కేవలం ఒక తీర్మానం మాత్రమే కాదు, అది దేశ ఎన్నికల వ్యవస్థలో సమూల సంస్కరణల కోసం మరియు పారదర్శకత కోసం వినిపిస్తున్న హెచ్చరిక గంట. ప్రజాస్వామ్యానికి వెన్నెముక వంటి వ్యవస్థ నిటారుగా ఉన్నప్పుడే దేశ భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. రానున్న రోజుల్లో పార్లమెంటులో జరిగే పరిణామాలు భారత ప్రజాస్వామ్య పరిణతికి ఒక అగ్నిపరీక్షగా నిలవనున్నాయి. ఈ వివాదం కేవలం వ్యక్తులకు పరిమితం కాకుండా, వ్యవస్థలను ప్రక్షాళన చేసే దిశగా అడుగులు పడాలని దేశం ఆశిస్తోంది. ఈ చారిత్రక ఘట్టం ముగిసే సమయానికి భారత ఎన్నికల వ్యవస్థ మరింత పటిష్టంగా మారుతుందా లేదా రాజకీయ చదరంగంలో మరో పావుగా మిగిలిపోతుందా అనేది కాలమే నిర్ణయించాలి. సామాన్య పౌరుడి ఓటు హక్కుకు రక్షణ కవచంలా ఉండాల్సిన కమిషన్, రాజకీయ వివాదాలకు కేంద్ర బిందువు కావడం ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. అయినప్పటికీ, ఇంత పెద్ద సంఖ్యలో ఎంపీలు ఏకమై స్వరం వినిపించడం ద్వారా దేశంలో బలమైన ప్రతిపక్షం ఉందని, అది రాజ్యాంగ ఉల్లంఘనలను సహించబోదని స్పష్టమైన సంకేతాలను పంపింది. రాజ్యాంగ వ్యవస్థల స్వయంప్రతిపత్తిని కాపాడుకోవడం అనేది కేవలం రాజకీయ పార్టీల బాధ్యత మాత్రమే కాదు, అది ప్రతి భారతీయుడి బాధ్యత. రానున్న రోజుల్లో పార్లమెంటులో ఈ అంశంపై జరిగే వాదోపవాదాలు భారత దేశ ఎన్నికల సంస్కరణల దిశను నిర్దేశించనున్నాయి. ముగింపులో, జ్ఞానేష్ కుమార్ పై వచ్చిన ఆరోపణల నిగ్గు తేలడం ద్వారా మాత్రమే వ్యవస్థల పై ప్రజల నమ్మకం పునరుద్ధరించబడుతుంది.

వెంకగారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

అందరికీ టీకా ఔషధ ఆరోగ్య గొడుగులు పట్టలేమా!

(16 మార్చి "జాతీయ టీకా దినోత్సవం" సందర్భంగా)

"చికిత్స కన్న నివారణే మిన్న" అనే నినాదం అనాదిగా వింటూనే ఉన్నాం. ప్రాణాంతక వ్యాధులను జీవితకాలం పాటు తరిమేయగల దివ్య రక్షణ కవచంగా టీకా ఔషధాలను ప్రయోగిద్దాం, అందరికీ టీకాలను వేయించే ప్రయత్నాలు చేయడం మన కనీస భాద్యత. టీకా ఔషధాలతో వ్యక్తులు, కుటుంబాలు, పౌర సమాజం, ప్రపంచ మానవాళి అనేక వ్యాధులను కట్టడి చేయడం నిరంతర ఉద్యమంగా కొనసాగుతున్న తరుణంలో టీకాల ప్రాధాన్యాన్ని సామాన్య జనులకు వివరించడానికి ప్రతి ఏట 16 మార్చిన "జాతీయ టీకా దినోత్సవం" లేదా "నేషనల్ వ్యాక్సినేషన్ డే" పాటించుట 1995 నుంచి కొనసాగుతున్నది. తీవ్ర ప్రభావాలను చూపే అనేక భయంకర అంటువ్యాధులను కట్టడి చేయడానికి వినియోగించే అత్యంత సమర్థవంతంగా పనిచేయగల టీకా ఔషధాలు చవకగా లేదా ప్రభుత్వం చేత ఉచితంగా కూడా పంపిణీ చేయబడుతున్నాయి.

పల్స్ పోలియో ప్రోగ్రామ్ :

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, సవాళుగా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం పోలియో నిర్మూలనకు దేశవ్యాప్తంగా "పల్స్ పోలియో ప్రోగ్రామ్" ఫలితంగా భారతాన్ని పోలియో రహిత దేశంగా కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ 2014లో ప్రకటించడంతో జరిగింది. ఇదే స్ఫూర్తితో దేశ సరిహద్దుల నుంచి హెపటైటిస్, టిబి, డిప్తీరియా, పెర్ట్యుసిస్, టెటనస్, పోలియోమైలిటిస్, రోటావైరస్, జపనీస్ ఎన్సిఫలైటిస్, రుబెల్లా, న్యూమోకోకల్ వ్యాధి, మీసిల్స్ లాంటి వ్యాధులను తరిమేయడానికి భారత ప్రభుత్వం టీకాలను ఉచితంగా పిల్లలకు, గర్భిణి స్త్రీలకా అందుబాటులో ఉంచడం హర్షదాయకం. జాతీయ టీకా దినం వేదికగా టీకా ఔషధాల పట్ల అవగాహన, టీకాల పట్ల భయాలను లేదా అపోహలను తొలగించడం, టీకా ఉద్యమంలో భాగం కావడం, ప్రభుత్వ టీకా కార్యక్రమాలకు ప్రచారం నిర్వహించడం, టీకా ఉద్యమానికి తమ సేవలను అందిస్తున్న వైద్య ఆరోగ్య కార్యకర్తలను సన్మానించుకోవడం నిరంతరం కొనసాగాలి.

జాతీయ టీకా దినోత్సవం-2026 ఇతివృత్తం:

2026 జాతీయ టీకా దినోత్సవ ఇతివృత్తంగా "అందరికీ టీకాలు మానవీయ సుసాధ్యాలు" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. మారుమూల ప్రాంతాలకు సహితం టీకా ఔషధాలు అందించడం, పౌర సమాజ చేతనం, అంతర్జాతీయ స్థాయి సహాయ సహకార సమన్వయాలు కలిపించడం నిత్యం కొనసాగాలి. "అందరికీ టీకాలు సుసాధ్యం" అనే నినాదాన్ని నిజం చేసి చూపడం జరగాలి. ప్రతి ఏట 2.67 కోట్ల శిశువులకు, 2.9 కోట్ల గర్భిణి స్త్రీలకు "యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్" మాధ్యమంగా అవసర టీకాలు అందించడం కొనసాగుతున్నది. 2014లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక "మిషన్ ఇంద్రధనుస్సు" కార్యక్రమంలో భాగంగా టీకాలు దేశవాసులందరి ముంగిట ప్రత్యక్షం అవుతున్నాయి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

---

376 పరుగుల భాగస్వామ్యం...

టెస్ట్ క్రికెట్‌ను మార్చిన రోజు

ఫాలో ఆన్ నుంచి విజయం వరకు... కోల్‌కతా టెస్ట్ చరిత్ర.. 25 వసంతాల చిరస్మరణీయ కోల్కతా టెస్టు

టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఎన్నో అద్భుత మ్యాచ్‌లు జరిగినప్పటికీ, ఓటమి అంచుల నుండి అద్భుత విజయాన్ని సాధించిన కొన్ని సంఘటనలు మాత్రమే శాశ్వతంగా గుర్తుండి పోతాయి. అలాంటి చిరస్మరణీయ ఘట్టాలలో అత్యంత ప్రముఖమైనది 2001లో ఈడెన్ గార్డెన్స్ మైదానంలో జరిగిన భారత్–ఆస్ట్రేలియా టెస్ట్ మ్యాచ్. కోల్కతాలోని ప్రసిద్ధ క్రికెట్ మైదానం ఈడెన్ గార్డెన్స్ 2001 మార్చి 11 నుంచి 15 వరకు జరిగిన భారత్–ఆస్ట్రేలియా టెస్ట్ మ్యాచ్ టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యంత గొప్ప పునరాగమనాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. భారత క్రికెట్ చరిత్రలో అపూర్వమైన మలుపు తీసుకొచ్చింది. ఆ మ్యాచ్ కేవలం ఒక విజయం మాత్రమే కాదు; భారత జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచిన ఒక చారిత్రక ఘట్టంగా నిలిచింది. ఈ మ్యాచ్ భారత క్రికెట్ చరిత్రలో ఒక మహత్తర మలుపుగా నిలిచింది. అప్పటి వరకు ప్రపంచ క్రికెట్‌పై అప్రతిహత ఆధిపత్యం ప్రదర్శిస్తున్న ఆస్ట్రేలియా జాతీయ క్రికెట్ జట్టును ఓడించి భారత జట్టు సాధించిన ఈ విజయం భారత క్రికెట్‌కు కొత్త ఆత్మవిశ్వాసాన్ని అందించింది. ఓటమి అనివార్యమని కనిపించిన మ్యాచ్‌ను చరిత్రాత్మక విజయంగా మలచిన ఈ సంఘటన టెస్ట్ క్రికెట్‌లో గొప్ప పునరాగమనాల్లో ఒకటిగా శాశ్వతంగా నిలిచి పోయింది.

2001 సంవత్సరంలో భారత్‌లో జరిగిన బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ సిరీస్ ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించింది. ఆ సమయంలో ఆస్ట్రేలియా జట్టు అపూర్వమైన విజయపరంపరతో ప్రపంచ క్రికెట్‌లో అగ్రస్థానంలో నిలిచింది. వరుసగా 16 టెస్ట్ మ్యాచ్‌లను గెలుచుకుని కొత్త రికార్డు సృష్టించిన ఆస్ట్రేలియా జట్టు, భారత్ పర్యటనలో కూడా అదే దూకుడు కొనసాగించింది. ముంబైలో జరిగిన తొలి టెస్ట్‌లో భారత్‌ను10 వికెట్ల తేడాతో ఓడించి సిరీస్‌లో 1–0 ఆధిక్యాన్ని సాధించింది. తదుపరి మ్యాచ్ కోసం రెండు జట్లు కోల్‌కతాకు చేరుకున్నాయి.

కోల్‌కతాలోని చారిత్రక ఈడెన్ గార్డెన్స్ మైదానం దాదాపు లక్షమందికి పైగా ప్రేక్షకులను ఆతిథ్యం ఇచ్చే భారతదేశం లోనే అత్యంత ప్రసిద్ధ క్రికెట్ వేదిక. అలాంటి చారిత్రక వేదికలో ప్రారంభమైన రెండో టెస్ట్ మ్యాచ్ మొదటి రెండు రోజులు పూర్తిగా ఆస్ట్రేలియా ఆధీనంలోనే సాగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. కెప్టెన్ స్టీవ్ వా అద్భుత శతకం సాధించి 110 పరుగులు చేయగా, ఓపెనర్ మాథ్యూ హేడెన్ 97 పరుగులు చేసి జట్టుకు బలమైన పునాది వేశారు. భారత బౌలర్లకు ఈ ఇన్నింగ్స్‌లో ఎక్కువ అవకాశాలు లభించలేదు. అయితే భారత స్పిన్నర్ హర్భజన్ సింగ్ అద్భుత ప్రదర్శనతో 7 వికెట్లు తీసి ఆస్ట్రేలియాను అదుపులో పెట్టాడు. ఈ ఇన్నింగ్స్‌లోనే ఆయన హ్యాట్రిక్ సాధించడం భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక విశేష ఘట్టంగా నిలిచింది.

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌కు ప్రతిగా బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ తీవ్రంగా నిరాశపరిచింది. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు భారత బ్యాట్స్‌మెన్లు నిలువలేక పోయారు. కేవలం 171 పరుగులకే భారత్ ఆలౌట్ అయింది. దీంతో ఆస్ట్రేలియా జట్టుకు 274 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ వా వెంటనే భారత్‌ను ఫాలో–ఆన్ ఆడమని నిర్ణయించాడు. సాధారణంగా టెస్ట్ క్రికెట్‌లో ఫాలో–ఆన్ పరిస్థితి వచ్చినప్పుడు ఆ జట్టు ఓటమి దిశగా సాగుతుందని భావిస్తారు. కోల్‌కతా మ్యాచ్‌లో కూడా పరిస్థితి అదే విధంగా కనిపించింది.

ఫాలో–ఆన్ ఇన్నింగ్స్‌లో భారత్ ప్రారంభంలో కొంత మెరుగైన ప్రదర్శన చేసినప్పటికీ, త్వరలోనే మళ్లీ ఒత్తిడికి గురైంది. ఒక దశలో భారత్ 115 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయింది. తరువాత కెప్టెన్ సౌరవ్ గంగూలీ కూడా త్వరగా ఔట్ అయ్యేసరికి భారత్ 232 పరుగులకు నాలుగు వికెట్లు కోల్పోయింది. ఇంకా ఆస్ట్రేలియాకు భారీ ఆధిక్యం కొనసాగుతూనే ఉంది. ఆ సమయంలో మ్యాచ్ పూర్తిగా ఆస్ట్రేలియా వైపే సాగుతుందని అందరూ భావించారు.

అయితే అదే సమయంలో భారత క్రికెట్ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయే ఒక భాగస్వామ్యం ప్రారంభమైంది. క్రీజులో ఉన్న వి.వి.ఎస్. లక్ష్మణ్ మరియు రాహుల్ ద్రావిడ్ అద్భుత సహనంతో, అచంచల ధైర్యంతో బ్యాటింగ్ ప్రారంభించారు.

నాలుగో రోజు ఆటలో ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్లు దాదాపు పూర్తి రోజు పాటు వికెట్ కోల్పోకుండా నిలబడడం క్రికెట్ చరిత్రలో అరుదైన సంఘటనగా నిలిచింది. ఆస్ట్రేలియా బౌలర్లు ఎంత ప్రయత్నించినా వీరి వికెట్ పడలేదు. ఒక్కో రన్ చొప్పున మ్యాచ్ గమనాన్ని నెమ్మదిగా మార్చారు.

లక్ష్మణ్ తన కెరీర్‌లోనే అత్యుత్తమమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతని బ్యాటింగ్ కళాత్మకతకు, టైమింగ్‌కు ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు. చివరకు అతను 281 పరుగులు చేసి చారిత్రక ఇన్నింగ్స్ నమోదు చేశాడు. ఇది అప్పటివరకు భారత ఆటగాడు చేసిన అత్యధిక టెస్ట్ స్కోర్లలో ఒకటిగా నిలిచింది. మరోవైపు రాహుల్ ద్రావిడ్ కూడా అసాధారణ సహనంతో 180 పరుగులు చేసి లక్ష్మణ్‌కు అద్భుత సహకారం అందించాడు. వీరిద్దరూ కలిసి ఐదో వికెట్‌కు 376 పరుగుల అద్భుత భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ భాగస్వామ్యం మ్యాచ్ దిశను పూర్తిగా మార్చేసింది.

వీరి అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత్ 254 పరుగుల స్థితి నుంచి భారీ స్కోరు వైపు దూసుకెళ్లింది. చివరకు భారత్ 657 పరుగులకు 7 వికెట్లు కోల్పోయి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో ఆస్ట్రేలియాకు విజయం కోసం 384 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఫాలో–ఆన్ ఆడిన జట్టు ఇంత భారీ స్కోరు సాధించడం టెస్ట్ క్రికెట్ చరిత్రలో అరుదైన సంఘటన.

చివరి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా మొదట బలంగా కనిపించింది. ఓపెనర్లు మంచి ప్రారంభాన్ని అందించారు. కానీ మళ్లీ హర్భజన్ సింగ్ తన స్పిన్ మాయతో ఆస్ట్రేలియా బ్యాటింగ్ క్రమాన్ని కుదిపేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో కూడా ఆయన 6 వికెట్లు తీసి మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం సాధించాడు. కీలక సమయంలో సచిన్ టెండూల్కర్ కూడా స్పిన్ బౌలింగ్‌తో మూడు వికెట్లు తీసి జట్టుకు కీలక సహాయం అందించాడు. చివరకు ఆస్ట్రేలియా జట్టు 212 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో భారత్ 171 పరుగుల తేడాతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది.

ఈ విజయం టెస్ట్ క్రికెట్ చరిత్రలో అరుదైన ఘట్టంగా నిలిచింది. ఫాలో–ఆన్ అనంతరం మ్యాచ్ గెలిచిన సంఘటనలు ప్రపంచ క్రికెట్ చరిత్రలో చాలా తక్కువ. కోల్‌కతా టెస్ట్ మ్యాచ్ ఆ అరుదైన విజయాల్లో ఒకటిగా నిలిచింది. అంతేకాకుండా ఈ విజయం ఆస్ట్రేలియా వరుసగా 17వ టెస్ట్ విజయాన్ని సాధించాలన్న ఆశలను కూడా భగ్నం చేసింది.

ఈ మ్యాచ్ భారత క్రికెట్ చరిత్రలో ఒక మానసిక విప్లవాన్ని తెచ్చింది. అప్పటి కెప్టెన్ సౌరవ్ గంగూలీ నాయకత్వంలో భారత జట్టు మరింత ధైర్యంగా ఆడడం ప్రారంభించింది. ప్రపంచంలో అత్యంత బలమైన జట్టును ఓడించడం భారత ఆటగాళ్లలో అపారమైన ఆత్మవిశ్వాసాన్ని నింపింది. తరువాత చెన్నైలో జరిగిన మూడో టెస్ట్‌లో కూడా భారత్ విజయం సాధించి సిరీస్‌ను 2–1తో కైవసం చేసుకుంది.టెస్ట్ చరిత్రలో ఫాలో–ఆన్ తర్వాత గెలిచిన 3వ మ్యాచ్.

2001 కోల్‌కతా టెస్ట్ కేవలం ఒక క్రికెట్ మ్యాచ్ మాత్రమే కాదు; అది భారత క్రికెట్ ఆత్మవిశ్వాసాన్ని మలిచిన చారిత్రక ఘట్టం. ఓటమి అంచుల నుంచి విజయాన్ని అందుకున్న ఆ మ్యాచ్‌లో లక్ష్మణ్–ద్రావిడ్ భాగస్వామ్యం టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఎప్పటికీ చెరగని ముద్ర వేసింది. ఆ రోజు ఈడెన్ గార్డెన్స్ మైదానంలో వారు నిర్మించిన 376 పరుగుల భాగస్వామ్యం కేవలం ఒక గణాంకం మాత్రమే కాదు; అది భారత క్రికెట్ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే గర్వకారణమైన అధ్యాయం.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
9440595494

అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం

మార్చి 16... పొట్టి శ్రీరాములు జయంతి

అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరుతున్నది. మహాత్మా గాంధీతో వ్యక్తిత్వానికి ప్రభావితులై, ఉద్యోగం వదిలి దాదాపు రెండు దశాబ్దాలు శ్రీరాములు సన్నిహితంగా మెదిలారు. జాతిపిత అహింస సిద్ధాంతాన్ని విశ్వసించి, పలుమార్లు ఆచరించి.. విజయం సాధించారు. అదే మార్గంలో దీక్ష చేయాలని నిర్ణయించారు. అస్పృశ్యతకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సందర్భంగా.. తనకు ఎదురవుతున్న సవాళ్లను తెలియజేస్తూ శ్రీరాములు రాసిన లేఖకు సమాధానంగా గాంధీజీ స్వదస్తూరితో ఇచ్చిన జవాబు... 'అన్ని విధాలుగా ప్రచారాన్ని కొనసాగించు. కానీ ఇప్పుడే దీక్ష వద్దు' అని గాంధీ పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ జైలుకెళ్లిన శ్రీరాములు బీహారు వంటి రాష్ట్రాల్లో కూడా సేవలు చేశారు. అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు.

''మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి'' అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. ''ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది''. తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. ''ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు'' అని సూచించారు. కానీ, ఆయన సూచనను శ్రీరాములు అంగీకరించ లేదు. ''మద్రాసు నగర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యతను పండిట్ నెహ్రూకు అప్పగించటానికి వీలులేదు. మద్రాసు నగర పౌరులే ఆ నగరం భవిష్యత్తుని నిర్ణయించాలి. నా దీక్ష వలన మద్రాసు నగరంలోని తమిళ ప్రముఖుల్లో కొందరిలోనైనా హృదయ పరివర్తన



ఏర్పడి.. మద్రాసు నగరాన్ని కేంద్ర పాలిత రాష్ట్రంగా ఏర్పరచడానికి వారు అంగీకరించగలరని నేను నమ్ముతున్నాను. ప్రజాభీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు'' అని పేర్కొన్నారు. 1952 అక్టోబరు 19వ తేదీన తన దీక్ష ప్రారంభించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. ''మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి'' అని పేర్కొన్నారు.

దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు..

''ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. 'ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది' అని ఒక తీర్మానం కూడా ఆ సందర్భంగా ఆమోదించబడింది.''

ఆయనదీక్షను చేపట్టాక...విరమించడానికి రెండు షరతులు పేర్కొన్నారు. 1) మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం ఏర్పడటం. 2) భారత ప్రభుత్వం రాజ్యాంగం లోని 3వ ఆర్టికల్ కింద ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం. ''మరి నిర్వివాద ప్రాంతాలతో చాలామంది రాష్ట్రం కావాలంటున్నారు కదా! అంటే.. 'మనం మద్రాసు ఎందుకు వదులు కోవాలి? వేరేచోటకు వెళ్లి మట్టిలోను, ఇటుకల్లోను రూ. 15–20 కోట్లు ఎందుకు పోసు కోవాలి? ఇంత డబ్బు ఎందుకు వృధా చెయ్యాలి? త్వరగా రాష్ట్రం వస్తుందని ఉన్న హక్కు ఎవరైనా వదులు కుంటారా? అసలు ఆ మాటకు వస్తే మద్రాసుపై మనకు ఎక్కువ హక్కు ఉంది. ఇదంతా గుర్తించే ధార్ కమిటీ మద్రాసును ప్రత్యేక రాష్ట్రం చెయ్యాలని న్యాయంగా తీర్పు చెప్పింది. మన రాజధాని ఈ నగరంలో వద్దు అని అంతా అంటే నేను ఏమంటా? ఆంధ్ర రాష్ట్రపు రాజధాని వేరేచోట పెట్టుకోవచ్చు. అయితే, ఈ వ్యవహారాన్ని సామరస్యంతో పరిష్కరించుకోవాలి.'' అయితే, మద్రాసు కోసం ఎందుకు ఉపవాసం చేయటం, విడిచి పెట్టవచ్చు కదా? అని తాను అడిగానని, అందుకు శ్రీరాములు స్పందిస్తూ.. ''నేను చచ్చిపోవాలని చెయ్యడం లేదు. మనకు న్యాయమైన హక్కు ఉన్నదనటం కోసం చేస్తున్నాను. అదివస్తే సంతోషిస్తాను. రాకపోతే చచ్చిపోతాను. నేను పోతే దీన్ని సాధించటానికి ఎవరికైనా అవకాశం ఉండవచ్చు'' అన్నారని గుప్తా తెలిపారు. (ఆంధ్ర పత్రిక: 18 డిసెంబర్ 1952) ప్రకాశం పంతులు మాటల్లో చెప్పాలంటే.. ''ఉపవాసం చెయ్యడానికి ఎవ్వరూ స్థలం ఇవ్వకపోతే అట్టలు కట్టుకొని, వీధుల్లో తిరిగి ప్రాణాలైనా అర్పిస్తానన్న పట్టుదల గల మనిషి శ్రీరాములు''. ఆయనకు ఆశ్రయం ఇచ్చేందుకు బులుసు సాంబమూర్తి ముందుకు వచ్చారు. పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తేదీన బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ దీక్ష ప్రారంభించారు. 1952 అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. మద్రాసు లేకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిసెంబర్ 19వ తేదీన లోక్‌సభలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఈ మేరకు వాంఛూ కమిటీని ఏర్పాటు చేశారు. 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 2008 మే 22వ తేదీన నెల్లూరు జిల్లా పేరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

డెబ్బై ఏండ్లయినా.. సరైన రోడ్డు లేకపాయే..!!

ఇరుకు రోడ్డే దిక్కు.. అదుపుతప్పితే ప్రాణాలు హుళుక్కు..

అనాధిగా రోడ్డు లేక అవస్థలు పడుతున్న తండా వాసులు..
పంచాయతీ ఏర్పడినా మోక్షం లేని వైనం..
ప్రకటనలకే ఎమ్మెల్యే హామీ పరిమితమా..!?
దత్తత తీసుకుని వదిలేసిన కేటిపిఎస్
మా మొర ఆలకించాలని దుదియాతండా వాసుల వేడుకోలు.

ప్రయాణించాల్సి రావడంతో అధిక భారం పడుతోందని వాపోతున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి16(నినాదం): స్వాతంత్ర్యం వచ్చి దాదాపు డెబ్బై ఏండ్లు గడిచినా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని దుదియా తండాకు ఇప్పటికీ సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తండాకు వెళ్లే మార్గం కేవలం 9 అడుగుల వెడల్పుతో కేటీపిఎస్ కాలువ కట్టపై ఉండటంతో రాకపోకలు ప్రమాదకరంగా మారాయి. రెండు వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు వెళ్లడం కూడా కష్టంగా మారుతోంది. కొద్దిగా అదుపుతప్పినా ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరుకు రోడ్డు కారణంగా తరచూ వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని, మూగజీవాలు కూడా ప్రమాదాలకు గురవుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్డు పరిస్థితి మరింత దారుణంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా సరిగా చేరలేని పరిస్థితి ఉందని తండా వాసులు చెబుతున్నారు. పాలకులు మారుతున్నారే తప్ప మా సమస్య పరిష్కారం కావడం లేదని, ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

పంచాయతీ ఏర్పడినా మోక్షం లేని వైనం..

గతంలో ఈ తండా రేగళ్ల ఉమ్మడి పంచాయతీలో భాగంగా ఉండేది. 2018లో ప్రత్యేక పంచాయతీగా ఏర్పడినప్పటికీ తండాకు రోడ్డు సమస్య మాత్రం అలాగే కొనసాగుతోంది. పంచాయతీ ఏర్పడినా అభివృద్ధి పనులు జరగకపోవడంతో తండా ప్రజలు నిరాశ చెందుతున్నారు. పాలకులు మారుతున్నారు తప్ప మా గోడు తీర్చేవారు లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుదియా తండా పంచాయతీ పరిధిలోని సూర్యాతండా నుండి కరకవాడు ఆరఅండ్‌బీ రోడ్డు వరకు కలిపేలా సుమారు కిలోమీటర్ న్నర రహదారి నిర్మాణం అత్యవసరమని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ రహదారి నిర్మాణం జరిగితే తండా ప్రజలకు రాకపోకలు సులభం అవుతాయని, అత్యవసర సేవలు కూడా అందుబాటులోకి వస్తాయని వారు అంటున్నారు. పక్కనే ఉన్న పాల్వంచకు పోవాలంటే నానా తంటాలు పడాల్సి వస్తోందని, ఏదైనా పని నిమిత్తం కొత్తగూడెం పోవాలంటే దాదాపు 25 కిలోమీటర్లు

రోడ్డు సమస్య వాస్తవమే..
బానోత్ రమేష్, దుదియాతండా సర్పంచ్

మా గ్రామానికి మా చిన్నతనం నుంచి రోడ్డులేక అవస్థలు పడుతున్న మాట వాస్తవమే. ఈ రోడ్డు ఇరుకుగా ఉండడం, కేటిపిఎస్ కాలువ కట్టపైనే నిర్మించడం మూలంగా మూగజీవాలు, అర్ధరాత్రి వాహనాలపై ప్రయాణాలు సాగించడం ఇబ్బందిగా మారింది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే పాల్వంచ వెళ్లడానికి సులభంగా ఉంటుంది. ఈ రోడ్డు లేక కొత్తగూడెం వెళ్లాల్సి వస్తోంది. ఇది చాలా ప్రయాణభారంగా మారింది.

ప్రకటనలకే ఎమ్మెల్యే హామీ పరిమితమా..!?

గతంలో రేగళ్లలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ఈ రహదారి పనులు మంజూరయ్యాయని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని తండా వాసులు ఆరోపిస్తున్నారు. హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలిపారు. సూర్య తండా, దుదియా తండా, మనియా తండాలకు చెందిన దాదాపు వెయ్యి మంది ప్రజలు ఈ రహదారిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వైద్యం కోసం వెళ్లే రోగులు, రైతులు తమ వ్యవసాయ పనుల కోసం వెళ్లేవారంతా ఈ ఇరుకు మార్గం ద్వారానే ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

దత్తత తీసుకుని వదిలేసిన కేటిపిఎస్..

అదేవిధంగా గతంలో కేటిపిఎస్ ఈ తండాను దత్తత తీసుకున్నప్పటికీ అభివృద్ధి పనులు మాత్రం ముందుకు సాగలేదని గ్రామస్థులు చెబుతున్నారు. తండా అభివృద్ధి విషయంలో ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేటిపిఎస్ ప్రాజెక్టుకు వెళ్లే కిన్నెరసాని కాలువ ప్రధానంగా ఈ ఊరి గుండా పోతుండడంతో కలెక్టర్, పివో వెరిఫికేషన్ చేసిన తర్వాత 2017లో గ్రామ సభ పెట్టి ఈ గ్రామాన్ని దత్తత తీసుకుందని గ్రామస్తులు వాపోతున్నారు. కేటిపిఎస్ యాజమాన్యం కేజువల్ వర్కర్లుగా 28మందిని తీసుకుంటామని చెప్పి ఇప్పటి వరకు చేయలేదని, సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామని ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేటిపిఎస్‌కు కేవలం కూతవేటు దూరంలో ఉంటే ఈ గ్రామాన్ని పట్టించుకోలేదని పేర్కొన్నారు.

ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తండాకు సరైన రహదారి నిర్మాణం చేపట్టి ప్రజల సమస్యను పరిష్కరించాలని దుదియా తండా వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేదంటే తమ సమస్యలను పరిష్కరించేందుకు ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు.

వేసవిలో కొబ్బరి నీళ్లు
తాగడం మంచిదేనా?
నిపుణులు ఏం చెబుతున్నారంటే..

వేసవికాలంలో ఎండ వేడి నుంచి ఉపశమనం పొందడానికి చాలా మంది కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి చల్లని పానీయాలు తీసుకునేందుకు ఆసక్తి చూపుతారు. ఇందులో కొబ్బరి నీళ్లు సహజంగా స్వచ్ఛమైనది.

పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, సోడియం అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఎలక్ట్రోలైట్ల సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడతాయి.

ఇందులోని పోషకాలు అధిక చెమట, అలసట, నీరసం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. వేసవికాలంలో శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం చాలా ఉపయోగపడతాయి. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీర అవసరాలు తీర్చడంతోపాటు జీర్ణక్రియ సరిగ్గా జరిగేలా చేస్తుంది. శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. మెదడు పనితీరు కూడా మెరుగుపడుతుంది. కనుక వేసవిలో ద్రవాలతో పాటు ద్రవాలు ఉన్న ఆహారాలను తీసుకోవడం కూడా చాలా ముఖ్యం.

కొబ్బరినీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ తగ్గడంతో పాటు శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ తిరిగి అందుతాయి. ఇది సహజమైనది, ఇందులో క్యాలరీలు కూడా తక్కువగా ఉంటాయి. వేసవికాలంలో ఎండలో ఎక్కువగా తిరిగిన తరువాత కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల తక్షణ శక్తి అందుతుంది.

చెమట కారణంగా శరీరం ముఖ్యమైన ఖనిజాలను కోల్పోతుంది. కొబ్బరి నీటిని తాగడం వల్ల పొటాషియం, సోడియం, మెగ్నీషియం, క్యాల్షియం వంటి ఎలక్ట్రోలైట్స్ తిరిగి శరీరానికి అందుతాయి. శరీరంలో ద్రవసమతుల్యం పునరుద్ధరిస్తుంది.

అలాగే కండరాల నొప్పులు తగ్గుతాయి. కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయి. అలసట, చర్మంపై రాషెస్, తలనొప్పి వంటి ఎండ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. శరీర సంరక్షణ ఉత్పత్తులకు బదులు కొబ్బరి నీటిని తాగడం మంచిది.

మీ బెల్లీ ఫ్యాట్ కరిగించే
ఈ'సూపర్ స్నాక్'?

బరువు తగ్గడమంటే కేవలం ఆహారం మానేయడం కాదు, సరైన ఆహారాన్ని ఎంచుకోవడం. వేరుశనగలో ప్రోటీన్ పుష్కలంగా ఉన్నప్పటికీ, క్యాలరీల విషయంలో మఖానా ముందు వరుసలో ఉంటుంది. డయాబెటిస్, రక్తపోటు వంటి సమస్యలు రాకుండా ఉండాలంటే బరువును అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. మరి పోషకాహార నిపుణురాలు స్నేహ పరంజాపే విశ్లేషణ ప్రకారం.. మీ బెల్లీ ఫ్యాట్ కరిగించే ఆ 'సూపర్ స్నాక్' ఏది? అనే ఆసక్తికర విషయాలను తెలుసుకుందాం..

1. వేరుశనగ- శక్తికి నిధి:
వేరుశనగలో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి తిన్న తర్వాత ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తాయి, తద్వారా పదేపదే తినాలనే కోరిక తగ్గుతుంది.

వేరుశనగలో క్యాలరీలు చాలా ఎక్కువ. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు రోజుకు 5-6 గింజలు మాత్రమే తినాలి. అంతకంటే ఎక్కువ తింటే బరువు తగ్గకపోగా, పెరిగే ప్రమాదం ఉంది.

2. మఖానా - బరువు తగ్గడానికి బెస్ట్ ఛాయిస్:
మఖానాలో క్యాలరీలు, కొవ్వు చాలా తక్కువగా ఉంటాయి. బరువు తగ్గడానికి ఇది ఒక అద్భుతమైన ఆప్షన్. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, మినరల్స్ మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా, శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపుతుంది.

నిపుణుల తుది తీర్పు:
స్నేహ పరంజాపే ప్రకారం, మీరు వేగంగా బరువు తగ్గాలనుకుంటే మఖానా అత్యుత్తమ ఎంపిక. ఎందుకంటే తక్కువ క్యాలరీలతో ఎక్కువ పోషకాలను ఇది అందిస్తుంది. ఒకవేళ మీరు ఆకలిని నియంత్రించుకోవడానికి ప్రయత్నిస్తుంటే, మితంగా వేరుశనగలను కూడా తీసుకోవచ్చు.

గుర్తుంచుకోవాల్సిన చిట్కాలు:
మఖానా లేదా వేరుశనగలను నూనెలో వేయించకుండా,డ్రైరోస్ట్ చేసి తీసుకోవడం ఉత్తమం. ఏదైనా సరే అతిగా తీసుకోకుండా, మీ డైట్ లో సమతుల్యతను పాటించడం ముఖ్యం.



వడ్డీ రేట్ల కోతపై నీలినీడలు..
దిగొచ్చిన బంగారం, వెండి ధరలు

దిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు బంగారం, వెండి ధరల పైనా ప్రభావం చూపుతున్నాయి. యుద్ధం వల్ల అంతర్జాతీయంగా చమురు ధరలు భగ్గుమన్న నేపథ్యంలో ద్రవ్యోల్బణ భయాలు నెలకొన్నాయి. దీంతో ఇప్పటికిప్పుడు అమెరికా ఫెడ్ సహా కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లు తగ్గించకపోవచ్చన్న అంచనాలు ఏర్పడ్డాయి. దీనికితోడు డాలర్ విలువ బలోపేతం కావడం కూడా బంగారం, వెండి గిరాకీ తగ్గడానికి కారణం. సాధారణంగా వడ్డీ రేట్లు తగ్గినప్పుడు బంగారం, వెండికి డిమాండ్ ఏర్పడి తద్వారా వీటి ధరలు పెరుగుతాయి. వడ్డీ రేట్లు అధికస్థాయిలో ఉన్నప్పుడు డిమాండ్ నెమ్మదిస్తుంది.

ఈ క్రమంలో అంతర్జాతీయంగా స్పాట్ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 5002 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఔన్సు వెండి ధర 79 డాలర్లుగా ఉంది. డాలరుతో రూపాయి మారకం విలువ 92.38 వద్ద కొనసాగుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగానూ వీటి ధరలు తగ్గుముఖం పట్టాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో పది గ్రాముల మేలిమి పసిడి ధర రూ.1.60 లక్షల వద్ద కొనసాగుతోంది. వెండి కిలో రూ.2.58 లక్షలు పలుకుతోంది.

అటు మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలోనూ కిలో వెండి ధర మే నెల డెలివరీ కాంట్రాక్టు రూ.4,232 క్షీణించి రూ.2,55,203 పలుకుతోంది. ఏప్రిల్ కాంట్రాక్టు 10 గ్రాముల బంగారం ధర 1.5 శాతం క్షీణించి రూ.1.56 లక్షలుగా ఉంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్, బ్యాంక్ ఆఫ్ జపాన్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, పీపుల్స్ బ్యాంక్ చైనా వంటివి ఈ వారంలో వేర్వేరుగా సమావేశమై వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకోనున్నాయి. దీనిపై ట్రేడర్లు దృష్టిసారించే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా అమెరికా ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ నిర్ణయంపై ఆసక్తి నెలకొంది. మార్చి నెలలో వడ్డీ రేట్ల కోత ఉండకపోవచ్చని ఇప్పటికే మార్కెట్ అంచనా వేస్తోంది.

ఫోన్‌పేకు వార్ సెగ..
ఐపీఓ సన్నాహాలకు తాత్కాలిక బ్రేక్

వాల్‌మార్ట్ నేతృత్వంలోని ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే పబ్లిక్ ఇష్యూకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇప్పటికే సెబీ నుంచి ఆమోదం పొందినా ఈ సంస్థ లిస్టింగ్ నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేసింది. భౌగోళిక ఉద్రిక్త పరిస్థితుల వల్ల నెలకొన్న మార్కెట్ ఒడుదొడుకుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ సీఈఓ సమీర్ నిగమ్ వెల్లడించారు. మార్కెట్లలో స్థిరత్వం వచ్చాక మళ్లీ లిస్టింగ్ ప్రక్రియను ప్రారంభిస్తామన్నారు. త్వరలో పరిస్థితి సద్దుమణుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

ఫోన్‌పే డిజిటల్ పేమెంట్ యాప్ 2016లో లాంచ్ అయ్యింది. 2025 సెప్టెంబర్ 30 నాటికి 65 కోట్ల రిజిస్టర్డ్ యూజర్లు, 4.7 కోట్ల మర్చంట్లతో డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో మార్కెట్ లీడర్‌గా ఉంది. డిజిటల్ చెల్లింపులతో పాటు ఇన్సూరెన్స్ అగ్రిగేటర్‌గానూ వ్యవహరిస్తోంది. స్టాక్‌బ్రోకింగ్ యాప్ షేర్‌మార్కెట్, గూగుల్‌కు ప్రత్యామ్నాయ వేదిక ఇండస్ యాప్ స్టోర్‌ను కలిగిఉంది. ప్రస్తుతం డిజిటల్ చెల్లింపుల్లో అగ్రగామిగా ఉన్న ఈ సంస్థ.. ఐపీఓ ద్వారా రూ.10వేల కోట్లు పైనే సమీకరించాలని భావిస్తోంది. సెబీ నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ పొందింది. ఈ తరుణంలో పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా ఐపీఓకు బ్రేక్ పడింది.

ఒక్క ఫోన్‌పేనే కాదు.. మరికొన్ని ఐపీఓలు సైతం ఆలస్యం కానున్నాయి. ఇప్పటికే సుమారు 141 కంపెనీలు నియంత్రణ సంస్థల నుంచి అనుమతి పొంది లిస్టింగ్‌కు సిద్ధంగా ఉన్నాయి. ఆయా సంస్థలు సంయుక్తంగా రూ.1.64 లక్షల కోట్లు సమీకరించనున్నాయి. ఇందులో సుమారు 80 కంపెనీలకు పబ్లిక్ ఇష్యూను తీసుకురావడానికి 3 నుంచి 9 నెలల గడువు ఉంది. మార్కెట్ ఒడుదొడుకుల నేపథ్యంలో అవి ఆచితూచి వ్యవహరిస్తున్నాయి.

కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతు..
సెన్సెక్స్ 939 పాయింట్లు పైకి

ముంబయి:
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుస నష్టాల నుంచి కోలుకున్నాయి. ఓ వైపు భౌగోళిక ఉద్రిక్తతలు కొనసాగుతున్నా.. బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఆటో, ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో కదలాడిన సూచీలు.. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. దీంతో సెన్సెక్స్ కనిష్ఠాల నుంచి 1550 పాయింట్ల మేర పైకెగిసింది.

నిఫ్టీ సైతం ఇంట్రాడే కనిష్ఠాల నుంచి 2 శాతం మేర పెరిగింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ, రిలయన్స్, ఎస్‌బీఐ వంటి అధిక వెయిటేజీ కలిగిన స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. వరుస నష్టాల వేళ ఆయా స్టాక్స్ కనిష్ఠాలకు చేరడంతో ఇదే అదునుగా మదుపర్లు కొనుగోళ్లకు ఉత్సాహం చూపించారు.

సెన్సెక్స్ ఉదయం 74,415.79 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,563.92) నష్టాల్లో ప్రారంభమైంది. ఆరంభంలో లాభనష్టాల మధ్య కదలాడిన సూచీ.. ఆఖరి గంటలో భారీగా లాభపడింది. ఇంట్రాడేలో 75,805.27 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 938.93 పాయింట్ల లాభంతో 75,502.85 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 257.70 పాయింట్ల లాభంతో 23,408.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 92.42గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎటర్నల్ స్టాక్స్ ప్రధానంగా లాభపడ్డాయి. బీఈఎల్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీ ఎయిర్‌టెల్, ఎన్టీపీసీ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 104 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4980 డాలర్ల వద్ద ట్రేడయింది.

జీరో పర్మిషన్..ఎంతో మధురం.!

రామ్ నరేష్ నగర్‌లో రాలుతున్న కాసులు

అక్రమ నిర్మాణాలను పట్టించుకోని అధికారులు

కూకట్‌పల్లి, మార్చి 16 (నినాదం) : రామ్ నరేష్ నగర్ ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలో ఉంటుంది. ఈ ప్రాంతం వివిధ కారణాలవల్ల ఇప్పటికి మున్సిపల్ ఆధీనంలో లేదు. తత్ఫలితంగా ఇక్కడ నిర్మాణాలకు అధికారులు అనుమతులు ఇవ్వరు. ఇలాంటి పరిస్థితిలో ఈ కాలనీలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు. ఒకవేళ నిర్మిస్తే అది అక్రమ నిర్మాణమే అవుతుంది. దీనిని కూడా అధికారులు తమ అవినీతికి అనుకూలంగా మార్చుకుంటున్నారు. అనుమతులు లభించే ప్రాంతానికి ధీటుగా ఇక్కడ నిర్మాణాలు జరుగుతుంటాయి. ఇందుకు అధికారుల సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి. ఫలితంగా లంచాల రూపంలో వారి జేబులు నిండుతుంటాయి. ఈ జీరో పర్మిషన్ నిర్మాణాలు అంటే అధికారులకు ఆ విధంగా ఎంతో మధురంగా మారాయి. అధికారులు మారినప్పుడల్లా ఇక్కడ అక్రమ నిర్మాణాలు నిలిపివేసేందుకు చర్యలు తీసుకుంటారని పలువురు భావిస్తారు. ఆ దిశగా అధికారులకు వినతులు కూడా ఇస్తారు. ఇప్పుడు ఏకంగా ఈ ప్రాంతం నూతనంగా ఏర్పడిన ఆల్విన్ కాలనీ సర్కిల్లోకి వచ్చింది. పునర్విభజన తర్వాత సర్కిళ్ల పరిధి తగ్గింది. దీంతో అధికారుల పర్యవేక్షణ పెరిగేందుకు అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో రామ్ నరేష్ నగర్ లో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడుతుందని అందరూ భావించారు. అయినా పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదు. గతంలో ఇది కూకట్ పల్లి సర్కిల్ లో ఉండేది. అప్పుడు టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారిగా మధు ఉన్నారు. విభజన తర్వాత కూడా కూకట్ పల్లి, ఆల్విన్ కాలనీ సర్కిల్ లకు యస్ఓగా అతనే విధులు నిర్వహిస్తున్నారు. ఇది అతనికి మరింత కలిసి వచ్చినట్లుంది. ఆల్విన్ కాలనీకి డిప్యూటీ కమిషనర్ గా చాముండేశ్వరి వచ్చినప్పటికీ ఆమె ఈ ప్రాంతానికి కొత్త. టౌన్ ప్లానింగ్ ఏసిపి సురేందర్ రెడ్డి దీనితో పాటు శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని నూతనంగా ఏర్పాటైన మాదాపూర్ సర్కిల్ కు కూడా బాధ్యతలు నిర్వహిస్తారు. దీంతో అతను పూర్తిస్థాయిలో ఇక్కడ సమయం కేటాయించలేకపోతున్నారు. వెరసి సెక్షన్ అధికారి మధు ఇష్టారాజ్యంగా మారింది. కేవలం ఇతను అక్రమ నిర్మాణాల వద్ద వసూళ్లు చేయడం కోసమే పని చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వ్యక్తిగత సంపాదనకు ఇచ్చిన ప్రాధాన్యత ఉద్యోగ ధర్మానికి ఇవ్వడం లేదని బహిరంగ చర్చ. ఇందులో భాగంగానే రామ్ నరేష్ నగర్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తుంది. ఎలాంటి అనుమతి లేకుండా ప్లాట్ నెంబర్ 42 లో ఐదు అంతస్తులు, పెంట్ హౌస్ భవనం నిర్మితమవుతుంది. దీనిపై ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కావున ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మితమవుతున్న రామ్ నరేష్ నగర్ లోని నిర్మాణాలపై విచారణ జరిపి వాటిని నిలిపివేసే దిశగా చర్యలు తీసుకోవాలని పరువులు కోరుతున్నారు. వీటికి అధికారికంగా అన్ని తానే అయ్య నడిపిస్తున్న టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి మధు పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విస్తృతోపన్యాసం

మల్కాజిగిరి, మార్చి 16(నినాదం): మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విస్తృతోపన్యాసం కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించడం, విషయ పరిజ్ఞానాన్ని విస్తరించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బండి రాజు అన్నారు. ఈ కార్యక్రమానికి హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఆచార్య ఎస్. నర్సయ్య పాల్గొని ద్వితీయ సంవత్సరం లైఫ్ సైన్సెస్ విద్యార్థులకు గామిటోజెనిసిస్ అనే అంశంపై విస్తృతంగా ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా గామిటోజెనిసిస్ ప్రక్రియ, ప్రజనన వ్యవస్థలో దాని ప్రాధాన్యం, గామీట్ల నిర్మాణం, జీవుల జీవన చక్రంలో వాటి పాత్ర వంటి అంశాలను సులభంగా వివరించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని పలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అనంతరం జంతుశాస్త్ర విభాగాధిపతి గుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలపై లోతైన అవగాహన పొందడానికి ఇలాంటి విస్తృతోపన్యాసాలు ఎంతో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో కూడా విభాగం తరఫున ఇలాంటి శాస్త్రీయ కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.

వీధి వ్యాపారులకు అవగాహన సదస్సు

చేగుంట, మార్చి 16 (నినాదం): చేగుంట మండల ప్రజా పరిషత్, చేగుంట కార్యాల యంలో నందు, పీఎం స్వానిదిపై వీధి వ్యాపారులతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు యందు వీధి వ్యాపారులకు దశలవారీగా 15000 నుండి 50000 వరకు తక్కువ వడ్డీకి రుణాలు అందించడం జరుగుతుంది రాబోయే 15 రోజులు ఐకెపి సిబ్బంది, ద్వారా సర్వే చేసి వారి వివరాలను సేకరించడం జరుగుతుందని, ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు, వినియోగించు కోవాలని, ఎంపీడీవో చెన్నారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ పి ఎం ఎ పి డి పిడి హనుమంత రెడ్డి, ఎల్ డి ఎం చారి, ఎంపీడీవో చిన్నారెడ్డి, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఐకెపి సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు, పాల్గొనడం జరిగింది.

చలివేంద్రం ప్రారంభం

కుత్బుల్లాపూర్, మార్చి 16 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి ఎక్స్ రోడ్స్ వద్ద వాసవి క్లబ్ బాచుపల్లి, శ్రీ ఆర్యవైశ్య సంఘం బాచుపల్లి సంయుక్త ఆధ్వర్యంలో చలివేంద్రం, ఉచిత మజ్జిగ కేంద్రం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రాలు మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయడం వలన బాటసారులకు వాహనదారులకు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఇలాంటి చలివేంద్రాలను ఏర్పాటు చేయడానికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు మరింతమంది ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎ105గా గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి, అల్లాడి మహేష్, కొలన్ వీరేందర్ రెడ్డి , కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ కృష్ణ రెడ్డి,సంగమేశ్వర్, రాఘవేంద్ర, సుధాకర్, శ్రీకాంత్, శ్రీరామ్, ప్రభాకర్, వీరేష్, శ్రీనివాస్, నితేష్, కార్తిక్, ప్రశాంత్ పాల్గొన్నారు.

జనగణన 2027 పథకాల అమలు దేశ అభివృద్ధికి మూలం

కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్, మార్చి 16(నినాదం): ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో జన గణన 2027 నిర్వహణపై జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు(ఛార్జీ అధికారులు) 3 రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం లో సోమవారం కలెక్టర్ దీపక్ తివారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన గణన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు శిక్షణ కార్యక్రమం లో పూర్తి అవగాహన కలిగిస్తుందని అన్నారు. జిల్లాస్థాయిలో జన గణన 2027 సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. జన గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్‌లిస్టింగ్,హౌస్ ఎన్యూమరేషన్), గృహాల గణన నిర్వహించబడుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ఈ దశ మే 11, 2026న ప్రారంభమై జూన్ 9, 2026 వరకు కొనసాగుతుందని, రెండవ దశలో జనాభా గణన,పాపులేషన్ ఎన్యూమరేషన్, ప్రక్రియ ఫిబ్రవరి 2027లోనిర్వహించ బడుతుందని, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని అన్నారు. ఈ సంవత్సరం జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అంటే ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా గృహాల గణనలో ఇంటి నిర్మాణం (కచ్చా పక్కా,తదితర,) ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్ ఫోన్ , కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల అధికారుల బాధ్యతలను వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని డైరెక్టేట్ ఆఫ్ ప్లానింగ్ శాఖ జనాభా లెక్కల అధికారులు శ్రీకాంత్ నాయక్, వంగ పండు గీత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జన గణన,హౌస్ లిస్టింగ్,ఎన్యూమరేషన్ చేయడం శిక్షణ లో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మాంగీ లాల్ ,తాండూర్ డి ఆర్ ఓ అనిత ,ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, అన్ని మండలాల తహసీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

కాప్రా, మార్చి 16 (నినాదం) : బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ అధ్యక్షుడు కొమ్మగల్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు, హామీలను అమలు చేయడంలో విఫలమైందని



నిరసిస్తూ నాచారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిత్యానంద్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్ (దిశా సభ్యులు) మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గొప్ప గొప్ప హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి ప్రజల తరపున పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కింది హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఆసరా, వితంతు పెన్షన్‌ను 4000కు పెంచాలి వికలాంగుల పెన్షన్‌ను 6000కు పెంచాలి, నిరుద్యోగ భృతి 4000 ఇవ్వాలి, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 ఇవ్వాలి, ఇందిరమ్మ గృహ నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలి. విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వాలికల్యాణ లక్ష్మి 1 లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాలి రైతు భరోసా మరియు ఇతర ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు, కాటిపల్లి రవీందర్ రెడ్డి, కాంటెస్టెంట్ కార్పొరేటర్ అనిత పద్మారెడ్డి, గోపాల్ గౌడ్, మోహన్ రెడ్డి, ప్రకాశ్, అంజి ఉదయ్ కిరణ్ రెడ్డి, పాదం వెంకటేష్, ప్రతాప్ రెడ్డి,నవీన్ గౌడ్, నవీన్ రెడ్డి, దయా గౌడ్, బాలు, వెంకటేశ్వర్లు, రమేష్ గౌడ్,మంజు వాని, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఉత్సవాలు

అమీన్‌పూర్, మార్చి 16 (నినాదం): అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని జానకంపేట్ గ్రామంలో నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఉత్సవాల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ వి. ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆదర్శ్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జానకంపేట్ మాజీ సర్పంచ్ పండు యాదవ్, కిష్టారెడ్డిపేట్ మాజీ సర్పంచ్ కృష్ణ, వడిగేపల్లి మాజీ సర్పంచ్ మల్లేష్, బీఆర్ఎస్ యువ నాయకులు మాణిక్ యాదవ్,సాయి కృష్ణ, శివ మరియు ఇతర స్థానిక నాయకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బేటీ బచావో బేటీ పడావో పథకం ప్రాముఖ్యతపై అవగాహన

జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి

సంగారెడ్డి బ్యూరో, మార్చి 16 (నినాదం): నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, మహిళా సాధికారత కేంద్రం సహకారంతో బిబేటీ జన్మోత్సవ కార్యక్రమంలి సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పుట్టిన ఆడ శిశువులను గౌరవిస్తూ బేటీ జన్మోత్సవ కిట్లను మరియు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. బాలిక జననాన్ని ఆనందంగా జరుపుకోవడం ద్వారా సమాజంలో బాలికల పట్ల గౌరవ భావన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేటీ బచావో బేటీ పడావో పథకం ప్రాముఖ్యతపై కూడా అవగాహన కల్పించడంతో పాటు, పని చేసే ప్రదేశాల్లో మహిళలపై జరిగే లైంగిక వేధింపులను నివారించేందుకు రూపొందించిన పోష్ (పోష్) చట్టం గురించి సమగ్రంగా వివరించారు. అలాగే బేటీ జన్మోత్సవం సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి ముఖ్య మాట్లాడుతూ, బాలికల రక్షణ, విద్య మరియు సాధికారతకు ప్రభుత్వం అమలు చేస్తున్న బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం ఎంతో కీలకమని తెలిపారు. బాలిక పుట్టినప్పటి నుంచి ఆమెకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తు మరింత మెరుగుపడుతుంది అని పేర్కొన్నారు. అదేవిధంగా పని చేసే ప్రదేశాల్లో మహిళల భద్రతను కాపాడటానికి పోష్ చట్టం ఎంతో ముఖ్యమని వివరించి, మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు మరియు మహిళలకు అవసరమైన వైద్య సేవలు, రక్షణ మరియు సదుపాయాలను సమయానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడటం తమ ముఖ్య బాధ్యతగా భావిస్తూ అన్ని రకాల సదుపాయాలను అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. నారాయణఖేడ్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ శ్రీమతి సుజాత మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన పోషకాహారం, గర్భధారణ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు మరియు చిన్నపిల్లల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. పిల్లలను క్రమం తప్పకుండా పరిశీలించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రీజినల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనురాధ, నారాయణఖేడ్ సబ్ ఇన్‌స్పెక్టర్ మొగులయ్య కానిస్టేబుల్, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ పాండు

సంగారెడ్డి బ్యూరో, మార్చి 16 (నినాదం): ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అదనపు కలెక్టర్ పాండు అన్నారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి కలిసి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. భూమి సమస్యలు, పింఛన్లు, సంక్షేమ పథకాలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ ... ప్రజల నుండి ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే అర్జీలు , పిర్యాదులు ,వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 57 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. అందిన ప్రతి వినతిని నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపించామని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని వాటికి తక్షణమే పరిష్కారం చూపాలని అధికారుల కు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు , ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

గన్వాడీ టీచర్ల అక్రమ అరెస్టులు సరికాదు

సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాస్కర్

దుబ్బాక, మార్చి 16 (నినాదం): సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో అంగన్వాడీ టీచర్లను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాస్కర్ తీవ్రంగా ఖండించారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు గత 50 సంవత్సరాలుగా పేద ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ వారికి ఇప్పటికీ సరైన చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు రూ.18,000 వేతనం పెంచుతామని, పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. 24 రోజుల సమ్మె వేతనాలు, డైర్మెంట్ బెనిఫిట్స్, మినీ టీచర్ల ఎరియర్స్, పిఆర్సి ఎరియర్స్ తదితర బకాయిలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండడంతో అంగన్వాడీ ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఖాళీ పోస్టుల భర్తీ సహా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్ఈపీ--2020 విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తీర్మానం చేయాలని కోరారు. రాష్ట్రంలో తీసుకొచ్చిన 2026 విద్యా విధానాన్ని సవరించాలని, మార్చి 16 నుండి అంగన్వాడీ కేంద్రాలకు ఒకపూట బడి అమలు చేయాలని తెలిపారు. మే 1 నుండి 31 వరకు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు ఒకేసారి పూర్తి నెల సెలవులు అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.1 లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్ వెంటనే చెల్లించాలని కోరారు. ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ అమలు చేయాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైమరీ పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించాలని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, విజయలక్ష్మి, యశోద, సుజాత, రత్న, నాయకులు ఎం.డి. సాజిద్ పాల్గొన్నారు.

రైతు భరోసా నిధుల విడుదలలో జాప్యం వద్దు

చేనుకు చేవ రైతుకు రొక్కం..

రైతు భరోసా నిధులు

టీఆర్పిఎస్ ఆధ్వర్యంలో

15వ విడత అన్నదాన కార్యక్రమం

జవహర్ నగర్, మార్చి 16 (నినాదం): చేనుకు చేవ రైతుకు రొక్కం రైతు భరోసా నిధులేనని టిఆర్పిఎస్ అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 22న రైతు భరోసా నిధులు విడుదల చేయాలని, గతంలో మూడుసార్లు ముఖ్యమంత్రి రైతు భరోసా నిధుల విడుదల విషయంలో మాట తప్పారని, ఈసారి మాట తప్పక రైతు భరోసా నిధులను విడుదల చేయాలని ఆమె కోరారు. తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం 15వ విడత రైతు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూడిసెంబర్ మాసంలో విడుదల కావలసిన రైతు భరోసా నిధులు మార్చి నెల వచ్చినా విడుదల కాకపోవడంతో సాగుకు పెట్టుబడి కోసం రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ముఖ్యమంత్రి రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని మూడుసార్లు మాట ఇచ్చారని కానీ రైతు భరోసా నిధులు విడుదల కాలేదని తెలిపారు. వచ్చే బడ్జెట్లో రైతు సంక్షేమం కోసం పెద్ద ఎత్తున కేటాయించాలని భవాని కోరారు. అనంతరం తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అనేకమంది బాధితులు తమ సమస్యల పరిష్కారంకోసం వస్తుంటారని అటువంటి వారి కోసం ఎంతోకొంత సహకారం అందించాలని ఉద్దేశంతో ప్రతి సోమవారం తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం సుమారు 100 మందికి అన్నదానం అందిస్తున్నామని దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే మరి కొంతమందికి అన్నదానం అందిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో దావత్ అరుణ్, అంబాల విష్ణు, మల్లేష్, రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయ రహదారి 563 నిర్మాణం వేగవంతం చేయాలి

పెండింగ్ అంశాలు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం

కరీంనగర్, మార్చి 16(నినాదం): కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు భారత జాతీయ రహదారి సంస్థ వరంగల్ ప్రాజెక్టు సంచాలకులు భరద్వాజ్, రెవెన్యూ డివిజనల్ అధి కారి మహేశ్వర్ తదితర అధికారు లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ అంశాలను అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వరంగల్ నుండి కరీంనగర్ వరకు సుమారు 89 శాతం పనులు పూర్తయ్యాయని, ఈ ఏడాది జూలై 31 నాటికి నిర్మాణా న్ని పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టు కున్నట్లు ప్రాజెక్టు సంచాలకులు తెలిపారు. మిగిలిన పనులు వేగంగా పూర్తి చేసేందుకు భారత జాతీయ రహదారి సంస్థ మరియు రెవెన్యూ అధికారులు సమన్వయంతో భూసేకరణ తదితర సమస్యలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. కొత్తపల్లి, హుస్నాబాద్ రహదారి పను లపై సమీక్ష కొత్తపల్లి చిగురుమామిడి, హుస్నాబాద్ నాలుగు వరుసల రహదారినిర్మాణ పనుల పురోగతిపై కూడా కలెక్టర్ చిత్రా మిశ్రా రోడ్లు, భవనాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. భూసేకరణ, విద్యుత్ స్తంభాల తొలగింపు, పునర్నిర్మాణం వంటి అంశాలపై రెవెన్యూ, పంచా యతీ, రోడ్లు-భవనాల శాఖ, విద్యుత్ శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని పేర్కొంటూ, ఈ ప్రాజెక్టు పురోగతిని ప్రతి వారం సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. సమా వేశంలో రోడ్లు-భవనాల శాఖ ఈఈ నరసింపాచారి, డీఈ రాజశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటిని వృధా చేస్తే సహించేది లేదు

ప్రతి నీటి బొట్టును కాపాడాల్సిన బాధ్యత మనదే..
వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి...
మున్సిపల్ సిబ్బంది సమావేశంలో చైర్మన్ ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట,మార్చి 16 (నినాదం): జమ్మికుంటమున్సిపల్ పరిధిలో ప్రతినిత్యం మిషన్ భగీరథ నీటిని అందిస్తున్నామని కొంతమంది ఆ నీటిని వృధా చేస్తున్నారని ఇకపై నీటిని వృధా చేస్తే సహించేది లేదని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎండీ ఆయాజ్ తో కలిసి వార్డు ఆఫీసర్స్, వాటర్ సప్లై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, చాలాచోట్ల తాగడానికి నీరు లేక ప్రజల అవస్థలు పడుతున్నారని జమ్మికుంట పట్టణ ప్రజలు మాత్రం స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీటిని వృధాగా పోనిస్తున్నారని ఈ విషయం మా దృష్టికి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఇకపై నీటిని వృధా చేస్తే సహించేది లేదని పట్టణ ప్రజలు ఈ విషయంపై సహకరించాలని కోరారు. మీకు మిషన్ భగీరథ నీరు అవసరం ఉన్నంత వరకు వాడుకొని అవసరం లేకుంటే దానికి బిరడ బిగించుకోవాలని అప్పుడే నీటి వృధా ఆగుతుందని తెలిపారు. చాలామంది వారికి అవసరం ఉన్న వరకు వాడుకొని ఆ పైపులు రోడ్డుపై వదిలేస్తున్నారని మరి కొంతమంది వాహనాలను కడుగుతూ నీటిని వృధా చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని తెలి పారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి వృధాను అరికట్టాలని సిబ్బంది అప్రమ త్తంగా ఉంటూ అలాంటి వారిని గుర్తించి వారికి తెలియజేస్తూ పైపులకు డమ్మీలు పెట్టాలని తెలిపారు. మున్సిపాలిటీలో ఉన్న మేడ్జ్ విలేజిలైన ఆబాది జమ్మికుంట ధర్మారం రామన్న పల్లె కొత్తపల్లి గ్రామాలలో నీటి ఇతడు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజిరెడ్డి ఏఈ వికాస్ సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ 30వార్డుల వార్డు ఆఫీసర్స్ వాటర్‌సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జంతు జనన నియంత్రణ కేంద్రం పనులు వేగవంతం చేయాలి

కుక్కల కోసం కెనెల్స్‌ను 38 నుంచి 100కు పెంచాలని అధికారులకు ఆదేశాలు: మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్, మార్చి 16(నినాదం): కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో బొమ్మకల్‌లో నిర్మాణంలో ఉన్న జంతు జనన నియంత్రణ కేంద్రం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన 5వ డివిజన్ పరిధిలోని బొమ్మకల్ ప్రాంతాన్ని అధికారులతో కలిసి సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. కేంద్రంలో కల్పిస్తున్న వసతి సౌకర్యాలు, జంతు జనన నియంత్రణ శస్త్రచికిత్సలకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి పూర్తి స్థాయి సదుపాయాలతో కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రస్తుతం కుక్కల కోసం ఏర్పాటు చేసిన 38 కెనెల్స్‌ను 100కు పెంచేలా చర్యలు తీసుకోవాలని, అదనంగా 62 కెనెల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మేకల వెంకటేష్, బండ రమణారెడ్డి, పశువైద్య అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, ఆరోగ్య అధికారి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి ఎన్నికలపై దర్యాప్తు చేయాలి..

అడిషనల్ కలెక్టర్‌కు బీజేపీ వినతి

ధర్మపురి మార్చి 16(నినాదం): ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో ఈ వినతి అందజేశారు. ఈ సందర్భంగా గాజు భాస్కర్ మాట్లాడుతూ, ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేసినప్పటికీ ఎన్నికల ప్రక్రియలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఓటర్ లిస్టులో తీవ్ర గందరగోళం ఉందని జనవరి 29న తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లకు, అలాగే జనవరి 9న జరిగిన లోకల్ బాడీ సమావేశంలో అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోకుండా ఎన్నికలు నిర్వహించారని విమర్శించారు. ఒక వార్డులో ఉండాల్సిన ఓట్లు ఇతర వార్డుల్లో నమోదవడం వంటి లోపాలను పలుమార్లు ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్ర మంత్రివర్యుడు, ధర్మపురి ఎమ్మెల్యే అండదండలతో అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించారు. పోలింగ్ రోజు బ్యాలెట్ బాక్సుల్లో ఉన్న పోలింగ్ స్లిప్పుల్లో ఒకే వ్యక్తి వేసినట్లు అనిపించే ఓట్లు పెద్ద సంఖ్యలో కనిపించాయని, అవి అధికార పార్టీకి అనుకూలంగా ఉన్నాయని కౌంటింగ్ ఏజెంట్లు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఇది ఎన్నికల ప్రక్రియపై తీవ్ర అనుమానాలకు తావిస్తున్నదని అన్నారు. ఈ అంశాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని, అక్రమాలు రుజువైతే సంబంధిత అధికారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు తిరుమందాన్ సత్యనారాయణ, సంఘి మాధవ్, బీజేవైఎం నాయకులు మండలజీ సూరజ్, పుదరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

అపర భద్రాద్రి హుండీ ఆదాయం రూ.3,85,202

జమ్మికుంట, మార్చి 16 (నినాదం): అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఆరు నెలల హుండీ లెక్కిం పు సోమవారం నిర్వహించారు. సీతారామచంద్రస్వామి హుండీ ఆదాయం 3,85 202 వచ్చినట్లు ఆలయ చైర్మన్ రామారావు పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు సత్యనారాయణ, కార్యనిర్వహణ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేష్, కిరణ్ ,చిరంజీవి రామ్ రెడ్డి, నగేష్ ,గోపాల్ రెడ్డి కిషన్ రెడ్డి ,మధుకర్ రెడ్డి, రాజేందర్ ,నారాయణరెడ్డి తో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యం

బాధితుల సమస్యలు స్వయంగా ఆలకించిన కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్,మార్చి16(నినా దం): సమస్యల పరిష్కారం కోసం ఎంతోదూరం నుంచి వచ్చే ప్రజలకు అధికారులు అండగా నిలవాలని కలెక్టర్ చిత్రామిశ్రా సూచించారు. ప్రజా వాణిలో అందేవినతి పత్రాల పరిష్కారానికి అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ సభాగృహంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించి వారి సమస్యలను ఓపికగా విన్నారు. తక్షణమే పరిష్కారం సాధ్యమైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారు లకు సూచించగా, సమయం పట్టే అంశాలపై సంబంధిత శాఖలు అవస రమైన చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. వృద్ధులు, దివ్యాంగుల వద్దకు స్వయం గా వెళ్లి వారి వినతులను స్వీకరించిన కలెక్టర్, వాటిని పరిశీలించి త్వరిత గతిన పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితుల్లో భరోసా నింపుతూ, దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి న్యాయం చేయా లని సూచించారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై మొత్తం 290 వినతి పత్రాలు అందాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, కరీంనగర్ రెవెన్యూ విభాగాధికారి కే. మహేశ్వర్, హుజురాబాద్ రెవెన్యూ విభాగాధికారి రమేష్ బాబు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు.. ప్రజలకు మాయమాటలు

వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలు రెండున్నరేళ్లైనా నెరవేరలేదని ఆరోపణ
బీజేపీ నేత బొంతల కళ్యాణ్ చంద్ర విమర్శ

కరీంనగర్, మార్చి 16(నినాదం): గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, కేంద్ర చలనచిత్ర సెన్సార్ బోర్డు సభ్యుడు బొంతల కళ్యాణ్ చంద్ర విమర్శించారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం తిమ్మాపూర్ మండల బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రజలకు హామీ ఇచ్చిందని, అయితే రెండున్నరేళ్లు గడిచినా వాటిని అమలు చేయ లేకపోయిందన్నారు. అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిపై దాటవేత ధోరణి అవలంబిస్తోందని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి హామీలు అమలు కాలేదని ఆయన పేర్కొన్నారు. రైతు భరోసా పథకాన్ని కూడా సరైన విధంగా అమలు చేయకుండా రైతులకు అనేక నిబంధనలు విధించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు రూ.15 వేల సహాయం ఇస్తామని చెప్పి దాన్ని రూ.12 వేలకే పరిమితం చేయడం రైతాంగానికి మోసమని విమర్శించారు. యువ వికాస పథకం అమలు కాలేదని, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, అంతర్జాతీయ పాఠశాలల ఏర్పాటు వంటి హామీలు కనిపించడంలేదన్నారు. చేయూత పథకం, పెన్షన్ల పెంపు వంటి హామీలు కూడా నెరవేరలేదని, రూ.4000 పెన్షన్ ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, స్థలం ఉన్నవారికి రూ.5 లక్షలఆర్థిక సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం వంటి హామీలు కూడా అమలు కాలేదన్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని కూడా తూతూ మంత్రంగా అమలు చేస్తున్నారని విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రఅసంతృప్తి పెరుగుతోందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ గ్యారెంటీల అమలుకు బీజేపీ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు చింతం శ్రీనివాస్, బూట్ల శ్రీనివాస్,కొయ్యడ శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణ్, పాశం రాఘవరెడ్డి, బోనాల మోహన్, దురిశెట్టి రమేష్, ఎలుకపెల్లి స్వామి, గొట్టుముక్కల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులపై తక్షణ చర్యలు తీసుకోండి

మేయర్ కొలగాని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్, మార్చి 16(నినాదం): కరీంనగర్ నగరపాలక సంస్థలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యంతో పరిష్కరించాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 24 దరఖాస్తులు అందగా, అందులో ఇంజినీరింగ్ విభాగానికి 3, పట్టణ ప్రణాళిక విభాగానికి 12, ఇందిరమ్మ పథకానికి 1, పారిశుద్ధ్య విభాగానికి 2, ఆదాయ విభాగానికి 6 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మేయర్, కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి పెండింగ్ లేకుండా ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల అక్రమ వసూళ్లపై కలెక్టర్‌కు ఫిర్యాదు

జమ్మికుంట,మార్చి 16 (నినాదం) : జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు అక్రమ వసూలు చేస్తున్నారంటూ జిల్లా కలెక్టర్కు మొగిలిపాక లక్ష్మణ్ గండి చంద్ర మోహన్లు ఫిర్యాదు చేశారు. కోరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయిం పులో అక్రమ వసూళ్లపై ఇందిరమ్మ కమిటీ సభ్యులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ అధికారితో పాటు డిపిఓ కు ఆదేశాలు జారీ చేశారు. వారు మాట్లాడుతూ కోరపల్లి గ్రామానికి కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన లిస్టును సైతం తమకు చూపెట్టడం లేదని అక్రమ వసూళ్లపై తగు చర్యలు తీసుకొని నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలంటూ స్థానికంగా ఉన్న నాయకులు చొరవ తీసుకొని అక్రమ వస్తువులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండ..

ఆత్మ కమిటీ చైర్మన్ జంగాపల్లి ఐలయ్య

హుస్నాబాద్, మార్చి 16 (నినాదం): రాష్ట్రంలోని రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 22వ తేదీన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు భరోసానిధులు రైతుల ఖాతాల్లోకి విడుదల చేయాలని నిర్ణయించడం పట్ల అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతన్న సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎప్పటికీ భరోసాగా ఉంటుందని సాగు నుంచి కోత వరకు అన్ని దశల్లో అండగా నిలుస్తుందని గత ప్రభుత్వం వలె కాకుండా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రతి హామీని నెరవేరుస్తుంది రైతు భరోసా నిధులు విడుదల ద్వారా వ్యవసాయ రంగానికి భరోసా నివడమేనని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం నుండి లబ్ధి చేకూరుతుందని. సిద్దిపేట జిల్లా నర్మెట నుండి మొదటి విడతగా 70 లక్షల మంది రైతులకు ఎకరం వరకు 3,590 కోట్ల నిధులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా బదిలీ చేయనున్నారు. మరో 20 రోజులకు 2,650 కోట్ల రూపాయలను మొత్తంగా 1,50 కోట్ల ఎకరాలకు సంబంధించి తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాల్లో జమ కానున్నాయని, ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జమ్మికుంట మిని లెదర్‌పార్క్‌ను ప్రారంభించండి

లీడ్ క్యాప్ ఎండికి వినతి పత్రం అందజేసిన సొసైటీ నాయకులు

జమ్మికుంట, మార్చి 16 (నినాదం) : జమ్మికుంట మినీ లెదర్ పార్క్ వెంటనే ప్రారంభించాలని మలుపు చర్మకారుల వెల్ఫేర్ సొసైటీ సంఘం గౌరవ అధ్యక్షులు ఆరెపల్లి రాజేందర్ ములుగు రాజు ఆదేశాల మేరకు అధ్యక్షులు రామంచ రాజారాం కమిటీ సభ్యులతో కలిసి లిడ్ క్యాప్ ఎండి ప్రశాంత్ కుమార్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా వచ్చిన ఎండి ప్రశాంత్ కుమార్ జమ్మికుంట మినీ లెదర్ పార్కును సందర్శించగా చర్మకారుల అభివృద్ధి కొరకు పార్కును వెంటనే ప్రారంభించాలని అందులో ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించి మాస్టర్ ట్రైనర్స్ కు ఉపాధి పొందేలా చూడాలని వినతి పత్రం అందజేశామన్నారు ఎండి ప్రశాంత్ కుమార్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రారంభించేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మడిపల్లి రమేష్ జన్న కొండయ్య గంగారపు శ్యాము చిట్యాల మొగిలి ఈదునూరి సరోజన మడిపల్లి లక్ష్మి మడిపల్లి సమ్మక్క తోపాటు సభ్యులందరూ పాల్గొన్నారు.

పాల వ్యాన్ బోల్తా.. తప్పిన పెను ప్రమాదం

హుస్నాబాద్,మార్చి16 (నినాదం): హుస్నా బాద్ మండల పరిధిలోని జిల్లెల్లగడ్డ గ్రామ సమీపంలో సోమ వారం ఉదయం పాల వ్యాన్ బోల్తా పడింది. ఉదయం సమ యంలో బోల్తా పడడంతో పెను ప్రమాదం తప్పింది. పాలవ్యాన్లో ప్రయాణిస్తున్న ఇద్దరికీస్వల్పగాయాలయ్యాయి. హుజురాబాద్ నుండి హుస్నా బాద్‌కి సరఫరా చేసే సమ యంలో ఈ ప్రమా దం చోటుచేసుకుంది. నేషనల్ హైవే పై సరైన సూచికల బోర్డ్స్ లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు స్పందించి ప్రమాద సూచికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

బ్రాహ్మణులపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

ధర్మపురి,మార్చి16(నినాదం): బ్రాహ్మ ణులపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపిస్తూ తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామెల్‌పై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మపురి పట్టణ, మండల బీజేపీ శాఖల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే మందుల సామెల్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఎస్సీ కార్పొరేషన్ పదవి ప్రమాణ స్వీకారం సందర్భంగా వేద ఆశీర్వచనం చేసిన బ్రాహ్మణులపై ఎమ్మెల్యే మందుల సామెల్ అనుచిత పదజాలం ఉపయోగించారని బీజేపీ నాయకులు ఆరోపించారు. వెంటనే ఆయన బ్రాహ్మణ సమాజానికి, హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్, మండల అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్ కుమార్, ప్రధాన కార్యదర్శులు కామెర ప్రభాకర్, తిరుమందాన్ సత్యనారాయణ, సంగి మాధవ్, యువమోర్చా నాయకులు కోడుగంటి కిరణ్, మండలజీ సూరజ్, సోమిశెట్టి శివసాయి, ఆనందాసు నవీన్, అప్పం శ్రీనివాస్, శ్యామ్‌రావు నాగులు, మైదం రాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జి కాసెట్టి హరీష్, పులిశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో పొట్టి శ్రీ రాములు జయంతి

హుస్నాబాద్, మార్చి 16 (నినాదం): అమరజీవి పొట్టి శ్రీ రాములు జయంతి వేడుకలు సోమవారం వాసవిక్లబ్ హుస్నా బాద్ గ్రేటర్,వనితక్లబ్ హుస్నా బాద్‌ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్ పర్సన్ నూక సంపత్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షుడు వనపర్తి వంశీ, ప్రధాన కార్యదర్శి కంభంపాటి సందీప్,కోశాధికారి గౌరిశెట్టిరవితేజ,వనిత క్లబ్ అధ్యక్షురాలు చొల్లేటి లత, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి మమత, కోశాధికారి మల్యాల రాధిక తదితరులు పాల్గొన్నారు.

దారు సలాం మసీద్ కు మైక్ సెట్ అందించిన ఆరో వార్డు కౌన్సిలర్

జమ్మికుంట, మార్చి 16 (నినాదం) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆరో వార్డులో ఉన్నటువంటి దారుసాలెం మసీద్ కు వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ మైక్ సెట్‌ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలకు అతి పవిత్రమైన పండగ రంజాన్ అని అలాంటి పండుగ సందర్భంగా వారు ప్రార్థనలు చేసుకోవడానికి నూతన మైక్ సెట్ అందించడం జరిగిందని తెలిపారు. ముస్లింలు రంజాన్ పండగ సందర్భంగా ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షలు ఉంటారని వారికి అతి పెద్ద పండుగ రంజాన్ ను సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా ఉండడం సంతోషంగా ఉందని భవిష్యత్తులో కూడా ఇలాగే ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం మసీదు పెద్దలు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ దంపతులను ఆశీర్వదించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మసీద్ మత పెద్దలు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఆర్మీ జవాన్ రమేష్ యాదవ్...

బాధితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత...
అభినందించిన గ్రామస్తులు

జమ్మికుంట, మార్చి 16 (నినాదం): వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల శ్రీరామ్‌కు కొంతకాలం క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స కోసం ఇప్పటికే దాదాపు రూ.12 లక్షల వరకు ఖర్చు కావడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. సాధారణ పరిస్థితుల్లోనే జీవనం సాగించే ఈ కుటుంబానికి వైద్య ఖర్చులు భారంగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట మండలం కొరపెల్లి గ్రామానికి చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ గుండబోయిన రమేష్ యాదవ్ మానవత్వం చాటుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు స్వయంగా వారి ఇంటికి వెళ్లి, నేరెళ్ల శ్రీరామ్‌కు తన వంతుగా రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీరామ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. రమేష్ యాదవ్ చూపిన మానవత్వానికి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. కష్టసమయంలో సహాయం చేసి ఆర్మీ జవాన్ గొప్ప మనసు చూపారని ప్రశంసించారు.

పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ ఘన సన్మానం

మల్లాపూర్, మార్చి 16 (నినాదం): ప్రజా పాలన ప్రగతి పాలనలో భాగంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను కొత్త దాంరాజ్ పల్లి గ్రామ సర్పంచ్ ఎగ్యారపు లింబాద్రి సోమవారం సన్మానించారు. గ్రామంలో శుభ్రతను కాపాడేందుకు వారు చేస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. గ్రామ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమని, వారు నిత్యం గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నారని సర్పంచ్ కొనియాడారు. గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ బద్దం హరీష్ రెడ్డి, వార్డు సభ్యులు బద్దం రాంచందర్ రెడ్డి, ఎగ్యారపు సంతోష్, మామిడి రాజేందర్, ఇల్లెందుల కాంతయ్య, అందే గంగారాం, కాటిపల్లి ప్రవళిక, పొలాస లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

పట్టణ ప్రజలకు మజ్జిగ వితరణ ...



జమ్మికుంట, మార్చి 16 (నినాదం): పత్యేక రాష్ట్ర సాధకుడు ఆర్యవైశ్య ముద్దుబిడ్డఅమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను జమ్మికుంట పట్టణంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ దగ్గర పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన వాసవి క్లబ్ అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్, ప్రధాన కార్యదర్శి రేణిగుంట రాజు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 41 రోజు ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్రాన్ని సాధించిన ఘనత శ్రీరాములు ది అని వారి దీక్ష పట్టుదల మరువలేని వని వారి సేవలు గుర్తు చేస్తూ కొనియాడారు. ఆయన జయంతిని పురస్కరించుకొని పట్టణ ప్రజలకు మజ్జిగ చల్లటి మంచినీళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది . ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్ ప్రధాన కార్యదర్శి రేణికుంట రాజు కోశాధికారి అయితు శ్రీనివాస్ జోన్ చైర్ పర్సన్ అయితు రమేష్ ఐపిసి గంప సురేందర్ జిల్లా గో సేవ కోఆర్డినేటర్ రావికంటి నీలకంఠం జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ అయిత సుధాకర్ వాసవి క్లబ్ సభ్యులు యాదవ్ శ్రీధర్ అల్లాడి వీరన్న గౌరిశెట్టి యుగేందర్ తో పాటు పలువురు వ్యాపారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

మహిళలు స్వయం ఉపాధితో

ఆర్థికంగా బలోపేతం కావాలి

కలెక్టర్ బి .చంద్రశేఖర్

మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్

బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్లగొండ ప్రతినిధి మార్చి 16(నినాదం): మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం కావాలి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోఅల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మరియు తెలంగాణ మైనారిటీస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, మేయర్ ల చేతుల మీదుగాఇందిరా మహిళా శక్తి పథకం కింద 40 రోజులపాటు కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 56 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. నల్గొండకు 1152 కుట్టుమిషన్లు వచ్చాయని, మొదటి విడతన 56 మందికి 100 శాతం సబ్సిడీతో ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. 10,000 రూపాయల విలువ గల కుట్టు మిషన్ తో పాటు, ఎలక్ట్రికల్ మిషన్ ను మహిళలకు పంపిణీ చేస్తున్నామని ,తక్కినవి విడతలవారీగా పంపిణీ చేస్తామని తెలిపారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో కుట్టు మిషన్లు కావడం జరిగిందని, ఇందిరా మహిళా శక్తి కింద 40 రోజులపాటు శిక్షణ తీసుకొని మిషన్లు పొందిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెట్విన్ ద్వారా కుట్టుమిషన్లతో పాటు, ఇతర కోర్సులలో శిక్షణ ఇస్తున్నారని, వాటిని కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి లు, కార్పొరేటర్లు పాల్గొన్నారు

వివోఏలకు కాంగ్రెస్ ఇచ్చిన 20 వేల వేతనం హామీ అమలు చేయాలి

నల్లగొండ ప్రతినిధి మార్చి 16(నినాదం) : తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రకారం 20 వేల వేతనం వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం, తెలంగాణ ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర వివోఏలకు మేం అధికారంలోకి వస్తే 20వేల కనీస వేతనాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. యూనియన్ జిల్లా అధ్యక్ష చిలుముల దుర్గయ్యా పి సులోచన మాట్లాడుతూ గ్రామ సంఘం పుస్తక నిర్వహణ కోసం ఎంపిక చేసిన వివో ఏ లకు నేడు అనేక ఆన్లైన్ పనులు చేయిస్తూ తీవ్రమైన పనిభారానీ మోపుతున్నారని ఆరోపించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి లకపక రాజు, ఎస్ కే బషీర్, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ప్రతిభ చాటాలి

నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ మనోహర్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 16 (నినాదం) : మహిళలు వ్యవసాయ, పారిశ్రామిక, వ్యాపార, ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తూ మెరుగైన ప్రతిభ చాటాలని నాబార్డ్ మహబూబ్ నగర్ క్లస్టర్ జిల్లా అభివృద్ధి మేనేజర్ మనోహర్ రెడ్డి అన్నారు. సోమ వారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో నాబార్డ్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మంజుల అధ్యక్షతన మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ క్లస్టర్ జిల్లా అభివృద్ధి మేనేజర్ మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చట్ట సభల్లో కూడా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారి హాజీరా బేగం మాట్లాడుతూ మహిళలు ఆత్మగౌరవంతో జీవిస్తూ ఉద్యమిత్వ లక్షణాలను కలిగి ఉండి స్వయం సమృద్ధిని సాధించాలని, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కోరారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఈ సృష్టిలో సాధించలేనిది ఏదీ లేదని, దేనినైనా సాధించే శక్తి సామర్థ్యా లు మహిళలకు సొంతమని కొనియాడారు. మహిళ శక్తి స్వరూపిణి అని ఈ సంద ర్భంగా ఆమె పునరుద్ఘాటించారు. ఎక్కడైతే స్త్రీలు పూజించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, సమాజంలోని ప్రతి ఒక్కరూ మహిళల పట్ల గౌరవభావంతో ఉండాలని సూచించారు. మహిళల అభ్యు న్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు. అనంతరం సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న మహిళలు చిన్నమ్మ తామస్, హాజీరా బేగం, ఐసిడిఎస్ సుధా, గ్రామ మహిళా సర్పంచ్ మంజుల, మహిళా రైతులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రా మ మహిళా సంఘం సభ్యులకు నాబార్డ్ అధికారులు శాలువాలతో సన్మానించి వారి కి బహుమతులు అందించారు.ఈ కార్యక్ర మంలో గ్రామ ప్రజలు, రూరల్ డెవల ప్మెంట్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

అమరచింత మార్చి 16 నినాదం: 6 గ్యారెంటీలను అమలు చేయాలని జాబ్ క్యాలెండర్ అమలు పరచాలని, వికలాంగులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు 4 వేల పింఛన్ అమలు చేయాలని, మున్సిపల్ కార్యాలయం ముందు బిజెపి నాయకులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు.బిజెపి రాష్ట్ర కమిటీ అధ్యక్షుల పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రంలో సాధారణ ఎలక్షన్ లో అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను ఆరు గ్యారెంటీలను పేరుమీద ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజాపాలన పేరు మీద రెండు సంవత్సరాల పూర్తయిన కూడా ఇప్పటివరకు ఏ ఒక్క హామీ అమలు కాలేక ఏ పథకము అమలు చేయలేక ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసిస్తూ రేవంత్ రెడ్డి కొన్ని మతాల ను బలపరుస్తూ పబ్బం గడుపుకు నేందుకే పూటకొక మాట మాట్లాడుతూ తన గుంపు మేస్త్రి విధానాన్ని బయట పెడుతున్నాడని అమరచింత మండల అధ్యక్షురాలు మంగ లావణ్య ఆరోపించారు.జిల్లా ఉపాధ్యక్షులు ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ మేరవ రాజు మాట్లాడుతూ 420 హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 420 విధానాన్ని అవలంబిస్తుందని తన మోసపూరిత వాగ్దానాలతో అటు నిరుద్యోగుల నుండి ఇటు వృద్ధులను కూడా మోసం చేస్తూ పింఛన్లను ఇవ్వలేక అటు రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పిఎఫ్ లు ఇవ్వలేక రాష్ట్రంలో ఉన్న ఓటర్లను ప్రజలను మోసం చేస్తూ మోసకారి మాటలతో పబ్బం గడుపుతుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మరాఠీ అశోక్ పదో వార్డు కౌన్సిలర్ పారుపల్లి ఉషన్న, 9వ వార్డు బిజెపి కౌన్సిలర్ విధ విష్ణువర్ధన్, క్యామ భాస్కర్,విజయ్ యాదవ్ రామలింగం,బూత్ అధ్యక్షులు టైలర్ నరసింహ, తోకలి వెంకటేష్, బాల్ కుమార్, మేరవ అనిల్, వీరన్న గౌడ్ అజంతా తిరుమలేష్,అజంతా వెంకటేష్, పారిపల్లి గోవర్ధన్,చింతన్న పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు

యువత బానిసలు కావద్దు

కమలాపూర్ మార్చి 16 (నినాదం) : ప్రజలు యువత, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని స్థానిక సి ఐ పి నవీన్ అన్నారు.వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో పోలీస్ కళా బృందం ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సి ఐ నవీన్ మాట్లాడుతూ యువకులు గంజాయి డ్రగ్స్,గుట్కా మత్తు పదార్థాల బారిన పడవద్దని అన్నారు.గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని తెలిపారు. అదేవిధంగా చదువు, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, బాల కార్మికులు సమస్యల కోసం డయల్100 సమాచారం అందించాలని తెలిపారు. ముసలి తల్లితండ్రులను కుమారులు మంచిగ చూసుకోవాలని తెలిపారు.గ్రామాల్లో సి సి కెమెరాలు పని చేసే విదంగా చూసుకోవాలన్నారు. కళాబృందం వారు పలు సామాజిక అంశాలపై పాటల ద్వార, సైబర్ క్రైమ్స్, బెట్టింగ్ ఆప్స్ పై నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వలిగే కల్యాణి యుగంధర్,కళాబృందం సభ్యులు హెడ్ కానిస్టేబుల్స్ విలియమ్, వెంకటేశ్వర్లు,కానిస్టేబుల్ పూల్ సింగ్, హోంగార్డ్స్ శ్రీనివాస్,స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు

ప్రతి రైతు చేయించుకోవాలి

కమలాపూర్ మార్చి 16 (నినాదం) : ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకో వాలని మండల వ్యవసాయ అధికారి బి వేణు జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త నరేష్ తెలిపారు.మండలంలోని గూడూరు రైతు వేదికలో సోమవారం ఆత్మ సౌజన్యంతో రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకి ప్రకృతి వ్యవసాయం సాగు, నానో యూరియా వాడకము దాని విధానము పై వివరించారు. భూసార పరీక్షల యొక్క ప్రాముఖ్యత ప్రకృతి వ్యవసాయం సాగుపై తెలిపారు. ప్రకృతి వ్యవసాయం సాగు నీమాస్త్రం మరియు అగ్ని అస్త్రశీ వాడకము విధానం గురించి తెలిపారు. మండల నానో యూరియా వాడకం,యూరియా అధికంగా వాడటం వల్ల పైరులో వచ్చే పురుగులు తెగులు గురించి తెలిపారు.అదేవిధంగా భూసార పరీక్షలు ప్రతి ఒక్క రైతు చేయించుకొని దానికి తగిన పోషకాలను ,ఎరువులను వాడుకొని నేల యొక్క ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రతినిధి కమలాపూర్ వ్యవసాయ సహకార సంఘము ముఖ్య కార్య నిర్వహణ అధికారి సురేష్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రశాంత్, ప్రతాప్ ,రైతులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ తల్లి జాతరలో

మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి, మార్చి 16(నినాదం) : మండల పరిధిలోని కుర్మేడు ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ నాయక్ సోమవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, భిల్యా నాయక్, లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చెన్నమ్మ లాలయ్య, మాజీ ఎంపిటిసి శ్వేత శ్రీశైలం గౌడ్,అండేకార్ అశోక్, ఉజ్జిని విద్యాసాగర్ రావు,నాదిరి రమేష్, కేతావత్ కిషన్ నాయక్, బీమయ్య, శ్రీకాంత్,నాదిరి శ్రీశైలం, జైపాల్ నాయక్,మోతిరాం, చిన్ను తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతతో పనిచేసే

కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం

సంస్థాగత వ్యవస్థను ప్రక్షాళన చేసినందుకు అధిష్టానం నిర్ణయం

ఉన్నత స్థాయి వారికి గ్రామస్థాయిలోనే నిర్ణయ అభిప్రాయాలకు కేంద్ర బిందువు

పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై చర్యలు ఉంటాయి

వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 16 (నినాదం) : నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, భవిష్య త్తులో ఏ ఒక్కరికైనా పార్టీ పదవులు కట్టబెట్టే ప్రయత్నాలల్లో గ్రామస్థాయిలో గ్రామ కమిటీ అధ్యక్షుని అభిప్రాయాన్ని నిర్ణయం మేరకే పదవులు దక్కుతాయని వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి అన్నారు. అమరచింత మండల కేంద్రంలోని మండల అధ్యక్ష పట్టణ అధ్యక్షుల కార్యవర్గానికి సంబంధించిన ఎన్నిక ప్రక్రియకు సంబంధించి సోమవారం అమరచింత పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయ సమీపంలో ఏర్పాటుచేసిన సమావేశానికి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శివసేన రెడ్డి మాట్లాడు తూ, కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం హర్నిశలు శ్రమించే నాయకుని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క కార్యకర్త నిబద్ధతగా పనిచేయాలని అన్నారు. రానున్న రోజుల్లో మండల అధ్యక్షుడు పెద్దదిక్కుగా ఉండబోతున్నారన్నారు. పార్టీ సంస్థాగత , గ్రామ, మండల, బూతు స్థాయిలో ఉండే పదవులు కీలకంగా మారబోతున్నాయన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ సమర్థవంత నాయకులను ప్రతిపాదించుకొని ప్రజలకు సేవలు చేయించుకోవాలన్నారు. అయితే పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన ఏ ఒక్కరిని పార్టీ ఉపేక్షించ బోదని త్వరలో వారికి నోటీసులు అందుతాయని తదనంతరం పార్టీ క్రమశిక్షణ క్రమశిక్షణ ణచర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ మునిసిపల్ చైర్ పర్సన్ సువర్ణ రవి, వైస్ చైర్మన్ రాధ అరుణ్, మండల పట్టణ అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి అరుణ్ కుమార్ , జింక రవి, రమేష్ ముదిరాజ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి నందిమల్ల సర్పంచ్ రాజేందర్ రెడ్డి, ధర్మపురం శ్రీను మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారి, చంద్రమౌళి, పాండు సాగర్, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల ఫిర్యాదులను

పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ ప్రతినిధి మార్చి 16(నినాదం) : ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రతి ఫిర్యాదును సమగ్రంగా విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజల వినతులను స్వీకరించారు. సుమారు 30 మంది బాధితులు తమ సమస్యలను ప్రత్యక్షంగా వివరించారు.గ్రీవెన్స్ డే సందర్భంగా భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు సహా పలు అంశాలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. ప్రజలు తెలిపిన సమస్యలను జిల్లా ఎస్పీ గారు విని, సంబంధిత పోలీస్ అధికారులకు వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలని

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

అమరచింత మార్చి 16 (నినాదం): రైతు భరోసా విడుదల చేయాలని మొక్క జొన్న చెరుకు పంటకు మద్దతుల కల్పించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు కే రాజన్న మాట్లాడుతూ రైతులను ప్రభుత్వాలు సకాలంలో ఆదుకోకపోవడంతో మరింత ఆర్థిక ఇబ్బందులు కూరుకుపోతున్నారని ఆరోపించారు యాసంగి సీజన్ ముగుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని ఆరోపించారు అలాగే మద్దతు ధర లేక మొక్కజొన్న, చెరుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి సకాలంలో రైతులకు రైతు భరోసా వేయాలని డిమాండ్ చేశారు. అలాగే మొక్కజొన్న, చెరుకు రైతులకు మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐచెందుకు అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య ఉపాధ్యక్షులు వాసారెడ్డి రాజు వెంకటన్న మన్యం నాగేంద్రం కురుమన్న శ్రీను మైలా రాములు వెంకటయ్య పాల్గొన్నారు

అక్రమ నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు

కోదాడ,మార్చి 16(నినాదం): అనంతగిరి మండలంలోని వెంకట్రాంపురం ఇందిరమ్మ కాలనీలోని ఖాళీ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని సర్పంచ్ జయరాజు, కార్యదర్శి నాగలక్ష్మి హెచ్చరించారు. అక్రమ కట్టడాలపై కలెక్టర్‌కు ఫిర్యాదులు అందడంతో, ఎంపీడీవో హరిసింగ్ నాయక్ ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు.

నేరాల నియంత్రణకై

సీసీ కెమెరాలు ఏర్పాటు

డోర్నకల్ /మరిపెడ మార్చి 16(నినాదం): ఎస్పీ డాక్టర్ శబరీష్ సూచనతో స్పందించిన సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గాలి వారిగూడెం గ్రామంలో 8 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశా రు.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, పంచా యతీ కార్య దర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సూచనమేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన గాలివారిగూడెం సర్పంచ్ నారెడ్డి కవితసుదర్శన్ రెడ్డి ని ఎస్సై వీరభద్రరావు అభినందించారు.మిగతా గ్రామాలు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు రావాలని కోరారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన చాలా వరకు దొంగతనాలు కూడా అరికట్ట వచ్చని,ఏదైనా అనాధికార సంఘట నలు జరిగితే గుర్తించడానికి సులభంగా ఉంటుందన్నారు.

సిసి రోడ్ల నిర్మాణానికి

భూమి పూజ చేసిన బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

అమరచింత, మార్చి 16, (నినాదం) : ఆత్మకూరు మండల అభివృద్ధి ధ్యేయంగా పాలమూరు ఎంపీ డీకే అరుణ ఎంపి నిధుల నుంచి గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించేందుకు ఎన్ఆర్ఈజీఎస్ నుండి నిధులు మంజూరు అయ్యాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండల పరిధిలోని గ్రామాలకు 25 లక్షల సిసి రోడ్లు మంజూరు కావడంతో పిన్నంచర్ల మేడపల్లి, కత్తెపల్లి, రేజింతల. గ్రామాలకు సిసి రోడ్లు మంజూరు కావడంతో వాటి శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి హాజరయ్యారు. లక్ష్మీకాంత్ రెడ్డి గ్రామాలలో పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ మండల సూరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ గారు, ఆనంద్, జిందె శ్రీనివాసులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆంజనేయులు ముదిరాజ్ , బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోజ్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఉప సర్పంచ్ ఎల్లన్న, గ్రామ సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు, వృద్ధులకు

ప్రతినెల శనివారం ప్రత్యేక ప్రజావాణి

నల్లగొండ ప్రతినిధి మార్చి 16 (నినాదం): ఇకపై దివ్యాంగులు, వృద్ధులకు ప్రతి నెల చివరి శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.ఈనెల 28 నుండి ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమ వారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి పిర్యాదులను స్వీకరించారు. ప్రజాపాలన -ప్రగతిప్రణాళిక అమలులో భాగంగా ఈనెల 6 నుండి 15 వరకు పరిశుభ్రత ,ఫైళ్ల పరి ష్కారం చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి జిల్లా అధికారులందరూ వివరాలను స్ప్రెడ్ సీట్లో నివేదిక సమర్పించాలన్నారు.ఏప్రిల్ 2 న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహించనున్న దృష్ట్యా ప్రతి అధికారి వారి శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి గ్రామపంచాయతీ వారిగా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను ఎంపీడీవోలకు నివేదికలను సమర్పించాలని, ఈ నివేదికలను గ్రామసభలలో చదివి వినిపించాలని ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్లు బయో మైనింగుకు చర్యలు తీసుకోవాలని , బయో మైనింగ్ కింద పనులు ప్రారంభించేందుకు ఇది వరకే ఏజెన్సీలను నిర్ణయించడం జరిగిందని, ఏజెన్సీలకు అవసరమైన స్థలం, నీరు, ఇతర సదుపాయాలను ఈ వారంలోగా కల్పించాలన్నారు. నగర అభివృద్ధికి గతంలో ప్రభుత్వం ప్రతి మున్సిపాలిటీ 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి పనుల వారిగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ, చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

జ్యూడిషియల్ కమిటీని

మాత్రమే ఒప్పుకుంటాం

వలిగొండ, మార్చి 16 (నినాదం): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను గుర్తించడానికి జ్యూడిషియల్ కమిటీని వ సా (త ఎ) ఉద్యమకారులు ఒప్పుకుంటా రని, కానీ రాజకీయం లేదా అప్పటి టీజేఏసీ నాయకులతో కమిటీ వేస్తే ఉద్యమకారులు నష్టపోయే ప్రమాదం ఉన్నదని, అలాంటివి కా కుండా జ్యూడిషియల్ చట్టబద్ధత కలిగిన కమి టీని మాత్రమే ఉద్యమకారులను గుర్తించడానికి వేయాలని మలిదశ ఉద్యమ కారుడు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ డిమాండ్ చేశారు.

అభివృద్ధే లక్ష్యంగా దూసుకెళ్తున్న 6వ వార్డు కౌన్సిలర్

-అభివృద్ధి, ప్రజలకు సేవ చేయాలనే తపన
-విద్యార్థులపై మమకారం సొంత డబ్బులతో సహకారం
-గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటున్న కౌన్సిలర్

బాకం సాయి కిరణ్

సుల్తానాబాద్, మార్చి 16(నినాదం): 6వ వార్డు అభివృద్దే తన లక్ష్యమని వార్డు కౌన్సిల ర్ బాకం సాయికిరణ్ స్పష్టం చేశారు. తనను గెలి పించిన ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. రాజకీయమంటే వ్యా పారం కాదని ప్రజలకు అం దు బాటులో ఉంటూ సేవ చేయాలనే సంకల్పంతో గెలిపించిన ప్రజల సమస్యలు ఎక్కడ ఉన్న అక్క డికి వెళ్లి పరిష్కారం చూపే దిశగా తన వంతు ప్ర యత్నాలు చేస్తున్నాడు. సోమవారం సుల్తానాబా ద్ మున్సిపల్ కేంద్రంలోని ఆరో వార్డులో 99 వ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భా గంగా నర్సయ్యకుంట రోడ్డుకు అడ్డంగా ఉన్న చె ట్లను జెసిపి సహాయంతో మున్సిపల్ సిబ్బంది తొలగించారు.అంతేకాకుండా చీకటి పడితే రోడ్లపై నడవడానికి స్ట్రీట్ లైట్లు లేకపోవడంతో మున్సిప ల్ సిబ్బందిచే లైట్లు అమర్చారు. అలాగే వార్డ్ లో ని ప్రాథమిక పాఠశాల గోడలకు తన సొంత డబ్బు లతో (దాదాపు 30వేల రూపాయలు) అందమైన ఆర్ట్స్ వేయించడం, ఆటలాడే విద్యార్థులకు స్పో ర్ట్స్ డ్రెస్సులు అందజేసి మనసున్న నాయకుడిగా పేరుపొందుతున్నాడు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ, తనను భారీ మెజార్టీతో గెలిపించిన ఆ రో వార్డు ప్రజల రుణం తీర్చుకుంటానని సాధ్యమై నంత వరకు సేవచేయడమే నా లక్ష్యమని అన్నా రు. సమస్యల పరిష్కారానికి ము న్సిపల్ చైర్ ప ర్సన్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా నివారించేందుకు చర్య లు చేపడతానని అన్నారు. భవిష్యత్తులో ఆదర్శ వార్డుగా తయారు చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాతరి దేవేందర్ కుమార్, ఆరెప ల్లి సుహాన్ రాజ్, ఆరేపల్లి కిరణ్, ఆరేపల్లి హేమన్ రాజ్, మామిడిపల్లి శ్రీకాంత్, కొండ్ర ప్రణయ్, దుర్గ య్య, రాహుల్ వినయ్, తో పాటు ఉపాధ్యాయు రాలు సునీత శ్రీను వార్డు ప్రజలు తదితరులు పా ల్గొన్నారు.

అంబటి కవిత్వం సామాజికమైనది

పుడమిని ముద్దాడిన పొద్దు పుస్తకావిష్కరణ

నిర్మల్ ప్రతినిధి, మార్చి 16.(నినాదం): అంబటి కవిత్వం సామాజికమైనదని,నేటి సమాజాన్ని చైతన్యపరిచే పుస్తకం "పుడమిని ముద్దాడిన పొద్దు" అని పలువురు వక్తలు పేర్కొన్నారు. 89 కవితాశీర్షికలతో అంబటి నారాయణ ఈ పుస్తకములో ముద్రించారని, సామాజిక సాంస్కృతిక కళా తాత్వికపరమైన కవిత్వం ఈ పుస్తకములో దాగి ఉందని అన్నారు.ప్రతిరోజు సూర్యుడు ఉదయించకముందే అంబటి కవిత్వం వాట్సఫ్ సమూహాలలో ప్రత్యక్షమవుతుందని అన్నారు.మానవీయ విలువలు, సామాజిక విలువలు,నైతిక విలువలు ఈ పుస్తకములో ఉన్నాయని అన్నారు.అనునిత్యం ఉదయాన్నే ఓ కొత్త కవితతో అంబటి పలకరించగలడని అన్నారు. వస్తువులో వైవిధ్యం,అభివ్యక్తిలో విలక్షణత,అంబటి కవిత్వంలో దాగి ఉందని అన్నారు. ప్రముఖకవి అంబటి నారాయణ రచించిన 18 వ పుస్తకము "పుడమిని ముద్దాడిన పొద్దు" పుస్తకావిష్కరణ సభ తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సాంస్కృతిక హాల్లో డా కావేరి ఫౌండేషన్,నిర్మలభారతి సాహిత్య సాంస్కృతిక కళా సామాజిక సేవా క్షేత్రం ఆధ్వర్యంలో ఈ సభ జరిగింది ముఖ్య అతిథులుగా- ప్రముఖ కవి గుడిపాటి, (హైదరాబాదు),పుస్తకాన్ని ఆవిష్కరించారు. జనజ్వాల, మరికంటి (వనపర్తి),ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్ (హైదరాబాదు), ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రముఖకవులు- తోడిశెట్టి పరమేశ్వర్,మునీంద్రరాజు లు పుస్తకమును సమీక్షించారు.తెరవే ప్రధాన కార్యదర్శి డా బి.వెంకట్ వ్యాఖ్యానమును చేశారు. డా అప్పాలచక్రధారి,తెరవే జిల్లా అధ్యక్షులు నేరెళ్ళ హన్మంతు,కవి యాత్ర చైర్మన్ నివేదిత,యం.సి .లింగన్న,డా దామెర రాములు,పత్తి శివప్రసాద్,పోలీస్ భీమేశ్, బొందిడి పురుషోత్తమరావు,వై.రమణారావు,డా కత్తి కిరణ్,మునిమడుగుల రాజారావు, చట్ల గజ్జారాం, ఆధ్యాత్మిక భక్తురాలు అంబటి సుకన్య ,నాగారాం, అప్సర్,భిక్షపతి నాయక్, కవులు, కళాకారులు, సాహిత్యభిమానులు,మేధావులు,యువతీయువకులు తదితరులు పాల్గొన్నారు.

జనగణన కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

భవిష్యత్తు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల ప్రణాళికకు గణాంకాలు కీలకం

జనగణన 2027 హౌస్ లిస్టింగ్ పై సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణలో పాల్గొన్న అదనపు కలెక్టర్

పెద్దపల్లి రూరల్, మార్చి-16(నినాదం): జనగణన 2027 కార్యక్రమాన్ని మన పెద్దపల్లి జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించా లని,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు. సోమ వారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సెస్ సంబం ధించి సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని నిర్వహిస్తున్న,మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ. అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ మాట్లాడుతూ, జనగణన తొలి దశ పై శిక్షణ కార్యక్రమం మార్చి16 నుండి 18 వరకు మూడు రోజుల పాటు నిర్వహించ బడుతుందని అన్నారు.జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపక ల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరిం చారు.జనగణన ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి అధికారి మీద ఉందన్నారు.శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం,ఫీల్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కేటాయించిన అధికారులు పూర్తి స్థాయిలో శిక్షణ పొంది అవగాహన పొందాలని తెలిపారు.జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమ న్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు,మండల, మున్సిపల్, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు

'వినోద్' స్మారక చలివేంద్రం ఏర్పాటు

వినోద్ సేవాభావం ఆదర్శం కడదాకా కొనసాగిస్తామని స్నేహితుల ప్రతిజ్ఞ

కోరుట్ల, మార్చి 16 నినాదం : మనుషులు సజీవంగా ఉండగానే పట్టించుకోని ఈ రోజుల్లో అకాల మరణం చెందిన ఆప్త మిత్రుడి జ్ఞాపకార్థం స్నేహితులు వేసవి కాలంలో ప్రయాణికుల దాహం తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేసి ఔదార్యాన్ని చాటుకుంటూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటూ వినోద్ సేవాభావం ఆదర్శం కడదాకా కొనసాగిస్తామని స్నేహితులు ప్రతినబూనారు. వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణానికి చెందిన మారుపాక వినోద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందారు. ప్రతీ రోజు ఏదొక మంచి కార్యక్రమంలో పాల్గొనే మారుపాక వినోద్ మార్గశీలో నడవాలని స్నేహితులు నిశ్చయించుకున్నారు. అదే స్ఫూర్తితో ఈ వేసవి కాలంలో ప్రయాణించే ప్రతి ఒక్కరికి మంచి నీరు అందించాలనే సంకల్పంతో కోరుట్ల పట్టణంలోని పాత మున్సిపల్ మీసేవ ఎదుట వినోద్ స్మారకార్థం ఆయన తండ్రి రాజన్న కరకమలముచే చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎప్పుడూ తోడుగా ఉంటామని స్నేహితులు భరోసా ఇచ్చారు. ఇకముందు కూడా ఎన్నో సేవ కార్యక్రమాలు చేపడతామని స్నేహితులు ప్రతిజ్ఞ చేశారు. మనిషి బ్రతికి ఉండగానే పట్టించుకోని ఈ రోజుల్లో మరణించిన వినోద్ స్మారకార్థం వేసవి కాలంలో చలి వేంద్రం ఏర్పాటు చేసిన మిత్ర బృందాన్ని కోరుట్ల పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన పెద్దపల్లి ఆర్డీవో

పెద్దపల్లి రూరల్,మార్చి 16(నినాదం): అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య తో పాటు పాలనాధికారి బి.ప్రకాష్ కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ పట్టణం చెందిన గెల్లు కేతమ్మ వృధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ,దరఖాస్తు చేసుకోగా పీడీ డీ.ఆర్డీ.ఓ,కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలనీ రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య తెలిపారు.అంతర్గం గ్రామానికి చెందిన కొంకటి స్వరూప గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల యూనిఫాం కుట్టించే టెండర్ ఇవ్వాలని కోరుతూ, దరఖాస్తు చేసుకోగా జిల్లా విద్యా శాఖ అధికారికి రాస్తూ పరిశీలించాలని తెలిపారు. ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన తాండ్ర సుమన్ గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎలాంటి పన్ను లు చెల్లించకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వింద ఫంక్షన్ హాల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేయగా జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్య లు తీసుకోవాలని రెవెన్యూ అధికారి గంగయ్య తెలిపారు.సంబంధిత జిల్లా అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

బూత్ స్థాయి ఏజెంట్ల జాబితా ఇవ్వాలి

కలెక్టర్ కె. హరిత

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 16(నినాదం): ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ తరపున బూత్ స్థాయి ఏజెంట్ల జాబితాను అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.భారత ఎన్నికల సంఘం చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఓటర్ల వివరాల సేకరణ కోసం బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ల వివరాలను అందించి సహకరించాలని కోరారు. మే నెలలో జరిగే జాతీయ ఇండ్ల గణన జాబితా తయారీలో కూడా సహకారం అందించాలని తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావు, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వింద్ర పంక్షన్ హాల్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

ఒకటవ వార్డు సభ్యుడు తాండ్ర సుమన్

సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు

సుల్తానాబాద్, మార్చి 16(నినాదం): పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామ పంచాయతీ పరిధి లోని వింద్ర పంక్షన్ హాల్ అఫ్ చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెంది న 1 వ వార్డు సభ్యుడు తాండ్ర సుమన్ సోమవా రం ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్ కు పిర్యా దు చేశారు. నాలుగేళ్ళ క్రితం ఎలాంటి అనుమతులు లేకుండా అక్ర మంగా నిర్మిం చి ప్రభుత్వ ఆదాయనికి గండి కొట్టారని ఆరోపించారు. రాజీవ్ రహదారికి అను కోని 3 ఎకరాల విస్తీర్ణం పంక్షన్ హాల్ నిర్వా హకులు తమ కార్య కలాపాలు జరుపుతున్నార న్నారని పేర్కొ న్నారు.సంబందించిన గ్రామ పంచా యతీ కి ఎలాంటి పన్నులు చెల్లించ లేదని నాలా అనుమతులు లేవన్నారు. అక్రమంగా వింద్ర పం క్షన్ హాల్ నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని పిర్యాదు లో పేర్కొన్నారు. ఈ విషయం పై పంచా యతీ కార్యదర్శి నిశాంత్ రావు ను వివరణ కో రగా నా హాయం లో నిర్మించలేదనిడానికి సంబం దించిన ఎలాంటి ఫైల్స్ లేవని దాటావేశారు.

పార్టీ పేరుతో గ్రామాభివృద్ధిని అడ్డుకుంటున్నారు

కేంద్ర ప్రభుత్వ నిధులను ఎందుకు కేటాయించరు

సమస్యల పరిష్కారానికే సర్పంచ్‌ల ఫోరం ఏర్పాటు

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని మార్చి 16(నినాదం): పార్టీ పేరుతో గ్రామాల అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం, పాలకులు అడ్డకుంటున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని రాజగృహాలో మంథని, కాటారం డివిజన్ పరిధిలోని గ్రామ సర్పంచ్‌ల ఫోరంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరీ చేసిందనీ, నిధుల కేటాయింపులో ప్రభుత్వం కొన్ని గ్రామపంచాయతీలపై వివక్ష చూపిందన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు పర్చిన సర్పంచ్‌లు గెలిచిన కొన్ని గ్రామాలకు ఒక్క రూపాయి కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఉపాధి హామీ పథకం పనులు ఏ గ్రామంలో జరిగితే ఈ పథకం ద్వారా ఆగ్రామానికి నిదులు కేటాయించాల్సి ఉంటుందని, కానీ కేంద్రం నిధులు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పార్టీల పేరుతో వివక్ష చూపుతోందని ఆయన ఆరోపించారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని చెప్పుతున్న క్రమంలో ఆ గ్రామాలకు నిధులు కేటాయించకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసమే సర్పంచ్‌ల ఫోరం ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడ ఏ సర్పంచ్‌కు సమస్య వచ్చినా ఫోరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు మంథని, కాటారం డివిజన్ సర్పంచ్‌ల ఫోరంను ఏర్పాటు చేశారు. మంథని డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడిగా లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా విలోచవరం సర్పంచ్ కొండ ప్రేమలత. కాటారం డివిజన్ బి ఆర్ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కాటారం సర్పంచ్ పంతగాని సడవలి, ప్రధాన కార్యదర్శిగా దుబ్బపేట సర్పంచ్ భూక్యా రవీందర్ నాయక్. ఉపాధ్యక్షుడిగా స్థంభంపల్లి పీపీ సర్పంచ్ జంగిడి కీర్తనలను నియమించారు.

లైన్ గడ్డ, బొక్కల వాగు కట్ట పై ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

మంథని టౌన్ మార్చి 16 (నినాదం): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో సోమవారం పట్టణంలోని లైన్ గడ్డ, బొక్కల వాగు కట్ట పై ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ముండ్ల పొదలు తొలగించి మురికి కాలువలు, రోడ్లను శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు ప్రజలు చెత్తను బయట పడి వేయకుండా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మా సానిటేషన్కు ఇవ్వాలని కోరారు..చైర్మన్ వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు స్రవంతి , ఎల్లంకి వంశీధర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు జంబోజు సమ్మయ్య, ఎరుకల రమేష్, వేముల సమ్మయ్య పాల్గొన్నారు.

ఈద్గా కబ్రస్థాన్ చదును చేయించిన కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్

సుల్తానాబాద్, మార్చి 16 (నినాదం): పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉ పవాస దీక్షలో భాగంగా సోమవారం స్థానిక ఈద్గా కబ్రిస్తాన్లో 9వ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ జెసిబీ బ్లేడ్ బండితో చదును చేయించారు. అంతే కాకుండా మున్సిపల్ సిబ్బందిచే ఉన్నటువంటి పి చ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ మా ట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మై నార్టీలు పెద్ద ఎత్తున ప్రార్థనలో పాల్గొంటారని, ఈ ద్గా కబ్రిస్తాన్లో ఉన్న టువంటి పిచ్చి మొక్కలను తొ లగించి చదును చేయించినట్లు తెలిపారు. పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం మైనార్టీలు సంతోషా లతో జరుపుకోవాలని కఠోర ఉపవాస దీక్షలో ఉం డి అల్లా కు ప్రార్థించడం వల్ల ఈ ప్రాంతం ప్రజలంద రూ సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ఈ కార్య క్రమంలో ప్రభాకర్ తో పాటు ఈద్గా కబ్రిస్తాన్ అ ధ్యక్షులుపహీం, ఉపాధ్యక్షులు నయీం, సభ్యులు సంధాని, బాబర్, మోబిన్ తదితరులు పాల్గొ న్నా రు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ కు, పహీమ్, నయీమ్ కృతజ్ఞతలు తెలిపారు.

రంజాన్ ప్రార్థనలకు నగరపాలక సంస్థ సన్నద్ధం

ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఏర్పాట్లు

ముస్లింలు ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలు

గోదావరిఖని, మార్చి 16: (నినాదం): పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు ప్రశాంతంగా నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రామగుండం నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 4 ఇంక్లైన్ ఈద్గా ప్రాంగణాన్ని ఆయన సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా పరిశీ లించారు.ఈద్గా వద్ద ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టిఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సూచనల మేరకు ఈద్గా వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రార్థనలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శుభ్రత, తాగునీటి సదుపాయం, సరిపడా లైటింగ్, పారిశుధ్య ఏర్పాట్లు, పార్కింగ్ వంటి సౌకర్యాలను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముస్లింల ఆధ్యాత్మిక పర్వదినానికి గౌరవం రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక కాలమని మేయర్ పేర్కొన్నారు. ఈ సమయంలో వారు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించుకునేలా ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకారం అందించబడు తుందని తెలిపారు.మైనార్టీల అభివృద్ధికి ఎమ్మెల్యే కట్టుబా టు,రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఎల్లప్పుడూ మైనార్టీ సోదర సోదరీ మణుల అభ్యున్నతికి కట్టుబడి ఉంటారని, వారి సమస్యల పరిష్కారానికి ముందుండి సహాయం చేస్తారని మేయర్ తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ఈద్గాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తూ భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.ఈ కా ర్య క్రమంలో స్థానిక కార్పొరేటర్లు, మైనార్టీ నాయ కులు, మసీదుల కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సుంచు మల్లేశంను వరించిన బహుజన సాహిత్య అకాడమీ అవార్డు



ధర్మారం: మార్చి16, (నినాదం): ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో ఈనెల15 న సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ (బిఎస్ఏ)జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే నేషనల్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కు హాజరైనట్లు నల్ల రామకృష్ణ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన సుంచు మల్లేశం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేషనల్ అవార్డు2026 కు ఎంపిక కాగా కొత్తూరు గ్రామానికి చెందిన బహుజన నాయకుడు కొప్పుల రామ్ నారాయణ మహాత్మా జ్యోతిరావు పూలే నేషనల్ అవార్డు 2026 ఎంపికయ్యారు, ఇరువురికి మెమొంటో,శీల్డ్, సర్టిఫికెట్ నల్ల రాధాకృష్ణ అందించి, శుభాకాంక్షలు తెలి పారు.. అనంతరం నల్ల రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు సుబ్రమనియన్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ బీసీ మరియు మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీనుండి ప్రతిఏటా ప్రజా ఉద్యమ కారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డుల ను అందజేసిన్నట్లు రాధాకృష్ణ తెలి పారు. సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీ జి విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు విజయ్ కుమార్, తాటికొండ ఐలయ్య పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన వ్యాల్ల హరీష్ రెడ్డి

-ఆటో యూనియన్ నాయకుడి కూతురు వివాహానికి చేయూత



గోదావరిఖని మార్చి 16 (నినాదం): రామగుండం నియోజక వర్గంలో సోమవారం జరిగిన పలు వివాహాలకు వి హెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థా పకులు బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయ కులు హరీష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీ ర్వదించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఆటో యూనియన్ నాయకులు ఈర్ల ఐలయ్య కుమార్తె వివాహానికి హాజరై వివాహ ఖర్చులకు 20 వేల రూపాయలు ఆర్థిక చేయూత నందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి, పేద ఆటో డ్రైవర్లకు అండగా అన్ని విధాలుగా చేయూతనందిస్తానని పేర్కొన్నారు. ఈ కారాయక్రమంలో దీటీం అధికార ప్రతినిధి జాహిద్ పాషా, కడార్ల శ్రీధర్, మాటేటి రాజేశం, బండి రాజు, ఎల్లపల్లి అంజయ్య, ఎంపెల్లి నారాయణ, బూరుగు వంశీ, క్రిష్ణ, కొండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలకు ఎన్టీపీసీ చేయూత..!

గోదావరిఖని మార్చి 16 (నినాదం): గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు మరియు ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంపొందించేందుకు ఎన్టీపీసీ (సిఎస్ఆర్) ఆధ్వర్యంలో రూరల్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా ప్రారంభ మైంది. రామగుండం, కమాన్‌పూర్, అంతర్గాం, పాలకుర్తి మండలాలకు చెందిన ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థుల కోసం ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మొత్తం 21 ప్రభుత్వ హైస్కూల్‌లకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు విద్యార్థుల శారీరక దృఢత్వం, క్రీడాస్ఫూర్తి మరియు సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు.వాలీబాల్, ఖోఖో పోటీలతో క్రీడా సంబరాలు ఈ స్పోర్ట్స్ మీట్‌లో ముఖ్యంగా వాలీబాల్ మరియు ఖోఖో పోటీలను నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు తమ సామర్థ్యాన్ని నిరూపించుకునే వేదికగా ఈ క్రీడలు నిలవనున్నాయి.అ ప్రారంభోత్సవానికి ఎన్టీపీసీ తెలంగాణ ఆపరేషన్‌మెయింటెనెన్స్ జనరల్ మేనేజర్ ముకుల్ రాయ్ ముఖ్య అతిథిగా హాజర య్యారు.

నిర్లక్ష్యంపై నినాదం..

ఏడుపాయలలో యంత్రాంగం

ప్రత్యేక కథనంతో కదలిక | మాస్టర్ ప్లాన్‌కు కసరత్తు

ఆలయ ప్రాంగణం, పరిసరాల పరిశీలన... తనికెళ్ల కన్సల్టెన్సీకి అప్పగింత
కాటేజీలు, క్యూలైన్లకు అభివృద్ధి చర్యలు... సుమారు రూ.147 కోట్లతో అంచనా

ఏడుపాయల సమస్యలపై ఎట్టకేలకు ప్రభుత్వ యంత్రాంగం కదిలింది.ఇచ్చిన ఏండ్ల హామీలకు మోక్షంల భించింది. ప్రతీ జాతరలో నానా అవస్థలు పడ్డ భక్తులకు ఆ సమస్యలు తీరనున్నాయి.

కొల్చారం మార్చి 16 (నినాదం)



హామీలకు ఏండ్లు..సమస్యల్లో ఏడుపాయలు' అనే శీర్షికన గత నెల 15 న నినాదం దినపత్రికలో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన సర్కారు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గ భవానీ ఆలయం ను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేదిశగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలైన మేడారం సమ్మక్క, సారక్క, వేములవాడ రాజరాజేశ్వర స్వామ, భద్రాచలం రామ చంద్రస్వామి ఆలయాలను రూ. వందల కోట్ల అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అదే తరహాలో ఈ ఆలయం పైనా దృష్టి సారించింది. ఏడుపాయలలో భక్తులకు సరైన సౌకర్యాలేక ఇబ్బందులు పడుతున్నారు. దాతలు నిర్మించిన సత్రాలు, షెడ్ లు మినహా భక్తులు బస చేసేందుకు వసతి సౌకర్యాలు లేవు. దీంతో ఎండకు , వానకు , చెట్ల కింద, బండరాళ్ల చాటున, కిరాయి టెంట్ల కింద బస చేయాల్సిన పరిస్థితి ఉంది. స్నాన ఘట్టాలు, తాగునీరు, టాయిలెట్ల సమస్య ఉంది. పార్కింగ్ సదుపాయం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఈ క్రమంలో ఎండోమెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం హైదరాబాద్ కు చెందిన తనికెళ్ళ ఇంటిగ్రేటెడ్ కన్సల్టెన్సీ సభ్యులు ఏడుపాయల ఆలయ ప్రాంగణం, పరిసరాలను వరిశీలించారు. ఏడుపాయల్లో భక్తుల కోసం కాటేజిలు, క్యూలైన్లు, ఒడి బియ్యం కౌంటర్, బోనాల మంటపం, అద్దాల మేడ తదితర నిర్మాణాలు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్లు కన్సల్టెన్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాధవి, ప్రాజెక్ట్ మేనేజర్ రవి తెలిపారు. ఏడుపాయలను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకోసం రూపొందిస్తున్న మాస్టర్ ప్లాన్ అమలు కోసం రూ.147 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేసినట్టు ఆలయ ఈవో వీరేశం తెలిపారు.

నినాదం

ఆలయ అభివృద్ధి ఇంకా అగమేఘాలపైనే
అనకట్ట పనులు నిలిచిపోయి భక్తులకు ఇబ్బందులు
అన్నదానం,కనీస సదుపాయాలు లేక భక్తుల అవేదన
కోట్ల నిధులు ప్రకటించినా జాడలేని పనులు

హామీలకు ఏండ్లు...
సమస్యల్లో ఏడుపాయలు

15 Feb 2026 | TELANGANA | Page 12
Source: https://epaper.ninadam.in/

ప్రజావాణి పెండింగ్ ఫిర్యాదులను
సత్వరం పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్, మార్చి 16(నినాదం):

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 119 దరఖాస్తులు ప్రజలనుండి అందాయి. ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కొరకు వస్తారని, వారి ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని, అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల వారిగా మున్సిపాలిటీలు, పంచాయతీ రాజ్, అటవీ శాఖ, డీఆర్‌డీఏ, ప్రణాళిక శాఖ, భూ సేకరణ విభాగాలకు చెందిన అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై వివరణ ఇవ్వాలని కోరారు. వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్ ప్రకారం ప్రజలు,.ప్రజా ప్రతినిధులు నిర్వహించిన కార్యక్రమాలను తప్పని సరిగా ఫోటోలు పంపించాలని సూచించారు. ప్రతి రోజూ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు , వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని, ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి జడ్, పి సి ఇ ఓ సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర,ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గణనపై సంపూర్ణ అవగాహన అవసరం

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల బ్యూరో మార్చి 16(నినాదం)

జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా మొదట ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ఇందుకుగాను గణనపై సంపూర్ణ అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం గద్వాల ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి చార్జ్ అధికారులు, అదనపు చార్జ్ అధికారులకు ఇండ్ల గణనపై మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జన గణన, ఇండ్ల గణన కార్యక్రమంలో భాగంగా 2026 సంవత్సరంలో మొదటి విడతలో ఇండ్ల గణన కార్యక్రమాన్ని పూర్తి డిజిటలైజేషన్ పద్ధతిలో స్మార్ట్ ఫోన్ ద్వారా చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారాన్ని సేకరించి వివరాలు నమోదుచేసి ఇండ్ల జాబితా రూపొందిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియను ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, చార్జింగ్ అధికారులు నిర్వహిస్తారని, చార్జ్ అధికారులుగా తహసిల్దార్లు, అదనపు చార్జ్ అధికారులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లాలో ఆయా ప్రాంతాల్లో ఉండే జనాభా ఆధారంగా బ్లాక్ లుగా విభజించుకొని గణన చేపట్టాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం ఇండ్ల గణన పూర్తయితే 2027 ఫిబ్రవరిలో ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నిర్దేశించిన 33 ప్రశ్నలను అడిగి వివరాలను నమోదు చేస్తారన్నారు. ప్రస్తుతం చేపట్టే గణన ఆధారంగానే భవిష్యత్తులో వివిధ వర్గాలకు ఆయా సందర్భాల్లో రిజర్వేషన్లు నిర్ణయించడం జరుగుతుంది కాబట్టి గణనను పక్కాగా చేపట్టాల్సి ఉందన్నారు. జిల్లాలో సుమారు 1100 మంది ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు అవసరమవుతారని, ఉపాధ్యాయులకు ఈ విధులు అప్పగించాలన్నారు. ఈ జనాభా గణనను పూర్తిగా డిజిటల్ విధానంలో చేయాల్సి ఉన్నందున 2026-2027 సెన్సెస్ ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. సెన్సెస్ ఇండెక్స్ పుస్తకాన్ని పూర్తిగా చదివి అవగాహన పెంపొందించుకోవాలని, ట్రైనర్లు వివరించే ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యచరణ ప్రకారం జాబితా రూపొందించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి అంశాన్ని నేర్చుకుంటూ ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే ట్రైనర్స్ ను అడిగి వెంటనే పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీఓ శ్రీనివాసరావు, సెన్సెస్ ఆపరేషన్ జాయింట్ డైరెక్టర్ లాజర్, సిపిఓ పాపయ్య, ట్రైనర్ సుల్తాన్, సంబంధిత ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆస్కార్ అవార్డుల వేడుకల్లో అరుదైన సంఘటన

ఆస్కార్ అవార్డును సమానంగా గెలుచుకున్న రెండు సినిమాలు



అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో జరిగిన 98వ చోటు చేసుకుంది. దాదాపు 14 ఏళ్ల తర్వాత ఒకే విభాగంలో రెండు సినిమాలు సమానంగా నిలిచి ఆస్కార్ అవార్డును గెలుచుకున్నాయి. 'బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం' కేటగిరీలో 'ది సింగర్స్' మరియు 'టు పీపుల్ ఎక్స్ఛేంజ్ సలైవా' చిత్రాలు సంయుక్తంగా విజేతలుగా నిలిచాయి. ఈ అవార్డును ప్రకటించడానికి ప్రజెంటర్ కుమాయిల్ నంజియాని స్టేజ్‌పైకి వచ్చారు. అయితే ఎన్వలప్ తెరిచిన తర్వాత కొద్దిసేపు ఏమీ చెప్పకుండా ఉండడంతో అక్కడున్న వారందరూ ఆశ్చర్యపోయారు. కొద్దిసేపటి తర్వాత ఆయన ఈ కేటగిరీ టై అయిందని, ఇద్దరు విజేతలు అవార్డును గెలుచుకున్నారని ప్రకటించారు. దీంతో డాల్బీ థియేటర్ మొత్తం చప్పట్లతో మార్మోగిపోయింది. ఆస్కార్ చరిత్రలో ఇలా ఒకే విభాగంలో ఇద్దరు విజేతలు రావడం ఇది ఏడోసారి కావడం విశేషం.

ఆస్కార్ చరిత్రలో టై అయిన సందర్భాలు

1932 ఉత్తమ నటుడు (వాలెస్ బీరీ, ఫ్రెడ్రిక మార్చ్)
1949 బెస్ట్ డాక్యుమెంటరీ (ఏ ఛాన్స్ టు లివ్, సో మచ్ ఫర్ సో లిటిల్)
1968 ఉత్తమ నటి (కేథరిన్ హెప్బర్న్, బార్బరా స్ట్రీసాండ్)
1986 బెస్ట్ ఫీచర్ డాక్యుమెంటరీ (ఆర్టీ షా: టైమ్ ఈజ్ ఆల్ యూ హావ్ గాట్, డౌన్ అండ్ అవుట్ ఇన్ అమెరికా)
1994 బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం (ఫ్రాంక కాఫ్కాస్ ఇట్స్ ఏ వండర్ ఫుల్ లైఫ్, ట్రెవర్)
2012 ఉత్తమ సౌండ్ ఎడిటింగ్ (స్కైఫాల్, జీరో డార్క్ థర్టీ)
2026 బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం (ది సింగర్స్, టు పీపుల్ ఎక్స్ఛేంజ్ సలైవా)

NINADAM CINEMA

ఆస్కార్‌లో ధర్మేంద్ర, కోటలకు నివాళి

అద్భుతమైన నటనతో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకొని.. గతేడాదిలో తుదిశ్వాస విడిచిన నటీనటులకు ఆస్కార్ నివాళులర్పించింది. లాస్ ఏంజెలెస్‌లో జరిగిన 98వ ఆస్కార్ అవార్డుల వేడుకలో ప్రపంచవ్యాప్తంగా సినీరంగం కోసం కృషి చేసిన గొప్ప కళాకారులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా హాలీవుడ్ ప్రముఖులతో పాటు భారతీయ సినిమా నుంచి ధర్మేంద్ర, మనోజ్ కుమార్, బి.సరోజాదేవి, కోట శ్రీనివాసరావు వంటి దిగ్గజాల పేర్లను అకాడమీ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రత్యేకంగా పొందుపరిచింది. ఆస్కార్ వేడుక ప్రారంభంలో గతేడాది మరణించిన హాలీవుడ్ ప్రముఖులకు నివాళులర్పిస్తూ వీడియోను ప్రదర్శించారు. వారిని స్మరించుకుంటూ వారితో ఉన్న జ్ఞాపకాల గురించి కొందరు వేదికపై మాట్లాడారు. అయితే, ఆ వీడియోలో ధర్మేంద్రను చూపించకపోవడంతో అభిమానులు అసహనం వ్యక్తంచేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్‌లు పెట్టారు. సమయాభావం వల్ల వీడియోలో కొందరినే చూపారని.. ఆ తర్వాత అందరి పేర్లను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారని హాలీవుడ్ మీడియా పేర్కొంది. 89 ఏళ్ల వయసులో గతేడాది నవంబర్ 24న ధర్మేంద్ర తుదిశ్వాస విడిచారు. సినీ పరిశ్రమకు ఆయన చేసిన సేవలను గుర్తించిన కేంద్రం పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఇక 40 ఏళ్ల సుదీర్ఘ సినీ కెరీర్ కలిగిన కోట శ్రీనివాసరావు గతేడాది జులై 13న మరణించిన విషయం తెలిసిందే.

అట్టహాసంగా
ఉస్తాద్ ప్రీ రిలీజ్ ఈవెంట్

ప్రత్యేకమైన టీ షర్ట్‌తో హరీష్ శంకర్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా ప్రీ-రిలీజ్ వేడుక అభిమానుల మధ్య సందడిగా జరిగింది. అయితే ఈ ఈవెంట్‌లో సినిమా విశేషాలతో పాటు దర్శకుడు హరీష్ శంకర్ ధరించిన ఒక ప్రత్యేకమైన షర్ట్ అందరి దృష్టిని ఆకర్షించింది. హరీష్ శంకర్ ధరించిన నల్లటి షర్ట్ కేవలం ఫ్యాషన్ మాత్రమే కాదు, పవన్ కళ్యాణ్‌పై ఆయనకున్న అభిమానాన్ని ప్రతిబింబించింది. ఆ షర్ట్‌పై పవన్ కళ్యాణ్‌కు సంబంధించిన ఐకానిక మేనరిజమ్స్‌తో పాటు 'గబ్బర్ సింగ్', 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలకు సంబంధించిన మాస్ పోస్టర్లు కళాత్మకంగా ముద్రించబడ్డాయి. ముఖ్యంగా షర్ట్ వెనుక భాగంలో పవన్ కళ్యాణ్ ఫోటోతో పాటు ఆయన సినిమాల్లోని పవర్‌ఫుల్ డైలాగులను గుర్తు చేసే గ్రాఫిక్స్ ఉండటం అభిమానులను ఆకట్టుకుంది. ఈ ప్రత్యేకమైన షర్ట్ చూసిన అభిమానులు సోషల్ మీడియాలో విపరీతంగా స్పందిస్తున్నారు. హరీష్ శంకర్ తన స్టైల్‌తో పవర్ స్టార్ మాస్ మేనియాను కొత్తగా చూపించారని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ షర్ట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్

ఆస్కార్‌లు పండించిన మూవీ... ఏకంగా ఆరు ఆస్కార్‌లు ప్రదానం

కథలో బలం, పాత్రల మధ్య సంఘర్షణ ఉండాలే గానీ.. బాక్సాఫీసు లెక్కలతో పని లేకున్నా పురస్కారాల పంట పండుతుందని వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ సినిమా నిరూపించింది. సినీ రంగం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీ అవార్డుల్లో ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా ఆరు 'ఆస్కార్ లు అందుకుంది. బిడ్డ నమ్మకం గెలుచుకోవడం కోసం ఓ తండ్రి పడే తపనను హృద్యంగా తీర్చిదిద్ది ఉత్తమ దర్శకుడిగానూ అవార్డు అందుకున్నారు పాల్ థామస్ అండర్సన్. బ్లాక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రంలో లియోనార్డో డికాప్రియో కీలక పాత్ర పోషించారు. 2000 నాటి వైన్‌లాండ్ నవల ఆధారంగా దర్శకుడు పాల్ థామస్ అండర్సన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. గతేడాది సెప్టెంబరు 26న వార్నర్ బ్రదర్స్ నిర్మాణ సంస్థ ఈ సినిమాను విడుదల చేసింది. బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించకపోయినా.. అండర్సన్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. అటు విమర్శకుల ప్రశంసలతో పాటు అనేక పురస్కారాలు సాధించింది. తాజాగా జరిగిన ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుల్లో మొత్తం 13 విభాగాల్లో ఈ సినిమా నామినేషన్లలో నిలిచింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే, ఉత్తమ కాస్టింగ్, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లో ఆరు పురస్కారాలు అందుకుంది.

ఆస్కార్‌లో మెరిసిన
ఈషా అంబానీ

సినీ రంగ ప్రతిష్ఠాత్మక వేడుక 'ఆస్కార్ 2026' అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ తనయ ఈషా అంబానీ సందడి చేశారు. వింటేజ్ వాలెంటినో గౌన్‌లో రెడ్ కార్పెట్‌పై మెరిశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. తన భర్త ఆనంద్ పిరమల్‌తో కలిసి ఈషా అంబానీ ఆస్కార్ వేడుకకు హాజరయ్యారు. ఈషా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ఈవెంట్‌కు ముందు ఈషా అంబానీ అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ మ్యూజియంతో నీతా ముకేశ్ అంబానీ కల్చర్ సెంటర్ కలిసి పనిచేసే అంశాన్ని ఆమె చర్చించినట్లు సమాచారం. భారతీయ సంస్కృతిని అంతర్జాతీయ వేదికపై ప్రతిబింబించడంతో పాటు ఇండియన్ సినిమాకు మరింత గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ఈషా అంబానీ ఈ వేడుకలో పాల్గొన్నారు. ఆస్కార్ అవార్డుల కార్యక్రమంలో ఈషా పాల్గొనడం ఇదే తొలిసారి. ఆ మధ్య ఈమె మెట్ గాలాలో సందడి చేసిన సంగతి తెలిసిందే

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787